# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

బుధవారం 15, ఏప్రిల్ 2026 16 పేజీలు




## ప్రగతిశీల విద్యార్థి ఉద్యమాల దిక్సూచి కామ్రేడ్ జార్జిరెడ్డి



16లో

# నేనింతే..!

-వైద్యశాఖకు నేనే రాజు.. నేనే మంత్రిగా వ్యవహరిస్తున్న అధికారి





2లో

- సమాచారం అడిగితే ఆర్.టి.ఐ పెట్టుకోమని నిర్లక్ష్యపు సమాధానం
- ఒక్క జిల్లా వైద్య అధికారికి ముగ్గురు ప్రభుత్వ డ్రైవర్లు
- ఇద్దరు సీసీలతో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న అధికారి
- అధికారి ఎంత అడిగితే అంత ఇవ్వాల్సిందేనా..?
- పలు హోదాల్లో ఉన్న వారు అందరు డిప్యూటేషనర్‌లే
- కలెక్టరమ్మ.. వైద్యశాఖ అవినీతిపై ఒక్కసారి దృష్టిపెట్టండి

మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త: మహబూబాబాద్ జిల్లా వైద్యశాఖలో రోజురోజుకు అవినీతి హద్దులేకుండా పోతుంది. జిల్లాస్థాయి అధికారి తాను చెప్పిందే వేదంగా వైద్యశాఖలో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ జిల్లా వైద్యశాఖలో నేను రాజు.. నేనే మంత్రి అన్న చందంగా వ్యవహరిస్తూ వైద్యశాఖకు మచ్చ తెస్తున్నారని సంబందిత శాఖ ఉద్యోగులే చర్చించు కోవడం విస్మయాన్ని కలిగిస్తుంది. వైద్యశాఖ లో ఉన్న పలువురు ఉద్యోగులు అందరు డిప్యూటేషనర్‌లే ఉండడం గమనార్హం. వీరు ఆయా మండలాల్లో అక్కడ ఉన్న ప్రజలకు ఆరోగ్య సమస్యలపై అవగాహన కల్పించాల్సి ఉండగా వారు మహబూబాబాద్ జిల్లా వైద్యశాఖ కార్యాలయంలో తిష్టవేసి కాలయాపన చేస్తూ ప్రభుత్వ సొమ్మును దుర్వినియోగం చేస్తున్నారు.

# అంబేద్కర్ ఆశయాలు స్ఫూర్తిదాయకం

9లో

## కాశిబుగ్గ సెంటర్ లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసిన సిరిసిల్ల రాజయ్య,బస్వరాజు సారయ్య, కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్ సిటీ, ప్రభాతవార్త : డా. బాబా సాహెబ్ అంబేద్కర్ ఆలోచనలు ప్రతి ఒక్కరికి మార్గదర్శకాలు అని సిరిసిల్ల రాజయ్య అన్నారు.అంబేద్కర్ 135వ జయంతి పురస్కరించుకొని మంగళవారం వరంగల్ కాశిబుగ్గలో నిర్వహించిన జయంతి కార్యక్రమంలో డా. అంబేద్కర్ విగ్రహానికి రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య,జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదలు పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు.








## రోడ్డు భద్రతపై అర్రైవ్ అలైవ్" సందేశం

9లో




# నేనింతే..

-వైద్యశాఖకు నేనే రాజు.. నేనే మంత్రిగా వ్యవహరిస్తున్న అధికారి
-ఒక్క జిల్లా వైద్య అధికారికి ముగ్గురు ప్రభుత్వ డ్రైవర్లు
-ఇద్దరు సీసీలతో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న అధికారి
-అధికారి ఎంత అడిగితే అంత ఇవ్వాల్సిందేనా..?
-పలు హోదాల్లో ఉన్న వారు అందరు డిప్యూటేషనర్‌లే
-సమాచారం అడిగితే ఆర్.టి.ఐ పెట్టుకోమని నిర్లక్ష్యపు సమాదానం
కలెక్టరమ్మ.. వైద్యశాఖ అవినీతిపై ఒక్కసారి దృష్టిపెట్టండి

మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:

మహబూబాబాద్ జిల్లా వైద్యశాఖలో రోజురోజుకు అవినీతి హద్దులేకుండా పోతుంది. జిల్లాస్థాయి అధికారి తాను చెప్పిందే వేదంగా వైద్యశాఖలో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ జిల్లా వైద్యశాఖలో నేను రాజు.. నేనే మంత్రి అన్న చందంగా వ్యవహరిస్తూ వైద్యశాఖకు మచ్చ తెస్తున్నారని సంబందిత శాఖ ఉద్యోగులే చర్చించుకోవడం విస్మయాన్ని కలిగిస్తుంది. వైద్యశాఖలో ఉన్న పలువురు ఉద్యోగులు అందరు డిప్యూటేషనర్‌లే ఉండడం గమనార్హం. వీరు ఆయా మండలాల్లో అక్కడ ఉన్న ప్రజలకు ఆరోగ్య సమస్యలపై అవగాహన కల్పించాల్సి ఉండగా వారు మహబూబాబాద్ జిల్లా వైద్యశాఖ కార్యాలయంలో తిష్టవేసి కాలయాపన చేస్తూ ప్రభుత్వ సొమ్మును దుర్వినియోగం చేస్తున్నారు. ఆయా మండలాల్లో ఉన్న సూపర్‌వైజర్లకు వారివారి పనుల పైనే అవగాహన ఉంటుందని గాని హెచ్.ఈలు చేసే పనులపై వారికి ఎలా అవగాహన ఉంటదని, వారు ప్రజలకు ఎలా అవగాహన కల్పిస్తారని ప్రజలు బహిరంగంగానే ప్రశ్నిస్తున్నారు. హెచ్.ఈ.ఓలు కూడా మండల కేంద్రాలను వదిలి జిల్లా కార్యాలయంలోనే డిప్యూటేషన్‌లు వేసుకొని ఉంటున్నట్లు సమాచారం. జిల్లాలోని కురవి పిహెచ్‌సిలో పనిచేసే స్టాఫ్‌నర్స్ మహబూబాబాద్ జిల్లా వైద్యశాఖ కార్యాలయానికి డిప్యూటేషన్‌గా వచ్చి సీసీగా వ్యవహరించడం ఎంతవరకు సమంజసమని సదరు ఉద్యోగులు ఆరోపిస్తున్నారు. అయితే పిహెచ్‌సిలో పనిచేసే స్టాఫ్ నర్స్ తన విదులు చేయకుండా జిల్లా కార్యాలయంలో సీసీగా ఎలా ఉంటారని అందుకు విరుద్ధంగా టెక్నికల్ పర్సన్‌లు సీసీలుగా ఉండొద్దనే కనీస విషయాన్ని మరిచి జిల్లా వైద్యశాఖలో నియమించుకొని ఉద్యోగానికి సంబందం లేని పనులు చేయించుకోవడం ఏంటని పలువురు చర్చించుకుంటున్నారు. అదే విధంగా జిల్లాస్థాయి అధికారి ముగ్గురు ప్రభుత్వ డ్రైవర్లను నియమించుకొవడం వైద్యశాఖలో తీవ్ర చర్చనీయాంశమైంది. ప్రభుత్వ నిబందనల మేరకు ఒ ప్రైవేట్ వాహనాన్ని ప్రభుత్వానికి నెలవారిగా ఎంగేజ్ పెట్టినప్పుడు అట్టి ఎంగేజ్‌కు నెలకు ప్రభుత్వం నుండి సదరు వాహనానికి రూ.33వేలు చెల్లించగా అట్టి వాహనానికి సంబందించిన డ్రైవర్ ఉండాల్సి ఉండగా సదరు అధికారి ప్రభుత్వ డ్రైవర్‌లను నియమించకోవడమే కాకుండా వారిని ప్రతి వారానికి రెండు రోజులు మాత్రమే విదుల్లో ఉంటారు. మిగతా పనిదినాలు ఇంటి దగ్గరే ఉంటారు. ఈ అధికారి జిల్లాకు వచ్చిన నాటి నుండి ఇదే తతంగం జరుగుతుందని పలువురు ఆరోపిస్తున్నారు. అయితే వీరికి నెలకు ఒక్కొక్కరికి రూ.60 నుండి 70వేల వరకు ఉండొచ్చని ప్రభుత్వ సొమ్మును దుర్వినియోగం చేస్తున్నారని ఉద్యోగులు తీవ్రస్థాయిలో విమర్శిస్తున్నారు. వైద్యశాఖలో జరుగుతున్న అవినీతి పాలనపై వివరాలు అడిగితే ఆర్.టి.ఐ పెట్టుకోమని ఇష్టారీతిలో వ్యవహరించడం కొసమెరుపు. జిల్లాలో ఇంతా జరుగుతున్నా సదరు జిల్లా అధికారిపై నేటి వరకు విచారణ చేయకపోవడం ఎంటని పలువురు చర్చించుకుంటున్నారు.

## అంబేద్కర్ ఆశయాలకు ఘన నివాళి

గీసుగొండ, ఏప్రిల్ 14 ప్రభాతవార్త.



వరంగల్ జిల్లా గీసుగొండ మండల కేంద్రంలో భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. కార్యక్రమానికి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు మొహమ్మద్ అయూబ్ ముఖ్య అతిథిగా హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక న్యాయం, సమానత్వమే అంబేద్కర్ ఆశయమని, వాటిని అమలు పరచడమే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పరకాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొమరారెడ్డి, కరాటే ప్రభాకర్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తుమ్మనపల్లి శ్రీనివాస్, మాజీ ఎంపీపీ భీమగాని సౌజన్య, మార్కెట్ డైరెక్టర్ ఆకుల రుద్ర ప్రసాద్, సీనియర్ నాయకులు ప్రభాకర్, దాడి శివ, తాటికొండ నరేందర్, డౌడు భరత్, డౌడు ప్రవీణ్, వరిగెల రాజు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం అనంతరం "అన్నదాన కార్యక్రమం" నిర్వహించబడింది.

## వరంగల్ తూర్పు లో అంబేద్కర్ జయంతి వేడుకలు

వరంగల్ సిటి ఏప్రిల్14 ప్రభాతవార్త

వరంగల్ తూర్పు నియోజకవర్గంలో బిఅర్ఎస్ మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ఆద్వర్యం లో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 135 జయంతి వేడుకల ను ఘనంగా నిర్వహించారు.కాశిబుగ్గ చౌరస్తా,శంభునిపేట లో నిర్వహించిన వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ పలువురి తో కలిసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా నన్నపునేని నరేందర్ మాట్లాడుతూ డా. బి.ఆర్. అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాతగా, ప్రముఖ సంఘ సంస్కర్తగా, ఆర్థికవేత్తగా, న్యాయవాదిగా దేశానికి అపార సేవలు అందించారని తెలిపారు. ఆయన అంటరానితనం, కుల వివక్ష నిర్మూలన కోసం జీవితాంతం పోరాడి, దళితుల,మహిళల హక్కుల సాధనకు విశేష కృషి చేశారని పేర్కొన్నారు.అంబేద్కర్ స్వతంత్ర భారతదేశపు తొలి న్యాయశాఖ మంత్రిగా సేవలందించారని, సమానత్వం,సామాజిక న్యాయం,మానవ హక్కుల పరిరక్షణకు ఆయన చూపిన మార్గం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని తెలిపారు మాజీ మార్కెట్ చైర్మన్ దిడ్డి కుమారస్వామి,టి రమేష్ బాబు,మాజీ కార్పొరేటర్లు బయ్యా స్వామి,గోరంట్ల మనోహార్,19,20 డివిజన్ అధ్యక్షులు చిలువేరు పవన్,ఇక్బాల్,కుందారపు రాజేందర్,అమ్రేష్,బిల్లా శివ,లడ్డు అభిషేక్,శేషు, బిక్షపతి,వెంకటేష్,సుప్రిత్ తదితరులు పాల్గొన్నారు.

## బి.ఆర్.ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాలు

### ముఖ్య అతిథిగా హాజరైన మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్

వర్ధన్నపేట/ఏప్రిల్ 14 ప్రభాత వార్త



వర్ధన్నపేట పట్టణ కేంద్రంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను మంగళవారం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ శాసనసభ్యులు అరూరి రమేష్ ముఖ్య అతిథిగా హాజరై, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు, కార్యకర్తలు మాజీ ఎమ్మెల్యేను గజమాలతో సత్కరించి, ఘనంగా సన్మానం చేశారు. రాజ్యాంగ ఫలాలే నేడు మనకు రక్షణ అరూరి రమేష్అనంతరం జరిగిన సభలో మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ మాట్లాడుతూ భారతదేశానికి అంబేద్కర్ చేసిన కృషి అనిర్వచనీయమని కొనియాడారు. ప్రపంచంలోనే అత్యంత దృఢమైన, లిఖితపూర్వక రాజ్యాంగాన్ని జాతికి అంకితం చేసిన మహనీయుడు అంబేద్కర్ అని పేర్కొన్నారు. ఆయన రాసిన రాజ్యాంగ ఫలాల వల్లే నేడు సామాన్యులకు సైతం రాజకీయ గుర్తింపు, ఉన్నత పదవులు లభిస్తున్నాయని ఆయన ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఈ ఉత్సవాల్లో మండల పార్టీ అధ్యక్షులు తూళ్ళ కుమారస్వామి, పట్టణ అధ్యక్షులు గోధుమల మధుసూదన్, కౌన్సిలర్లు గుజ్జ వీర రాఘవరావు, సిలివేరు కుమారస్వామి, భానోతు జ్యోతి నవీన్, తుమ్మల అరుణ శ్రీధర్ ,తిరుపతి సురేష్, సింగరబోయిన రాజశేఖర్, మాజీ ఎంపీపీ అన్నమనేని అప్పారావు, మాజీ జెడ్పీటీసీ మార్గం బిక్షపతి, మాజీ సర్పంచ్ గుజ్జ సంపత్ రెడ్డి, బేతి సాంబయ్య, సీనియర్ నాయకులు తుమ్మల యకయ్య, మాజీ కౌన్సిలర్లు తుమ్మల రవీందర్, తోటకూర రాజమణి, పూజారి రఘు, భానోతు శ్రీను, అంగోతు బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## నల్లబెల్లిలో ఘనంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు

వర్ధన్నపేట/ఏప్రిల్ 14 ప్రభాత వార్త

వర్ధన్నపేట మండలం నల్లబెల్లి గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను మంగళవారం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ జక్కి అనిత శ్రీకాంత్ ముఖ్య అతిథిగా హాజరై, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ అణగారిన వర్గాల ఆత్మగౌరవం కోసం, అంటరానితనం , వివక్షతపై అలుపెరుగని పోరాటం చేసిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. ప్రపంచానికి జ్ఞానాన్ని పంచిన మేధావి అంబేద్కర్ అని, అందుకే ఆయన జయంతిని నేడు ప్రపంచమంతా జ్ఞాన దినోత్సవంగా జరుపుకోవడం దేశానికే గర్వకారణమని పేర్కొన్నారు.

## అంబరాన్నంటిన అంబేద్కర్ జయంతి వేడుకలు

### ఇల్లంద గ్రామ వీధుల్లో హోరెత్తిన జై భీమ్ నినాదాలు

### ప్రతిజ్ఞ చేయించిన పోలీసులు

వర్ధన్నపేట/ఏప్రిల్ 14 ప్రభాత వార్త



మండల పరిధిలోని ఇల్లంద గ్రామంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు అట్టహాసంగా జరిగాయి. అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో యువత ముందుకు వచ్చి జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

**హోరెత్తిన ర్యాలీ – సందడిగా కదిలిన గ్రామస్తులు**

అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని గ్రామంలో భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు. డి జె సౌండ్స్ తో యువత ఉత్సాహంగా నృత్యాలు చేస్తూ ర్యాలీలో ముందుకు సాగారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట ఏసీపీ అంబటి నర్సయ్య, ఎస్.ఐ సాయిబాబు స్వయంగా పాల్గొని యువతలో ఉత్సాహాన్ని నింపారు.

**అరైవ్ అలైవ్ – ప్రాణ రక్షణే ప్రథమ కర్తవ్యం**

ఈ వేడుకల సందర్భంగా పోలీసులు ఒక వినూత్న కార్యక్రమాన్ని చేపట్టారు. అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా ట్రాఫిక్ నిబంధనల పట్ల యువతలో ఆలోచన రేకెత్తించేలా అవగాహన కల్పించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, అది కేవలం నియమం మాత్రమే కాదు ప్రాణలకు రక్షణ కవచమని స్పష్టం చేశారు. అంతే కాక ప్రమాదాల నివరణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, ట్రాఫిక్ రూల్స్ పాటిస్తామని ఏసీపీ నర్సయ్య సమక్షంలో ఎస్.ఐ సాయిబాబు యువతతో ప్రతిజ్ఞ చేయించారు. బాధ్యత గల యువతగా ఇంటి నుంచి వెళ్ళిన వారు సురక్షి తంగా తిరిగి రావాలని ప్రతి ఒక్కరు తగు జాగ్రత్తలతో రోడ్డు పై ప్రయాణించాలని ప్రతిజ్ఞ చేయించారు.

నివాళులర్పించిన అనంతరం ఎమ్మెల్యే ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు , ఏసీపీ నర్సయ్య విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేశారు. ఎండల తీవ్రత దృష్ట్యా ఛత్రపతి శివాజీ యూత్ సభ్యులు వినూత్నంగా స్పందించి, ర్యాలీలో పాల్గొన్న వారికి మజ్జిగ , పండ్లను పంపిణీ చేసి తమ సేవా గుణాన్ని చాటుకున్నారు.

**అంబేద్కర్ ఆశయాలే మార్గదర్శకం ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు**

ఎమ్మెల్యే మాట్లాడుతూ అంబేద్కర్ చూపిన బాటలో నడవడమంటే కేవలం నివాళులర్పించడం మాత్రమే కాదు, క్రమశిక్షణతో కూడిన జీవనం గడపడం, యువత తన బాధ్యతను గుర్తించి, మంచి విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ ఛైర్మన్ నరుకుడు వెంకటయ్య,ఐనవోలు దేవస్థాన ఛైర్మన్ ప్రభాకర్, వర్ధన్నపేట ఏసీపీ అంబటి నర్సయ్య, ఎస్.ఐ సాయిబాబు, గ్రామ సర్పంచ్ బేతి సాంబయ్య, సెక్రటరీ శంకర్ రావు,ఉపసర్పంచ్ బొచ్చు జ్యోతి యాదగిరి, వార్డు మెంబర్లు,మాజీ సర్పంచులు పెంచాల కుమారస్వామి, తుల్లా కుమారస్వామి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ,పోశాల వెంకన్న,కవిరాజు,తాండ్ర రాజేందర్, కృష్ణమూర్తి,ప్రవీణ్,భీంరాజు, కల్యాణి, సట్ల అనిల్,మూల రాము,తాండ్ర రాజశేఖర్,హరీష్,తుల్లా శ్రీకాంత్,చిన్నపెల్లి శ్రీకాంత్,మహంత్,శ్రవణ్, మునుకుంట్ల దిలీప్,మల్లెపాక రాకేష్,తుల్లా సంతు,మచ్చ రాము,సాతుపెల్లి దినేష్,మల్లెపాక రాజు తదితరులు పాల్గొన్నారు.



# జార్జిరెడ్డి స్పూర్తితో పోరాడుదాం

నర్సంపేట, ఏప్రిల్ 14, ప్రభాతవార్త




పిడిఎస్‌యు వ్యవస్థాపకులు జార్జిరెడ్డి స్పూర్తితో విద్యా కాషాయకరణకు వ్యతిరేకంగా పోరాడుదామని పిడిఎస్‌యు వరంగల్ జిల్లా అధ్యక్షులు కొమ్ముక రవి అన్నారు. ఎస్సీ బాయ్స్ హాస్టల్ వసతిగృహంలో నర్సంపేట డివిజన్ కార్యవర్గం రేవంత్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా వరంగల్ జిల్లా అధ్యక్షులు కొమ్ముకరవి పూలమాల వేసి మాట్లాడుతూ పిడిఎస్‌యు ఫౌండర్, ఉస్మానియా అరుణతార జార్జ్ రెడ్డి భారతదేశ విద్యార్థి ఉద్యమాల చరిత్రలో చెరగని ముద్ర జార్జిరెడ్డి. సమా సమాజ స్థాపనకై, శాస్త్రీయ విద్యా సాధనకై లక్ష్యంగా విప్లవ పోరాట మార్గాన్ని ఎంచుకొని పెత్తందరి, భూస్వామ్య వ్యవస్థలను పేకిలించి ధైర్యశాలి గొప్ప పోరాటయోధుడు జార్జిరెడ్డి అని కొనియాడారు. 70వ దశకంలో ఉస్మానియా యూనివర్సిటీలో కులమతల పేరుతో దాడులు చేస్తూ, మరి ముఖ్యంగా మహిళలపై అత్యాచారాలు చేస్తూ అరాచకత్వానికి తెర లేపుతున్న తరుణంలో, జార్జ్ ఉస్మానియాలోకి విద్యార్థిగా ప్రవేశం పొంది అకాడమీకి అకాడమిక్స్‌లో ఆగ్రమింగ నిలుస్తూ ,మరోవైపు ఇంతటి అరాచకాలను చూస్తూ సాహించలేక, బాధిత వర్గానికి అండగా ఉంటూ దాడులకు, గురైన అందరికీ బాసటగా నిలబడుతూ, భరోసాను ఇస్తూ, వారిలో పోరాట చైతన్యాన్ని నింపుతూ మనువాదుల గుండెల్లో రైళ్ల పరిగెత్తించినా ధైర్యశాలి అన్నారు. నూతన విద్యా విధానాన్ని పేరుతో విద్యార్థుల మెదడులో ఆశాస్త్రమైన భావాలను నాటుతో, భారతదేశాన్ని తిరోగ మార్గం ప్రయాణింప చేసే ఈ దుశ్చర్యను ఆపేంతవరకు విద్యార్థులందరూ పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. జార్జ్ కలలుగన్న సమసమాజ స్థాపన, శాస్త్ర విద్యా సాధనకై లక్ష్యంగా సాగే పోరాటాలలో భాగస్వామ్యం కావాల్సిన బాధ్యత ఎంతైనా విద్యార్థులపై నేటి సమాజంపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు భరత్, ప్రశాంత్, నాగరాజు, సాయి, చరణ్, కిట్టు, స్వాత్విక్, విజయ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## బెల్టుషాపుల నిర్వహణపై ఎమ్మెల్యే పల్లా సీరియస్




జనగామ టౌన్, ఏప్రిల్ 14 ప్రభాతవార్త :

జనగామ నియోజకవర్గ వ్యాప్తంగా అక్రమంగా నడుస్తున్న బెల్ట్‌షాపులపై జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి తీవ్ర ఆగ్రహంవ్యక్తం చేశారు. సిండికేట్ వ్యవస్థ ప్రజల ఆరోగ్యంతో ఆడుకుంటోందని మండిపడ్డారు. జనగామ మున్సిపల్‌తోపాటు చేర్యాల, బచ్చన్నపేట మండలాల్లో నిర్వహించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి కార్యక్రమాల్లో పాల్గొన్న అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. జనగామ నియోజకవర్గ వ్యాప్తంగా పలు గ్రామాల్లో బెల్ట్ షాపులు విచ్చలవిడిగా కొనసాగుతున్నాయని, అధిక ధరలకు మద్యం విక్రయాలు జరుగుతున్నాయని ఆరోపించారు. ఎక్సైజ్ శాఖ, పోలీసు శాఖలు తగిన చర్యలు తీసుకోకపోవడం వల్ల ఈ పరిస్థితి ఏర్పడిందని ఆయన విమర్శించారు. ప్రజలను ఆర్థికంగా, ఆరోగ్యపరంగా నష్టపరుస్తున్న ఈ సిండికేట్ వ్యవస్థను తక్షణం అరికట్టాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వంవెంటనే స్పందించి బెల్ట్‌షాపులపై చర్యలు తీసుకోకపోతే, మహిళలతో కలిసి నిరసనలు చేపట్టి వాటిని మూసివేయాల్సి వస్తుందని హెచ్చరించారు. గ్రామీణ ప్రాంతాల్లో మద్యం విక్రయాలు పెరగడం వల్ల కుటుంబాలు, యువత తీవ్రంగా నష్టపోతున్నాయని పేర్కొన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు అప్రమత్తమై కఠినచర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కోరారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి

కొడకండ్ల, ఏప్రిల్ 14 ప్రభాతవార్త :



కొడకండ్ల మండలంలోని పాకాలగ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్. అంబేద్కర్ జయంతిని మండల కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ జయంతి వేడుకల్లో టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘననివాళులు అర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ అంబేద్కర్ సమాజంలో సమానత్వం, న్యాయం, స్వేచ్ఛ వంటి విలువలకు పునాది వేసిన మహనీయుడని కొనియాడారు. కార్యక్రమంలో ధరావత్ సురేష్‌నాయక్, స్థానిక సర్పంచ్ తూడి అనూషరెడ్డి, కొడకండ్ల సర్పంచ్ దూలం మమత సతీష్, పాలకుర్తి నియోజకవర్గ యూత్ అధ్యక్షులు రాజేష్‌నాయక్, ఏఎంసీ వైస్ చైర్మన్ సాయికృష్ణ, సీనియర్ నాయకులు అమరేందర్‌రెడ్డి, గునిగంటి వెంకన్న, మురారి శెట్టి అంజయ్య, అందేయాకయ్య, నరేశ్, బానోతు యాకూబ్ నాయక్ పాల్గొన్నారు.

## బచ్చన్నపేటలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



బచ్చున్నపేట, ఏప్రిల్ 14 ప్రభాతవార్త :

బచ్చున్నపేట మండలకేంద్రంలో విగ్రహ ప్రతిష్టాపన కమిటీ అధ్యక్షులు కంత్రి సత్తయ్య ఆధ్వర్యంలో డా. బీఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ముఖ్య అతిథిగా నర్మెట్ట సీఐ అబ్బయ్య పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అల్వాల నర్సింగరావు, విగ్రహ ప్రతిష్టాపన కమిటీ సభ్యులు మల్యాల బాల నరసయ్య, పైసా రాజశేఖర్ అల్వాలరాజు, అల్వాల రమేష్, ఉపసర్పంచ్ బైరి రజిత వెంకటయ్య, పాలకవర్గ సభ్యులు, ఎమ్మార్పీఎస్ నాయకులు, మాలమహానాడు నాయకులు కాంగ్రెస్‌పార్టీ నాయకులు, బిఆర్ఎస్ నాయకులు, బిజెపి నాయకులు, వివిధ బీసీ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**– శ్రీ యువచైతన్య అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో..:**

నాగిరెడ్డిపల్లి గ్రామంలో శ్రీయువ చైతన్య అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో శ్రీ యువ చైతన్య అంబేద్కర్ యూత్‌సభ్యులు పాల్గొన్నారు.

**– సిపిఎం ఆధ్వర్యంలో..:** అంబేద్కర్ జయంతి సందర్భంగా బచ్చున్నపేటలోని సిపిఎం కార్యాలయంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్ మండల నాయకులు రామగళ్ళ అశోక్, గంధమల్ల మనోహర్, ఉప్పల గాలయ్య, దండుగుల మురళీకృష్ణ, కొమ్ము శిరీష, రామగుల్ల సువాసిని, భావనపల్లి అంజయ్య, గుడ్ల అనిల్ కుమార్, అల్వాల శ్రీధర్, మేకరాకేష్, బొమ్మెన ముఖేష్, గుమ్మగంటి హరి, బోదాసు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

రఘునాథపల్లి, ఏప్రిల్ 14 ప్రభాతవార్త :

రఘునాథపల్లి లో అంబేద్కర్ జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఎమ్ఎస్‌పి జిల్లా ప్రధాన కార్యదర్శి జేరిపోతుల సుధాకర్ మాదిగ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో తాళ్లపల్లి కుమార్, దర్శనాల రవి మాదిగ, మచ్చ అబ్బయ్య మాదిగ, ముషీపట్ల విజయ్, ద్యావరా యాకయ్య, బొల్లం రాజీవ్, గూడ కిరణ్, అరూరి శ్రీనివాస్, ఆరూరి కూమర్, సుంచు సురేందర్ గడ్డం సందీప్, ఆరూరి దయాకర్, శ్యామ్, మధు, గాదరి అశోక్, మహేష్, అఖిల్, దీక్షిత్, దీపక్ పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

## స్నేహితురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం



చెన్నారావుపేట, ఏప్రిల్ 14, ప్రభాతవార్త

మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో బాధిత స్నేహితురాలి కుటుంబానికి తోటి మిత్రులు మంగళవారం అండగా నిలిచారు. గ్రామానికి చెందిన కుక్కల రాజు మూడు రోజుల క్రితమే మృతిచెందాడు. మృతుడి కూతురు సింధు మండలంలోని అమీనాబాద్ మోడల్ కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతుంది. ఈ ఘటన పట్ల తోటి స్నేహితులు విచారం వ్యక్తం చేశారు. గ్రామానికి చేరుకొని వారి కుటుంబాన్ని పరామర్శించి తమవంతు సహాయంగా రూ.3వేల ఆర్థిక సహాయం అందించి మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో రమ్యశ్రీ, మన్నెం స్రవంతి, పంతంగి సమీర, మర్ద వర్షశ్రీ, మంద రచన, చిలపాక వర్షిత, ముస్కు సిందూజ తదితరులు పాల్గొన్నారు.

## నాయకపోడు పాఠశాలకు పండ్ల మొక్కల బహూకరణ

చెన్నారావుపేట, ఏప్రిల్ 14, ప్రభాతవార్త



మండలంలోని పాపయ్యపేట గ్రామ సమీపంలోని నాయకపోడు పాఠశాలకు విద్యుత్ అసిస్టెంట్ లైన్మెన్ పానుగంటి శ్రీనివాస్ తనవంతు సహకారం అందించారు. రాజ్యాంగ నిర్మాత డా.బిఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని రూ.5వేల విలువ గల పండ్ల మొక్కలను పాఠశాల ఉపాధ్యాయులకు అందించారు. విద్యార్థుల సమక్షంలో ఉపాధ్యాయులతో కలిసి అట్టి మొక్కలను నాటారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం దాత శ్రీనివాస్‌ను అభినందించి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ విలువైన మొక్కలు పాఠశాలకు అందించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. విద్యార్థులను ఉత్తేజ పర్చడం పాఠశాల అభివృద్ధిని కోరుకోవడం శుభసూచికమన్నారు. మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బానోతు వెంకన్న, లైన్ ఇన్‌స్పెక్టర్ వెంకన్న, మోహన్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయాలి

దుగ్గొండి, ఏప్రిల్ 14, ప్రభాతవార్త



గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలను కాపాడుకోవాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామ్మోహన్, స్థానిక సర్పంచ్ మోడెం శ్రీలత మల్లేష్ అన్నారు. మండలంలోని తిమ్మంపేట గ్రామంలో మంగళవారం ప్రజాప్రతినిధులు ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో విద్యార్థుల కోసం ఇంటింటా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందేవిధంగా చేస్తామన్నారు. ప్రభుత్వ పాఠశాలను కాపాడుకొని విద్యార్థుల సంఖ్యను పెంచడం మనందరి బాధ్యత అన్నారు. సర్కారు పాఠశాలలో చదువుకుంటే ఉపాధ్యాయులు ఆంగ్లంలో బోధిస్తారన్నారు. ఉదయం టిఫిన్, మధ్యాహ్నా భోజనం పాఠ్యపుస్తకాలు, రవాణా సౌకర్యం, ఉపకార వేతనం, సాయంత్రం స్నాక్స్ అందిస్తారన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు ఆటపాటల ద్వారా బోధిస్తారన్నారు. ప్రభుత్వ పాఠశాలలో మౌళిక వసతులు కల్పించే విధంగా ప్రభుత్వం చేస్తుందన్నారు. అనంతరం విద్యార్థులను పాఠశాలలో చేర్పించారు. సర్కారు పాఠశాలలను రక్షించుకునే బాధ్యత విద్యార్థుల తల్లిదండ్రులదన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కనకయ్య, భద్రయ్య, వార్డు మెంబర్ కూనూరు సతీష్‌కుమార్, గ్రామస్తులు బొనగాని ఆగయ్య, రవీందర్ పాల్గొన్నారు.

కాటారం వార్త

# పదవులకు వన్నె తెచ్చేలా నాయకుల పనితనం ఉండాలి

**క్రమశిక్షణ, అంకితభావంతో పార్టీ పటిష్టతకు పాటుపడాలి**

**రాష్ట్ర ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు**

కాటారం, ఏప్రిల్ 14, ప్రభాతవార్త

క్రమశిక్షణ, అంకితభావంతో పార్టీ పటిష్టతకు పాటుపడాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల మంత్రి శ్రీధర్ బాబు సూచించారు. మంగళవారం ధన్వాడ లోని తన గృహంలో ఇటీవల జిల్లా కాంగ్రెస్ కమిటీకి ఎన్నికైన అధికార ప్రతినిధి పంతకాని సమ్మయ్య, ప్రధాన కార్యదర్శి కుంభం స్వప్న రెడ్డి, కార్యదర్శి అంగజాల అశోక్ కుమార్ లు మంత్రిని కలిసి శాలువాతో సత్కరించారు. జిల్లా కమిటీలో అవకాశం కల్పించినందుకు మంత్రి శ్రీధర్ బాబుకి వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... రాబోయే రోజుల్లో ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, ప్రజా పాలన ప్రభుత్వం తిరిగి మరలా వచ్చేలా ప్రజాప్రతినిధులు, పార్టీ పదవుల్లో ఉన్నవారు ప్రయత్నించాలని కోరారు. ఇటీవల ఎంపికైన జిల్లా కమిటీ సభ్యులకు మంత్రి శ్రీధర్ బాబు శుభాకాంక్షలు తెలిపారు. వారితో పాటు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కూడా ఉన్నారు.



## చిద్నేపల్లిలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

కాటారం , ఏప్రిల్ 14, ప్రభాతవార్త



చిద్నేపల్లి గ్రామ పంచాయితీలో డా. బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను అపార భక్తిభావంతో, ఘనంగా నిర్వహించారు. గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు, యువత, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. సర్పంచ్ బాల్నే జగదీశ్వర్ రెడ్డి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన చేసిన అమర సేవలను స్మరించుకున్నారు. భారత రాజ్యాంగ నిర్మాణంలో అంబేద్కర్ కీలక పాత్ర, సమానత్వం, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన అసాధారణ పోరాటాన్ని అందరూ గుర్తుచేసుకున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ బాల్నే జగదీశ్వర్ రెడ్డి, ఉపసర్పంచ్ కొర్రల రాజయ్య, అంబేద్కర్ చిద్నేపల్లి ఉత్సవ కమిటీ చైర్మన్ పొట్ట బాపు, వైస్ చైర్మన్ మంతెన పున్నంచందర్, నీలాల రవి, ఉత్సవ కమిటీ సభ్యులు, వార్డు సభ్యులు, పాలకవర్గం, యువత, మహిళలు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం

**కాటారం తహసీల్దార్ నాగరాజు పిలుపు**

కాటారం, ఏప్రిల్ 14, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలను అధికారులు, సిబ్బంది అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల తహసీల్దార్ నాగరాజు ముఖ్య అతిథిగా హాజరై, అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ...ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారతదేశానికి అద్భుతమైన రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి, సామాజిక సమానత్వానికి ఆయన చేసిన కృషి వెలకట్టలేనిదని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఆయన అడుగుజాడల్లో నడుస్తూ, రాజ్యాంగం కల్పించిన హక్కులను గౌరవించాలని సూచించారు. ముఖ్యంగా ప్రభుత్వ కార్యాలయాల్లో విధులు నిర్వర్తించే సిబ్బంది, అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ప్రజలకు సేవ చేయాలని, బలహీన వర్గాల పట్ల సానుకూల దృక్పథంతో ఉండాలని కోరారు. శక్షి ంచు, సంఘటించు, పోరాడు అనే ఆయన నినాదం నేటికీ స్ఫూర్తిదాయకమని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## గంగారంలో అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాలు

**భారీ బైక్ ర్యాలీతో యువతలో ఉత్సాహం**

కాటారం, ఏప్రిల్ 14, ప్రభాతవార్త



గంగారంలో ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవం సందర్భంగా విస్తృత కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గంగారంలో భారీ బైక్ ర్యాలీ తీసుకుంటూ, బస్టాండ్ దగ్గర మీటింగ్ ఏర్పాటు చేశారు. ఈ ఉత్సవాల ద్వారా అంబేద్కర్ స్ఫూర్తిని గ్రామవారు పునరుద్ధరించుకున్నారని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రటరీ కరుణాకర్, గ్రామ సర్పంచ్ బందం శోభారాణి, గ్రామ ఉపసర్పంచ్ ముల్కల నగేష్, అంబేద్కర్ గ్రామ సంఘం అధ్యక్షులు గద్దల మహేష్, ఉపాధ్యక్షులు రావుల లక్ష్మణ, ఎస్.కె. షారుక్ ఖాన్, భూక్యా రాజ్ కుమార్, గౌరవ అధ్యక్షులు సేన సమ్మయ్య, చిట్యాల సమ్మయ్య, నీలాల సమ్మయ్య, ఎస్సీ సెల్ అధ్యక్షులు గద్దల రమేష్, గ్రామ పెద్దలు చీర్ల తిరుపతి రెడ్డి, తిప్పల ప్రభాకర్ రెడ్డి, చైర్మన్ తోటపల్లి ప్రశాంత్, తాటిపాముల చంద్రమోళి రెడ్డి, వార్డు సభ్యులు, గ్రామ యువత, జిల్లాల ఓదెలు యాదవ్, కనకం రాకేష్, నీలాల మహేష్, మంతెన వసంత్, మాదరిచరణ్, పప్పుల రామకృష్ణ, రాము, వార్డ్ మెంబర్ పుదుత తిరుపతి, షేక్ రహీం, చీపెల్లి చిన్ని, మార్పాక శ్రీనివాస్, అంబేద్కర్ కుటుంబ సభ్యులు అందరూ పాల్గొన్నారు.

## మహాముత్తారంలో ఘనంగా అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు

మహాముత్తారం, ఏప్రిల్ 14, ప్రభాతవార్త

భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను మంగళవారం మహాముత్తారం మండల కేంద్రంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు కొండ గొర్ల బాపు ముఖ్య అతిథిగా పాల్గొని, అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కొండ గొర్ల బాపు మాట్లాడుతూ.. అణగారిన వర్గాల ఆశాజ్యోతిగా, సమసమాజ స్థాపన కోసం అంబేద్కర్ చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని, రాజ్యాంగం కల్పించిన హక్కులను వినియోగించుకుంటూ అభివృద్ధి పథంలో నడవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ రామినేని పూజిత కృష్ణంరాజు, వార్డ్ మెంబర్లు నాగిడి మాంతమ్మ, కొండ నితిన్, జనగాం రాజయ్యలు పాల్గొన్నారు. అలాగే యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు గాదె రవీందర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు తాటి లచ్చయ్య గౌడ్, మార్క బాపు, యువజన కాంగ్రెస్ నాయకులు మంద జనార్ధన్, ఎర్రోళ్ల అనిల్, పంగ తేజ, మంద బాపు, రాజబాపులతో పాటు పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్ మరియు ఇతర నాయకులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ఇంటర్ ఫలితాల్లో సత్తా చాటిన గ్రావిటీ జూనియర్ కళాశాల

కాటారం, ఏప్రిల్ 14, ప్రభాతవార్త



ఇంటర్ ప్రబల ఫలితాలు ప్రకటించబడిన సందర్భంగా గ్రావిటీ జూనియర్ కాలేజ్ విద్యార్థులు అద్భుత విజయం సాధించారు. కళాశాల యాజమాన్యం విద్యార్థులను అభినందించి సన్మానించింది.

**జూనియర్ ఎంపీసీలో రెక్కిగా మార్కులు...:** ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీ విభాగంలో మహాదేవపూర్ గుడ్ మార్నింగ్ గ్రామర్ హై స్కూల్ విద్యార్థి మిరుతూల మురుగయన్ 470 మార్కులతో టాప్ స్థానం సంపాదించాడు. మురుగయన్ 466, లక్క పోగు ప్రణీత్ రావు 465, కొయ్యడికి కీర్తి ప్రియా 465, పులి పౌషిక 465, దబ్బేట రామ్ చరణ్ 463, అమన గంటి తనుశ్రీ 463, ఆకుల సాహిత్ 463, సుంకే అనుజ్ఞ 462 మార్కులు సాధించారు. 460కి పైగా 30 మంది విద్యార్థులు ఉత్తమ మార్కులు సాధించుకున్నారు.

**జూనియర్ బైపీసీలో కూడా గొప్ప ప్రదర్శన....:** బైపీసీ విభాగంలో పెండ్యాల నందిని 440 మార్కులకు 436, గుల్ల తేజస్విని 435, మెరుగు అరవింద్ 434, ఎర్రబెల్లి హర్షిత 433, బంధువుల ప్రీతి 433, సింగరవేణి సహస్ర 433 మార్కులతో ముందుండగా, 420కి పైగా 20 మంది విద్యార్థులు విజయం సాధించారు.

**సీనియర్ ఎంపీసీలో రికార్డు మార్కులు...:** సీనియర్ ఎంపీసీ విభాగంలో పుట్ట స్పందన 1000 మార్కులకు 992, మండల దీక్షి త 992, బండి రంజిత్ కుమార్ 991, అన్నారపు అశ్విత 991, ఖ్యాతం అమూల్య 990, ధోని పూడి రోహిణి 990, జీల రశ్మిత 990, నడిగొండ రక్షి త 988, క్యాతం అభినాష్ 988, బేతి శివాని 988 మార్కులు సాధించారు. 980కి పైగా 23 మంది విద్యార్థులు ఉత్కృష్టత చాటుకున్నారు.

**సీనియర్ బైపీసీలో టాప్ స్కోర్లు...:** సీనియర్ బైపీసీ విభాగంలో ముసుకు శ్రావ్య 991, ఇనుగోలి సింధు 990, తడబోయిన సౌజన్య 987, ఎజ్జిగిరి శ్రావణి 984, రేపూరి వైష్ణవి 983, ఎటుకుల భార్గవ్ సాయి 981 మార్కులతో ముందుండగా, 980కి పైగా మంది విద్యార్థులు విజయ దంకా మోగించారు. ఈ అద్భుత విజయంపై కళాశాల యాజమాన్యం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించి, టాపర్లు తోటి విద్యార్థులను సన్మానించింది. గ్రావిటీ జూనియర్ కాలేజ్ విద్యార్థుల విజయం హనుమకొండ ప్రాంతంలో సంచలనం సృష్టించింది.

## పలిమెల పంచాయతీలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**సర్పంచ్ జవ్వాజి పుష్పలత ఆధ్వర్యంలో**

**బాబాసాహెబ్ నివాళులర్పించిన గ్రామస్తులు**

పలిమెల, ఏప్రిల్ 14, ప్రభాతవార్త



పలిమెల గ్రామపంచాయతీ పరిధిలో డా. బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్ర మాన్ని సర్పంచ్ జవ్వాజి పుష్పలత తిరుపతి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. భారత రాజ్యాంగ నిర్మాణంలో అంబేద్కర్ చేసిన సేవలను గుర్తుచే సుకుంటూ ఆయన ఆలోచనలు, సిద్ధాంతాలు ప్రతి ఒక్కరూ అనుసరించాలని నాయకులు పేర్కొన్నారు. పంచాయతీ కార్యదర్శి శ్రీధర్, ఉప సర్పంచ్, వార్డ్ సభ్యులు మరియు గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## అణగారిన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్




**గార్ల,ఏప్రిల్14,ప్రభాతవార్త:**

అణగారిన వర్గాల అభ్యున్నతికి అహర్నిశలు కృషిచేసిన మహనీయులు, ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్ అన్నారు. సిపిఎం, కెవిపిఎస్, సిఐటియు, ఐద్వా తదితర సిపిఎం అనుబంధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటంతో పురవీదుల్లో ప్రదర్శన నిర్వహించి నెహ్రూసెంటర్‌లో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ ఆశయాలను నేటి యువత కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, వీరస్వామి, నాగమణి, ఎల్లయ్య, మౌనిక, వీరభద్రం, ప్రవీణ్, సాయి, మల్లయ్య, ఇస్తారి, సర్వర్,కోటయ్య,సర్వయ్య,చందు,రమేష్ పాల్గొన్నారు.

## జగ్గుతండాలో అంబేద్కర్ జయంతి

**బయ్యారం,ఏప్రిల్14,ప్రభాతవార్త:**



భారతదేశ రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ జయంతి సందర్భంగా జగ్గుతండా పంచాయతీలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. జగ్గుతండా సర్పంచ్ బొల్లి జయంతి వెంకటకృష్ణ, ఉప సర్పంచ్ గుంజ వీరస్వామి ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం పంచాయతీలో ద్విచక్ర వాహనాలతో భారీ ర్యాలీగా వెళ్లి జైభీమ్ నినాదాలతో బస్టాండ్ సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఒక సమాజం పురోగతి సాధించిందనేది ఆ సమాజంలోని మహిళలు సాధించిన అభివృద్ధిని బట్టే తాను కొలుస్తానన్న అంబేద్కర్ మాటలను ప్రతి ఒక్కరు మనసా వాచా స్మరించుకోవాలని గుర్తుచేశారు. ప్రతి పౌరునికి సమాన హక్కులు, అవకాశాలు కల్పించి రాజ్యాంగ రక్షణ అందించిన మహనీయుని ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐ రవీందర్, ఎస్సై తిరుపతి, వార్డు సభ్యులు వట్టం సావిత్రి, యాకేష్, స్వాతి, దుర్గారావు, లలిత, కవిత, రాఘవేంద్ర, శ్రీహరి, ప్రజలు పాల్గొన్నారు.

## మహోన్నతుడు అంబేద్కర్

**గార్ల,ఏప్రిల్14,ప్రభాతవార్త:**



కోట్లాది మంది జీవితాల్లో వెలుగు రేఖలు నింపిన దేశానికి దిశా నిర్దేశకుడు, మహోన్నతుడు, భారతరత్న బి.ఆర్ అంబేద్కర్ అని ఎస్సై బి.సాయికుమార్, సర్పంచ్ బానోత్ పార్వతిహతీరాంనాయక్‌లు అన్నారు. బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా జయంతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం తన జీవితాన్ని ధారపోశారని వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ జిల్లానాయకులు, ఆయా పార్టీల నాయకులు, సంఘాల ప్రతినిధులు, యువత పాల్గొన్నారు.

## తుమ్మిడి చెరువులో చేపలు మృతి

**చిన్నగూడూరు,ఏప్రిల్14,ప్రభాతవార్త:**



చిన్నగూడూరు మండలకేంద్రంలో తుమ్మిడి చెరువులో వేడి తీవ్రతకు చేపలు మృతిచెందినట్లు చిన్నగూడూరు మత్స్య సొసైటి సంఘం సభ్యులు తెలిపారు. దాదాపు 5 నుండి 6లక్షల వరకు నష్టం వాటిల్లిందని సొసైటి సభ్యులు తెలిపారు. సంవత్సరం నుండి చేపల పెంపకం చేశామని, చేతికి అందే సమయానికి చేపలు మృతి చెందడం చాలా బాధాకరమని సొసైటి సభ్యులు తెలిపారు.

## హెచ్చరిక బోర్డులు ఏర్పాటు

**బయ్యారం,ఏప్రిల్14,ప్రభాతవార్త:**



మండలంలో రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు పోలీస్‌శాఖ అరైవ్ అలైవ్ కార్యక్రమం ద్వారా ప్రమాదకరమైన మలుపులు, బ్లాక్‌స్పాట్స్ వద్ద హెచ్చరిక, సూచిక బోర్డులను జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ ఆదేశాల మేరకు ఏర్పాటు చేసినట్లు సీఐ రవీందర్ తెలిపారు. బయ్యారం పోలీసుల ఆధ్వర్యంలో రోడ్లకు అడ్డుగా ఉన్నచెట్లపొదలను తొలగించి రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టామన్నారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ రోడ్డు భద్రతలో ప్రజల సహకారం అత్యంత ముఖ్యమని, ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా రోడ్డు ప్రమాదాలను తగ్గించడం, మరణాల రేటును నియంత్రించడం లక్ష్యంగా బయ్యారం మండలకేంద్రంలోని గ్రామ పంచాయతీలో రోడ్ల భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బయ్యారం పోలీస్ స్టేషన్ పరిధిలోని గట్టుముసలమ్మ గుడి నుండి వందిపంపుల గ్రామం వరకు రోడ్లపై అడ్డంగా ఉన్న చెట్లపొదలను తొలగించడం ద్వారా ప్రమాదాలను తగ్గించే చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై తిరుపతి, సిబ్బంది పాల్గొన్నారు. ఎస్సై తిరుపతి మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో రోడ్డుభద్రత కమిటీలను ఏర్పాటు చేసి ప్రజల్లో అవగాహన పెంపొందించినట్లు తెలిపారు. మండలంలోని పంచాయతీలలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాల వద్ద రోడ్డుభద్రత నియమాలు పాటిస్తామని ప్రమాణం చేయించారు.

## అంబేద్కర్ సాక్షిగా ప్రతిజ్ఞ

**చిన్నగూడూరు,ఏప్రిల్14,ప్రభాతవార్త:**



అంబేద్కర్ జయంతి సందర్భంగా మంగళవారం చిన్నగూడూరు మండలకేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట చిన్నగూడూరు పోలీస్‌ల ఆధ్వర్యంలో రోడ్డుభద్రత వారోత్సవాల సందర్భంగా రోడ్డుభద్రత నియమాలు పాటిస్తూ హెల్మెట్ ధరించి ప్రతి వ్యక్తి సురక్షితంగా గమ్యం చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ వారు ప్రతి వ్యక్తి ఏ విధంగా రోడ్డు భద్రత నియమాలు పాటించారో గ్రామస్థుల, యువకుల చేత ప్రతిజ్ఞ చేయించారు.

## ప్రపంచ దేశాలకు దిక్సూచి అంబేద్కర్

**మహబూబాబాద్ టౌన్,ఏప్రిల్14,ప్రభాతవార్త:**



బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకొని పట్టణంలోని స్థానిక జీవిత భీమా సంస్థ కార్యాలయంలో వేయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. బ్రాంచ్ ఎడియం సంస్థ ఉద్యోగులతో కలిసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఎల్ఐసి ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ వరంగల్ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ పి.ఆనంద్ తో కలిసి మాట్లాడుతూ అంబేద్కర్ ఒక్కరి వారు కాదని అందరి వారని కొనియాడారు. అంటరాని తనం నుండి అందనంత ఎత్తుకు ఎదిగి ప్రపంచ దేశాలకే దిక్సూచిలా మారాడని అన్నారు. ప్రపంచ మేధావి అంబేద్కర్‌ను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకొని వారి ఆశయాలను కొనసాగించాలన్నారు. చదువుతో దేనినైనా సాధించవచ్చని నిరూపించిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. వారు చూపిన బాట ఆదర్శప్రాయమన్నారు. లండన్‌లోని కొలంబియా యూనివర్సిటీలో లా పట్టా పొంది న్యాయవాద వృత్తి చేపట్టి దేశంలో మొదటి న్యాయశాఖ మంత్రిగా పనిచేసిన గొప్ప వ్యక్తి అంబేద్కర్ అని అన్నారు. వారు చేసిన వాటిలో ఈక్వల్ పే, ప్రాపర్టీ రైట్, 8గంటల పనిదినాలు, ఫ్యాక్టరీ చట్టం ఎంప్లాయిస్ స్టేట్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ అందుకే ఆయన భావితరాలకు ఒక దిక్సూచిలా నిలిచాడన్నారు. ఈ కార్యక్రమంలో యాకుబ్‌అలీ, రవి, బెల్లంకొండ శ్రీనివాస్, మంజ్యాజి, రెడ్యానాయక్, బాలకిషన్, రాధిక, శేఖర్, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి

**మహబూబాబాద్ టౌన్,ఏప్రిల్14,ప్రభాతవార్త:**

అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని పట్టణంలోని పలువురు ప్రముఖులు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. టీపీసీసీ ఎస్టీసెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ గుగులోతు వెంకట్ నాయక్, గిరిజన సామాజిక చైతన్య వేదిక వ్యవస్థాపకులు గుగులోతు కిషన్‌నాయక్‌లు నివాళులు అర్పించారు. అంబేద్కర్ ఆశయాలను నేటి యువత కొనసాగించాలని సూచించారు. ఎస్సీ,ఎస్టీలకు చట్టాలు, బీసీలకు 52శాతం రిజర్వేషన్ కల్పించాలన్నారు. నాడు పార్లమెంట్‌లో మహిళల రిజర్వేషన్ బిల్లు పెట్టగా అది ఆమోదం కాకపోవడంతో తన మంత్రి పదవికి రాజీనామా చేశాడని గుర్తుచేశారు. అంబేద్కర్ జయంతి వేడుకల్లో ఆయా పార్టీల నాయకులు, కుల, ప్రజా సంఘాల ప్రతినిధులు, పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీకి వాటర్ కూలర్ బహుకరణ



**నర్మెట, ఏప్రిల్ 14 ప్రభాతవార్త :**

నర్మెట మండలకేంద్రానికి చెందిన సేవాగ్రం చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక నిర్వాహక అధ్యక్షుడు యాదవ విన్సెంట్ రెడ్డి నర్మెట్ట గ్రామపంచాయతీకి మంగళవారం వాటర్ కూలర్ ను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలోని ప్రతి వ్యక్తికి మౌళికవసతులు అందజేయడంలో ప్రతిఒక్కరూ తమ బాధ్యతగా సేవలందించాలన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ గోపగోని శ్రీధర్‌గౌడ్‌కు రూ.10వేల విలువ చేసే తాగునీటి కూలర్‌ను అందజేయగా సర్పంచ్, వార్డు సభ్యులు, సిబ్బంది ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ కొలెపాక స్వామి, వార్డు సభ్యులు పాతూరి ప్రశాంత్ రెడ్డి, కొలెపాక యాదగిరి, చంద్రయ్య,ఏనుగుల వేలంగిని, మేడుదల రాజు, కారోబార్ చిర్ర వెంకటరెడ్డి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేటి యువత స్ఫూర్తిగా నిలవాలి

**దేవరుప్పుల, ఏప్రిల్ 14 ప్రభాతవార్త :**



రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా నేటి యువత స్ఫూర్తిగా నిలవాలని బీఆర్ఎస్ జిల్లానాయకులు పల్లా సుందర రామిరెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని దేవరుప్పుల చౌరస్తా వద్ద జరిగిన వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా సుందర్ రామిరెడ్డి మాట్లాడుతూ అణగారినవర్గాల అభ్యున్నతికి అహర్నిశలు శ్రమించిన మహనీయులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు.కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తీగల దయాకర్, మాజీ మండల అధ్యక్షులు బస్వ మల్లేశం, మండల ప్రధాన కార్యదర్శి చింత రవి, మండల నాయకులు జోగు సోమనర్సయ్య, ఏల సుందర్, సుడిగెల హనుమంతు, తాటి పెల్లి మహేష్, జేరిపోతుల సాయిలు, నవీన్ నాయక్, పరుశరాములు, మహేష్, స్మార్ట్, చింటూ తదితరులు పాల్గొన్నారు.

## అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషిచేసిన మహనీయుడు అంబేద్కర్



**తరిగొప్పుల, ఏప్రిల్ 14 ప్రభాతవార్త :**

డా.బి.ఆర్.అంబేద్కర్ జయంతి వేడుకల సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు కాత టోని ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా తరిగొప్పుల మండలకేంద్రం లో అంబేద్కర్ విగ్రహానికి గ్రామసర్పంచ్ అర్జుల జ్యోతి మధుసూదన్ రెడ్డి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ అర్జులజ్యోతి మాట్లాడుతూ డా.బి.ఆర్.అంబేద్కర్ సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి అహర్నిశలు కృషి చేశారని తెలిపారు. ప్రతిఒక్కరూ అంబేద్కర్ చూపిన మార్గంలో నడిచి సమానత్వ సమాజ నిర్మాణానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వగల బోయిన యాదగిరి, బ్యాంగి శివకుమార్, చింతల జైపాల్, దామెర ప్రభుదాస్, చిలువేరు లింగం, పండుగ కనకయ్య, దామెర ప్రభుదాస్, సంజీవ, వివిధ పార్టీల నాయకులు యువజన సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అగ్నిప్రమాదాల నివారణకు కట్టుదిట్టమైన చర్యలు

## అగ్నిమాపక నియమాలు తప్పనిసరి.

## జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.



**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త:** అగ్నిప్రమాదాలు జరగకుండా అగ్నిమాపకశాఖ నియమాలను తప్పనిసరిగా పాటిస్తూ, ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సూచించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అగ్నిమాపక వారోత్సవాల సందర్భంగా అగ్ని నివారణపై అవగాహన పోస్టర్లను ఆయన ఆవిష్కరించారు. వారోత్సవాల నేపథ్యం 1944 ఏప్రిల్ 14న ముంబై డాక్‌యార్డ్‌లో జరిగిన అగ్ని ప్రమాదంలో విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన 66 మంది అగ్నిమాపక సిబ్బందిని స్మరించుకుంటూ ప్రతి సంవత్సరం ఏప్రిల్ 14 నుంచి 20 వరకు దేశవ్యాప్తంగా అగ్నిమాపక వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.హోటళ్లలో భద్రతా చర్యలు హోటళ్లలో అగ్నిమాపక పరికరాలు ఎల్లప్పుడూ సక్రమంగా పనిచేసేలా ఉంచాలని సూచించారు. ప్రతి అంతస్తులో అత్యవసర నిష్క్రమణ మార్గాల వివరాలతో ఎస్కేప్ ప్లాన్ ప్రదర్శించా లన్నారు. ఎయిర్ కండిషనర్ల ద్వారా మంటలు వ్యాప్తి చెందకుండా డ్యాంపర్లు ఏర్పాటు చేసి వాటిని ఆటోమేటిక్ డిటెక్షన్ సిస్టమ్‌తో అనుసంధానం చేయాలని తెలిపారు.విద్యుత్ పరికరాల తనిఖీ అవసరం విద్యుత్ వైరింగ్, స్విచ్‌లు, ఇతర పరికరాలను క్రమం తప్పకుండా తనిఖీ చేసి లోపాలు ఉంటే వెంటనే సరిచేయాలని సూచించారు.సిబ్బందికి శిక్షణ – మాక్ డ్రిల్స్ హోటల్ సిబ్బందికి అగ్నిమాపక పరికరాల వినియోగంపై శిక్షణ ఇవ్వాలని, తరచూ మాక్ డ్రిల్స్ నిర్వహించి అత్యవసర పరిస్థితుల్లో ఎలా స్పందించాలో అవగాహన కల్పించాలని పేర్కొన్నారు.వంటగదుల్లో జాగ్రత్తలు వంట గదుల్లో అగ్నిప్రమాదాలు జరగకుండా ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, ముఖ్యంగా ఎల్పీజీ సిలిండర్ల వినియోగంలో భద్రతా చర్యలు పాటించాలని తెలిపారు. ప్రమాదకర వస్తువులను సురక్షితంగా నిల్వ చేయాలని సూచించారు.అతిథులకు సూచనలు హోటళ్లలో బస చేసే ముందు అత్యవసర నిష్క్రమణ మార్గాలపై అవగాహన కలిగి ఉండాలని, ప్రమాద సమయంలో బయటపడే మార్గాలను ముందుగానే తెలుసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సంపత్ రావు, మున్సిపల్ చైర్పర్సన్ చింతనిప్పుల చంద్రకళ, వైస్ చైర్పర్సన్ అయేషా బేగం, ఆర్డీవో వెంకటేష్, డీఎస్పీ కిషోర్, అగ్నిమాపక శాఖ అధికారి నాగరాజు, స్టేషన్ ఫైర్ ఆఫీసర్ కె. కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచం గర్వించదగ్గ గొప్ప వ్యక్తి అంబేద్కర్

### ప్రతి పౌరుడికి స్వేచ్ఛ సమానత్వం అందించిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ సర్పంచ్ కాకులమర్రి శ్రీలత



**ప్రభాతవార్త ఏటూరు నాగారం ఏప్రిల్ 14:** ప్రపంచం గర్వించదగ్గ గొప్ప వ్యక్తి , ప్రతి పౌరుడికి స్వేచ్ఛ సమానత్వం అందించిన మహోన్నత వ్యక్తి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అని మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కాకులమర్రి శ్రీలత అన్నారు. మండల కేంద్రంలో లోని స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయం ముందు మంగళవారం అంబేద్కర్ 135 వ జయంతిని పురస్కరించుకొని వావిలాల స్వామి అధ్యక్షతన అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీలత ,బిఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మీనరసింహారావు పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం సర్పంచ్ శ్రీలత మాట్లాడుతూ నేను ఈరోజు ఈ స్థాయిలో ఒక గ్రామ సర్పంచ్‌గా మీ ముందు నిలబడ్డాను అంటే అది కేవలం బాబాసాహెబ్ అంబేద్కర్ కల్పించిన రాజ్యాంగ హక్కుల వల్లే సాధ్యమైందనీ తెలిపారు మహిళలకు చదువుకునే హక్కు, ఆస్తి హక్కు, ఓటు హక్కుతో పాటు రాజకీయాల్లో సమాన అవకాశాలు కల్పించిన మహనీయుడు అంబేద్కర్ అని, హిందూ కోడ్ బిల్లు ద్వారా మహిళా సాధికారతకు ఆయన వేసిన పునాదులే నేడు మనల్ని గౌరవప్రదమైన పదవుల్లో కూర్చోబెట్టాయనీ తెలిపారు .ఆయన ఆశయాలకు అనుగుణంగా ఏటూరు నాగారం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తాను అని అన్నారు .అనంతరం లక్ష్మణ్ బాబు మాట్లాడుతూరాజ్యాంగ స్ఫూర్తిని కాపాడుకుంటూ, వివక్ష లేని సమాజాన్ని నిర్మించడమే మనం ఆయనకు ఇచ్చే నిజమైన ఘన నివాళి అని అన్నారు. అనంతరం స్థానిక ఎస్సై మహేష్ మాట్లాడుతూ బాబాసాహెబ్ అందించిన రాజ్యాంగం వల్లే నేడు దేశంలో శాంతిభద్రతలు, న్యాయం సామాన్యుడికి చేరువవుతున్నాయని, ఆయన రాసిన చట్టాలను గౌరవించడం, రాజ్యాంగం పట్ల అవగాహన కలిగి ఉండటమే మనం ఆ మహనీయుడికి ఇచ్చే నిజమైన ఘన నివాళి అని అన్నారు . అనంతరం అతిథులను సంఘం ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో అన్ని కుల సంఘాల నాయకులు , అన్ని రాజకీయ పార్టీ నాయకులు, మహిళలు, స్థానిక పోలీస్ సిబ్బంది, అంబేద్కర్ వాదులు, ,వార్డు సభ్యులు, స్థానిక నాయకులు మరియు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల సంఘం నూతన కమిటీ ఎన్నిక

### అంబేద్కర్ జయంతి సందర్భంగా పాఠశాలలో ఘన కార్యక్రమం.

### రెండవసారిగ ఏకగ్రీవంగా పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షునిగా కాట్రగడ్డ సతీష్ కూమర్..

**గోవిందరావుపేట ప్రభాత వార్త.** పసర ప్రభుత్వ పాఠశాల ఆవరణలో పూర్వ విద్యార్థుల సంఘం నూతన కమిటీ సమావేశం మంగళవారం ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా అంబేద్కర్ జయంతి కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. సంఘం అధ్యక్షుడు కాట్రగడ్డ సతీష్ బాబు మాట్లాడుతూ, 2022లో జరిగిన అపూర్వ సమ్మేళనం అనంతరం పాఠశాల అభివృద్ధిలో పూర్వ విద్యార్థుల సంఘం కీలక పాత్ర పోషిస్తోందని హర్షం వ్యక్తం చేశారు. పాఠశాలలో చదువుకొని నేడు ఉన్నత స్థాయిలలో ఉన్న మేధావులు, ఉత్తమ అవార్డు గ్రహీతలు, ఉపాధ్యాయులు మరియు వ్యాపారవేత్తల గురించి సతీష్ బాబు గర్వంగా ప్రస్తావించారు. వారు ఉన్నత శిఖరాలను అధిరోహించినప్పటికీ, తమ మూలాలను మరువకుండా పాఠశాల అభివృద్ధికి అందిస్తున్న నిరంతర సహకారాన్ని ఆయన కొనియాడారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచడం మరియు మౌలిక సదుపాయాలను మెరుగుపరచడంపై సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు కార్పొరేట్ విద్యాసంస్థలతో సమానంగా పోటీ పడేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని నిర్ణయించారు. విద్యార్థుల పునాది పటిష్టంగా ఉండటం కోసం ప్రాథమిక పాఠశాల స్థాయి నుంచే ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. 1982 నుండి ఇప్పటి వరకు చదివిన ప్రతి బ్యాచ్ నుండి ఒక ప్రతినిధిని తీసుకుని, మరింత పటిష్టమైన యంత్రాంగంగా తీర్చిదిద్దాలని సతీష్ బాబు ప్రతిపాదించారు. ప్రధాన కార్యదర్శి బొబ్బ క్రాంతి కుమార్ పాఠశాలలో ఇప్పటివరకు జరిగిన సేవా కార్యక్రమాలను వివరించారు: ఆట మైదానం అభివృద్ధి మరియు ఎం పి పి ఎస్ పాఠశాలలో గ్రావెల్ వేయించడం,విద్యార్థుల నైపుణ్యాభివృద్ధికి ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు,ఎస్ ఎస్ సి విద్యార్థుల కోసం వేసవి కోచింగ్ వసతి కల్పించడం.పాఠశాలలో స్వచ్ఛమైన మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు.చేసామని తెలిపారు. కోశాధికారి బిరెడ్డి సాంబశివ 20252026 విద్యా సంవత్సరానికి చేపట్టిన అభివృద్ధి పనులు మరియు వాటికైన ఖర్చుల వివరాలను నివేదిక రూపంలో సమర్పించారు.పాఠశాల విద్యా విధానం బలోపేతం కావాలంటే పూర్వ విద్యార్థుల సంఘం కూడా అంతే పటిష్టంగా ఉండాలని, అందరూ కలిసికట్టుగా పాఠశాల ప్రగతికి కృషి చేయాలని కమిటీ సభ్యులు తీర్మానించారు. 2026 28 నూతన కార్యవర్గం. అధ్యక్షులు: శ్రీ కాట్రాగడ్డ సతీష్ ఉపాధ్యక్షులు: 1. పి. చిట్టిబాబు 2.యు. కోటి 3. ఎ. సత్య నారాయణ రెడ్డి ప్రధాన కార్యదర్శి: బి క్రాంతికుమార్ కోశాధికారి: బి. సాంబశివ సహాయ కార్యదర్శులు: 1. కె. శోభారాణి 2. కర్ర సాంబశివుడు 3. అబ్దుల్ అజీజ్ సంయుక్త కార్యదర్శి: ఎ. సమ్మిరెడ్డి వర్కింగ్ ప్రెసిడెంట్: బి. సుదర్శన్ రెడ్డి గౌరవ అధ్యక్షులు: 1. శ్రీ సుడి శ్రీనివాస్ రెడ్డి 2. శ్రీ గొల్లల నర్సిరెడ్డి ప్రచార కార్యదర్శి: ఎం. రామరాజ్ సంఘటన కార్యదర్శి: ఎ. రవీందర్ రెడ్డి సలహామండలి: 1. కలకుంట్ల లక్ష్మణ్ రావు 2. రమేష్ బండారి 3. దేవన్ రావు 4. పైళ్ళ శ్రీనివాస్ రెడ్డి 5. అమ్మాల రామ్మోహన్ రెడ్డి కార్యవర్గ సభ్యులు: 1. వినుకొండ శ్రీనివాస్ 2. రెడ్డి వాసుదేవరెడ్డి 3. సోలిపురం చంద్రారెడ్డి 4. లోక రమేష్ 5. నలుకుదురు శంకర్ 6. పడిశాల శ్రీపాల 7. గొంది రాజేష్ 8. తేజస్వని నాగుళ్ల 9. కొమరపలం సోమేశ్వరరావు 10. బొమ్మగాని శ్రీను 11. యాస విరా రెడ్డి 12. హున్యా నాయక్ 13. గొల్లియాల సామిరెడ్డి 14. బుర్ర వేణు 15. చల్లా పాండురంగ 16. సిరిపల్లి జీవన్ 17. భిక్షపతి రామావత్ 18. చింతోజు సుమన్ 19. పన్నాల శ్రీనివాస్ రెడ్డి 20. ఎస్ కె యూకుబ్ పాషా 21. ఏలేటి తిరుపతి రెడ్డి ని నియమించారు.

# ములుగు వార్త

# బాలుడి మృతి ఘటనపై అధికారుల వివరణ

## బాలుడు మృతికి కారణం

## "బాలామృతం" కాదు.

## ఇతర విషపు మిశ్రమమే కారణమన్న సీడీపీఓ.

**గోవిందరావుపేట ప్రభాతవార్త, ఏప్రిల్ 14.** గోవిందరావుపేట మండలంలో వెలుగుచూసిన బాలుడి మృతి ఘటనపై మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు స్పష్టత ఇచ్చారు."విషపు బాలామృతం తిని బాలుడి మృతి" అనే ఘటనపై ప్రాథమిక విచారణ జరిపినట్లు తెలిపారు. గోవిందరావుపేటలోని 3వ అంగన్‌వాడీ కేంద్రం సమీపంలోని పల్లె ప్రకృతి వనం వద్ద లభ్యమైన ఒక ప్లాస్టిక్ కవర్‌లో ఉన్న మిశ్రమాన్ని 5 సంవత్సరాలు 10 నెలల బాలుడు ఆటలో భాగంగా ఇంటికి తీసుకెళ్లి తిన్నట్లు వెల్లడైంది. బాలుడు తన అక్కకు కూడా ఇవ్వగా, అది చేదుగా ఉండడంతో ఆమె ఉమ్మివేసినట్లు తెలిపారు. అధికారులు అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించగా, అక్కడ బాలామృతం లబ్ధిదారులు 8 మంది ఉండగా, అందరూ ఆహారం తీసుకుని ఆరోగ్యంగా ఉన్నట్లు గుర్తించారు. రెండు ప్యాకెట్లు కేంద్రంలో మిగిలి ఉండగా, మరో ఇద్దరు లబ్ధిదారులు ఇంకా తీసుకోలేదని తెలిపారు.సంఘటన స్థలాన్ని పరిశీలించి, కుటుంబ సభ్యులతో మాట్లాడిన అధికారులు, బాలుడు తిన్నది అంగన్‌వాడీ బాలామృతం కాదని, అది ఇతర విషపదార్థాలతో కలిపిన మిశ్రమమై ఉండవచ్చని నిర్ధారించారు. అదే కారణంగా బాలుడి మృతి సంభవించినట్లు పేర్కొన్నారు.ఈ మేరకు జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు వెల్లడిస్తూ, అంగన్‌వాడీ బాలామృతం వల్ల ఎలాంటి అనర్థం జరగలేదని స్పష్టం చేశారు.

# అంబేద్కర్ ఆశయాల అమలే నిజమైన నివాళి

## జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్



**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త, ఏప్రిల్ 14:** భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పేర్కొన్నారు. అంబేద్కర్ చూపిన మార్గంలోనే దేశ భవిష్యత్ నిర్మాణం సాధ్యమని, ఆయన ఆశయాలను అమలు చేయడమే నిజమైన ఘన నివాళి అని తెలిపారు.మంగళవారం అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా ములుగు జిల్లా కేంద్రంలోని బస్టాండ్ కూడలి వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి కలెక్టర్ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బస్టాండ్ నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ అంబేద్కర్ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని, సమానత్వం, స్వాతంత్ర్యం, సౌభ్రాతృత్వం విలువలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని సూచించారు. యువత "చదువు, సమీకరించు, పోరాడు" అనే నినాదంతో ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంపత్ రావు, మున్సిపల్ చైర్‌పర్సన్ చింతనిప్పుల చంద్రకళ, వైస్ చైర్‌పర్సన్ అయేషా బేగం, ఆర్డీవో వెంకటేష్, డీఎస్పీ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**మంగపేట ఏప్రిల్ 14, ప్రభాత వార్త.**

తెలంగాణ అంబేద్కర్ మంగపేట మండల కమిటీ అధ్యక్షులు యెంపెల్లి వీరాస్వామి ప్రధాన కార్యదర్శి బోడ రామచద్రం ఆధ్వర్యంలో మంగపేట అంబేద్కర్ విగ్రహం దగ్గర భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డా.బి. ఆర్. అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మంగపేట ఎస్ ఐ సూరి, ఎస్ ఐ శ్రీకాంత్ హాజరై అంబేద్కర్ విగ్రహానికి గజమాల వేసి అనంతరం కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. అనంతరం సమావేశం లో ఎస్ ఐ. టీవీఆర్ సూరి జయంతి ఉద్దేశించి మాట్లాడుతూ అనివర్గాల ప్రజలు కూడా అంబేద్కర్ జయంతి, వర్ధంతి కార్యక్రమాలు ఘనంగా జరుపు కోవాలని, అంబేద్కర్ మార్గంలో ప్రయానిస్తూ యువత ఉన్నత చదువులు చదువుకోవాలని, ర్యాంకులే ప్రధానం కాదు జీవితం కొన సాగించాలని, చెడు వ్యాసనాలకు, మత్తు పద్ధరతాలకు బానిస కాకూడదని, ఉన్నత చదువులు చదువుకొని, చట్టాలు తెలుసుకొని న్యాయంగా ధర్మంగా, ఉన్నంతంగా జీవించాలని మంచి సందేశం ఇచ్చారు ఈ కార్యక్రమంలో ఆర్ ఐ. ఏసుపాదం, ఎంఇఓ. మేనకా అంబేద్కర్ సంఘం మండల వ్యవస్థాపకులు పగిడిపల్లి వెంకటేశ్వర్లు, యెంపెల్లి సమ్మయ్య, గంగెర్ల రాజారత్నం, పళ్లికొండ యాదగిరి, మంగపేట అంబేద్కర్ విగ్రహం ధాత చెట్టుపెల్లి వెంకటేశ్వర్లు, భద్రాచలం టెంపుల్ బోర్డు డైరెక్టర్ పూజారి సురేంధర్ బాబు, కాంగ్రెస్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జయరాం రెడ్డి, జిల్లా అధికార



ప్రతినిధి అయ్యోరి యానయ్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ తోట రమేష్, మలూరు హేమా చాలా చైర్మన్ ఎర్రం గాని సురేష్, తెలంగాణ అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షులు ఎడ్ల నరేష్, డివిజన్ అధ్యక్షులు బసరికాని హరికృష్ణ, ఎస్ సీ ఎస్ టీ, అట్రసిటీ మెంబెర్ మురుకుట్ల నరేందర్, సోషల్ మీడియా ములుగు జిల్లా ఇంచార్జ్ కర్రి నాగేంద్ర బాబు, మైనారిటీ నాయకులు హి దయాతుళ్ళ, సీనియర్ నాయకులు కొమరగిరి కేశవరావు, చాదా మల్లయ్య, శానం సతీష్, మాల మహానాడు మండల అధ్యక్షులు మైప లాలయ్య, మహిళా నాయకురాలు కాట సుగుణ, మండల అంబేద్కర్ సంఘం మండల నాయకులు, దాసరి ఎల్లన్న, బోడ బొర్రయ్య కప్ప ముకుందాం, బూర్గుల సతీష్,.ఎల్ పి రవి, గాజర్ల రాజు, బసరికాని నాగార్జున, మెడిపెల్లి శేషి, కమలాపురం గ్రామం అధ్యక్షులు దాసరి బుజ్జి, తిమ్మంపేట గ్రామ అధ్యక్షులు దుర్గం శివప్రసాద్, జిల్లా, మండల, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

# పసర చౌరస్తాలో ఘనంగా 135వ అంబేద్కర్ జయంతి వేడుకలు

**గోవిందరావుపేట ప్రభాతవార్త**



మంగళవారం నాడు పసర చౌరస్తాలో 163 వ జాతీయ రహదారి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు స్థానిక ఎస్సై తాజుద్దీన్, సర్పంచ్ భూక్య సుమలత,ఎనమద్దినేని శ్రీనివాస్, రేపాక కృష్ణ, ఎం మార్ పిఎస్, ఎంఎస్పీ జిల్లా అధ్యక్షుడు మడిపెల్లి శ్యాం మాదిగ, నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా దళిత రత్న అవార్డు గ్రహీత జాతీయ నాయకుడు ఇరుగు పైడి మాదిగ మాట్లాడుతూ, అంటరానితనం నిర్మూలనకు, అణగారిన వర్గాల హక్కుల కోసం, భారతదేశ ఔన్నత్యాన్ని, ప్రజాస్వామ్య స్ఫూర్తిని ప్రపంచ వ్యాప్తం చేసిన మహోన్నత కీర్తి శిఖరం డా. బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. నేటి తరానికి ఆ మహనీయుని సేవలు స్ఫూర్తిదాయకమని అన్నారు. భారత రాజ్యాంగ రూపశిల్పి, భారతరత్న, భారతీయ సమాజానికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సూచించిన మార్గం ఎప్పటికీ ఆదర్శనీయమని పేర్కొన్నారు. భారతదేశం గొప్ప ప్రజాస్వామ్య, గణతంత్ర, లౌకిక రాజ్యంగా వర్ధిల్లడం వెనుక అంబేద్కర్ కృషి ఉందని, ఆ మహనీయుని సేవలు స్మరిస్తూ ఘననివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాలడుగు వెంకటకృష్ణ, ఐఎన్టిసి జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బుర్ర సురేందర్ గౌడ్, కర్ర సాంబశివరెడ్డి,బొమ్మగాని శ్రీనివాస్ గౌడ్, మాటేటి నాగేశ్వరావు, కొయ్యడ సాంబయ్య, వంగ శ్రీను, బలరాం, తోకల రాంబాబు, మదర్ జిలానీ, పత్రి కిరణ్, రామయ్య పసుల భద్రయ్య, పత్రి మధు, చంచు యాకూబ్, తోకల సుదర్శన్, పత్రి కిరణ్ గాజుల నారాయణ,దార నిరంజన్, గద్దం నరసయ్య, గణపతి, కొండి రమేష్ ,మహేష్ రాజేష్ ,తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ ప్రథమ సంవత్సరం ఫలితాలలో మెరిసిన కిరణ్మయి

**కిరణ్మయిని సన్మానించి రూ.5,000 నగదు పారితోషికం అందజేత.**

**.సర్కిల్ ఇన్స్పెక్టర్ దయాకర్. .సబ్ ఇన్స్పెక్టర్ తాజుద్దీన్..**

**గోవిందరావుపేట ప్రభాతవార్త.** ఇంటర్ ప్రథమ సంవత్సరం పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి అగ్రస్థానంలో నిలిచిన కిరణ్మయిని పసర పోలీస్ స్టేషన్ అధికారులు ఘనంగా సన్మానించారు. కిరణ్మయి పసర పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న హోమ్ గార్డ్ సనప నాగేశ్వరరావు కుమార్తె కావడం విశేషం.ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ దయాకర్, సబ్ ఇన్స్పెక్టర్ తాజు ద్దీన్లు కిరణ్మయికి శాలువా కప్పి సత్కరించి, రూ.5,000 నగదు పారి తోషికం అందజేశారు. ఆమె సాధించిన విజయాన్ని ప్రశంసిస్తూ అభి నందనలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కిరణ్మయి విద్యలో మరింత రాణించి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు.తల్లిదండ్రులకు మంచి పేరు తెచ్చుకుని సమాజంలో అందరి మన్ననలు పొందాలని సూచించారు.కష్టపడి చదివితే ఏ పరిస్థితుల్లోనైనా విజయం సాధించవచ్చని, కిరణ్మయి ఇతర విద్యార్థులకు,ఆదర్శంగా నిలిచిందని కొనియాడారు. స్థానికులు కూడా ఆమె విజయంపై హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అగ్నిమాపక వారోత్సవాల వాల్ పోస్టర్ ఆవిష్కరించిన ఏ ఎస్పి

**ప్రభాతవార్త ఏటూరునాగారం ఏప్రిల్ 14:**

అగ్నిపాపక వారోత్సవాల వాల్ పోస్టర్ ను స్థానిక ఏ ఎస్పీ మనన్ బట్ మంగళవారం ఆవిష్కరించారు .రాష్ట్రవ్యాప్తంగా 14 నుండి 20 వరకు అగ్నిమాపక వారోత్సవాలను నిర్వహిస్తున్నారు ఈ క్రమంలో ముందుగా అగ్నిమాపక కార్యాలయంలో అగ్ని ప్రమాదాల్లో అమరులైన వారికి సిబ్బంది కి నివాళులర్పించారు .అనంతరం స్థానిక పోలీస్ స్టేషన్లో ఏఎస్పీ ఆధ్వర్యంలో వాల్ పోస్టర్ ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై మహేష్ తో పాటు అగ్నిమాపక అధికారి శ్రీనివాస్ ,రవి ,ఎల్ ఎఫ్ శ్రీకాంత్ అనిల్ భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**ఆత్మకూరు, ప్రభాతవార్త ఏప్రిల్ 14:**

అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆత్మకూరు మండలం నీరుకుళ్ళ గ్రామంలో అంబేద్కర్ జయంతి కమిటీ అధ్యక్షుడు నీలం రాజు అర్షం మధుకర్ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తడకని రజ శ్రీనివాస్, ఉప సర్పంచ్ ప్రేమ్‌చంద్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాదిగ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు అర్షం స్వామి మాదిగ, సీనియర్ జర్నలిస్ట్ అర్షం రాజ్ కుమార్, సామాజిక నాయకులు మేడ ప్రవీణ్, జనార్ధన్, రాజేంద్రప్రసాద్, మాజీ సర్పంచ్ ఉడుత మహేందర్ మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలు సమాజ అభివృద్ధికి మార్గదర్శకాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ నాయకులు పొనగోటి సత్యనారాయణ, అర్షం కుమారస్వామి, కొంగర ప్రశాంత, గ్రామపంచాయతీ వార్డ్ సభ్యులు కావాటి కల్పన, రాజకుమార్, రాకేష్, ఉడుత నాగలక్ష్మి, రాజేందర్, అర్షం రాజుకర్ పాల్గొన్నారు. అలాగే అంబేద్కర్ జయంతి కమిటీ సభ్యులు నాగరాజు, వంగిటి ప్రభాకర్, ఆరిశం సుధాకర్, శ్రీనివాస్, అర్షం చిరంజీవి, కోడెపాక రాజు, కోడెపాక కుమార్, నదునూరు రఘు, అర్షం రాజేందర్, పసుల దామోదర్, శ్రీనివాస్ తదితరులు హాజరయ్యారు.

## ఏటూరునాగారం వార్త

# అంబేద్కర్ ఆశయాల అమలే నిజమైన ఘన నివాళి

**తహసిల్దార్ గిరిబాబు**



**వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త ::** అంబేద్కర్ ఆశయాలు అమలు చేయడమే ఆయనకు నిజమైన ఘన నివాళి అని వెంకటాపూర్ తహసిల్దార్ గిరిబాబు అన్నారు. మంగళవారం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 జయంతి సందర్భంగా తహసిల్దార్ కార్యాలయంలో అంబేద్కర్ ఫోటోకు పూలదండ వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గిరిబాబు మాట్లాడుతూ...భారత రాజ్యాంగ నిర్మాణానికి అంబేద్కర్ చేసిన ఘన కీర్తి మరువలేనిదని, సామాజిక న్యాయం కోసం చేసిన కృషి చిరస్మరియమైనదని కొనియాడారు. చదువు, సమీకరించు, పోరాడు, అనే నినాదంతో అంబేద్కర్ యువతను జ్ఞానాన్ని పెంపొందించే వారిని తెలిపారు. అలాగే అంబేద్కర్ జయంతి వేడుకలు మండల వ్యాప్తంగా ఘనంగా జరిగాయి.మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలతోపాటు యువజన సంఘాలు, మహిళా సంఘాలు, వివిధ గ్రామాల పంచాయతీ కార్యా లయాలలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌కు ఘనంగా నివాళులు అర్పించారు.అంబేద్కర్ ఆశయాల సాధన కోసం పాటుపడాలని వక్తలు కోరారు.

# మంత్రి సీతక్కపై తప్పుడు ఆరోపణలు చేయడం సరికాదు

**మల్లంపల్లి ఉప సర్పంచ్ అంకం సురేష్.**



**మల్లంపల్లి, ప్రభాతవార్త:** అంగన్వాడి మొబైల్ కొనుగోలు విషయంలో మంత్రి సీతక్క పై తప్పుడు ఆరోపణలు చేయడం సరికాదని మల్లంపల్లి ఉప సర్పంచ్ అంకం సురేష్ ముదిరాజ్ అన్నారు. ఈ మేరకు మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఆధారాలు లేకుండా ఆరోపణలు చేయడం రాజకీయ దిగజారుడుతనానికి నిదర్శనమని మండిపడ్డారు.మంత్రి సీతక్క నిజాయితీకి మారుపేరని, ప్రజల కోసం అంకితభావంతో పనిచేసే నాయకురాలని కొనియాడారు. అలాంటి ప్రజా నాయకురాలిపై తప్పుడు ఆరోపణలు చేయడం మంచిది కాదన్నారు.సీతక్కపై అనవసర విమర్శలు చేస్తే సహించేది లేదన్నారు.రాజకీయ ప్రయోజనాల కోసం అసత్య ప్రచారం మానుకోవాలని బీఆర్ఎస్ నాయకులకు సూచించారు.

# పశువులకు గాలికుంటు టీకాల కార్యక్రమం

**భీమదేవరపల్లి: ఏప్రిల్ 14**



**(ప్రభాత వార్త)** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం లోని ముస్తఫాపూర్ గ్రామంలో పశువుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని గాలికుంటు వ్యాధి నివారణ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ గద్దం సుజాత రఘుపతి రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు . అనంతరం గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ టీకాలు వేయడం వల్ల పశువుల గాలికుంటు వ్యాధి నుంచి పశువులను రక్షించుకోవచ్చని టీకాలు తప్పనిసరిగా వేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మాలతి , ఎల్ ఎస్ ఏ రవళి, వార్డు సభ్యులు మాడుగుల శ్రీనివాస్, సొసైటీ డైరెక్టర్ బొల్లపల్లి వీరారెడ్డి, గొర్రె జాన్, రైతులు, పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆలోచనలు ప్రతి ఒక్కరికి మార్గదర్శకాలు

## కాశిబుగ్గ సెంటర్ లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసిన సిరిసిల్ల రాజయ్య,బస్వరాజు సారయ్య, కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్ సిటి ఏప్రిల్14 ప్రభాతవార్త

డా. బాబా సాహెబ్ అంబేద్కర్ ఆలోచనలు ప్రతి ఒక్కరికి మార్గదర్శకాలు అని సిరిసిల్ల రాజయ్య అన్నారు.అంబేద్కర్ 135వ జయంతి పురస్కరించుకొని మంగళవారం వరంగల్ కాశిబుగ్గలో నిర్వహించిన జయంతి కార్యక్రమంలో డా. అంబేద్కర్ విగ్రహానికి రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య,



ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య,జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదలు పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా చేపట్టిన 99 రోజుల కార్యాచరణలోని "అరైవ్ అలైవ్" కార్యక్రమంలో ఎమ్మెల్సీ,కలెక్టర్ పాల్గొని రోడ్డు భద్రతపై అవగాహన కల్పించే ప్రతిజ్ఞ చేయించారు.అనంతరం కాకతీయ మెడికల్ కళాశాల ఎన్ఆర్ఐ హాల్లో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు,జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తదితరులు పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డా. అంబేద్కర్ ఆలోచనలు,రాజ్యాంగ పరిరక్షణకు చేసిన సేవలు ప్రతి ఒక్కరికీ మార్గదర్శకమని పేర్కొన్నారు.నేటి యువత అంబేద్కర్ జీవిత చరిత్ర ను తెలుసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమాల్లో అదనపు కలెక్టర్లు వై.వి. గణేష్,సంధ్యారాణి,జెడ్పీ సీఈఓ రామ్ రెడ్డి,జిల్లా అధికారులు,సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వర్ధన్నపేటలో ఘనంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు

### అంబేద్కర్ ఆశయ సాధనే మనందరి లక్ష్యం

### ఎమ్మెల్యే కే.ఆర్. నాగరాజు

వర్ధన్నపేట/ఏప్రిల్ 14 ప్రభాత వార్త



భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను వర్ధన్నపేట పట్టణ కేంద్రంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక అంబేద్కర్ విగ్రహానికి వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ కే.ఆర్. నాగరాజు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ సామాజిక న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం , సౌభ్రాతృత్వం అనే పునాదులపై అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని నిర్మించారని కొనియాడారు. అంబేద్కర్ సందేశం నేటికీ అత్యంత ప్రశస్తమైనదని, విద్య ద్వారానే సమాజంలో గొప్ప మార్పు సాధ్యమవుతుందని ఆయన తెలిపారు. సమాజంలో ఇంకా వేళ్ళూనుకుని ఉన్న అసమానతలను తొలగించడం ప్రతి పౌరుడి బాధ్యత అని, అందరూ సమానత్వ సమాజ నిర్మాణం కోసం కృషి చేయడమే అంబేద్కర్ కు ఇచ్చే నిజమైన నివాళి అని ఆయన అన్నారు. వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మహమ్మద్ ఆయుబ్, మున్సిపల్ ఛైర్మన్ పాలకుర్తి సారంగపాణి, వైస్ చైర్మన్ శిభారాణి రాజేందర్ , మార్కెట్ ఛైర్మన్ నరుకుడు వెంకటయ్య , వర్ధన్నపేట కమిషనర్ సుధీర్ , తహసీల్దార్ విజయ సాగర్,ఎంపీడీఓ వెంకటరమణ, కౌన్సిలర్స్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బిడి రాజిరెడ్డి, దళిత రత్న తుల్లా రవి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు సురేష్, మండలపార్టీ అధ్యక్షుడు ఎద్దు సత్యం , మరుపట్ల అరుణ సాయి , వివిధ గ్రామాల సర్పంచులు, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు పత్రి భాను ప్రసాద్, అంబేద్కర్ సంఘం నాయకులు, సామాజిక కార్యకర్తలు, యువతీ యువకులు, మహిళలు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలు యువతకు స్ఫూర్తిదాయకం

### మూవ్ మెంట్ 21 జిల్లా ఇన్చార్జి మైదం సంజీవ

### శంభునిపేట జంక్షన్ లో 135 వ జయంతి వేడుకలు

వరంగల్ సిటి ఏప్రిల్14 ప్రభాతవార్త




డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయాలు యువతకు స్ఫూర్తిదాయకం అని మూవ్మెంట్ 21 జిల్లా ఇన్చార్జి మైదం సంజీవ అన్నారు.విద్య,క్రమశిక్షణ, ఐక్యత,సామాజిక, సమానత్వం తో ఏదైనా సాధించవచ్చు అని నిరుపించిన అంబేద్కర్ జీవితమే నిదర్శనం అన్నారు.అందుకే యువత అంబేద్కర్ జీవితాన్ని అనుసరించాలని మైదం సంజీవ సూచించారు.ఈ సందర్భంగా అంబేద్కర్ జయంతి ని పురస్కరించుకుని మంగళవారం శంభునిపేట జంక్షన్ లో మైదం సంజీవ ఆద్వర్యం లో అంబేద్కర్ 135వ జయంతి ని ఘనంగా నిర్వహించారు. ఈ జయంతి కార్యక్రమాన్ని సింగారపు పుల్లయ్య అద్యక్షత నిర్వహించారు. ఈ సందర్భంగా డా. ఆంధ్ర ఈశ్వర్,ఐతం నగేష్ తో కలిసి మైదం సంజీవ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూల మాల వేసి కార్యక్రమం ప్రారంభించారు.అనంతరం మూమెంట్ 21 వరంగల్ జిల్లా ఇంచార్జి మైదం సంజీవ మాట్లాడుతూ స్వాతంత్రము వచ్చి 74 సంవత్సరాలు అవుతున్న ఇంకా నూటికి 907 ప్రజలు నాణ్యమైన విద్య,వైద్యం, ఉపాది,సామాజిక న్యాయం పొందలేకపోతున్నారని అన్నారు.ఇందుకు కారణం భరత ఉపఖండం నేటికి కులాలు, మతాలు,వివిధ రకాల వివక్షలతో ఐక్యం కాకపోవడమే ప్రధాన అన్నారు.అందుకు ముందస్తుగా ప్రజలంతా సహోదరులుగా సమానత్వం తో మెలిగిన నాడే భారత దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధ్యమని తెలిపారు. అందుకు అంబేద్కర్ మార్గామే శరణ్యం మని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మూవ్ మెంట్21 కమిటీ సభ్యులు పి హరిప్రసాద్,ఎండి సలీం, కలకోట్ల యాకబ్,రామగిరి వెంకటేశ్వర్లు,నాపెల్లి రాజేష్,మానుపాటి సాంబమూర్తి, రవి,చాంద్ పాష, శ్రీనివాస్ సింగారపు సంపత్ తదితరులు పాల్గన్నారు.

## రోడ్డు భద్రతపై అరైవ్ అలైవ్" సందేశం

గీసుగొండ, ఏప్రిల్ 14 ప్రభాతవార్త.

గీసుగొండ కేంద్రంలో "అరైవ్ అలైవ్" క్యాంపెయిన్లో భాగంగా రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. "ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, సర్పంచులు, ఎంపీటీసీలు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, విద్యార్థులు, ఆటో డ్రైవర్లు, యువజన నాయకులు, పోలీస్ సిబ్బంది పెద్ద



సంఖ్యలో పాల్గొన్నారు. రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాల్సిన అవసరాన్ని అధికారులు వివరించారు. ముఖ్యంగా హెల్మెట్ వినియోగం, సీట్ బెల్ట్ వినియోగం, వేగ నియంత్రణ వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పాల్గొన్న అందరితో ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలనే ప్రతిజ్ఞ చేయించబడింది. కార్యక్రమంలో గీసుగొండ ఎస్హెచ్ఓ పాల్గొని ప్రజలకు రోడ్డు భద్రతపై కీలక సూచనలు అందించారు. "రోడ్డు భద్రతే జీవిత భద్రత" అనే సందేశంతో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

**వరంగల్ వార్త**

## అంబేద్కర్ ఆశయాలే గ్రామాభివృద్ధికి పునాది

### గీసుగొండలో సామాజిక ఐక్యత సందేశం

### 135వ జయంతి వేడుకలు ఘనంగా

### వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్ఫూర్తిదాయక కార్యక్రమం

గీసుగొండ, ఏప్రిల్ 14 ప్రభాతవార్త.



భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా గీసుగొండ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలు సామాజిక ఐక్యతకు ప్రతీకగా నిలిచాయి. సమానత్వం, న్యాయం, హక్కుల సాధన అనే అంబేద్కర్ ఆశయాలను స్మరించుకుంటూ జరిగిన ఈ కార్యక్రమం భావోద్వేగపూరిత వాతావరణంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ, అంబేద్కర్ కేవలం భారత రాజ్యాంగ నిర్మాత మాత్రమే కాకుండా సమాజాన్ని సమానత్వం వైపు నడిపించిన మహానాయకుడని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను మాటల్లో కాదు, ఆచరణలో జీవించడమే నిజమైన నివాళి అని ఆయన పిలుపునిచ్చారు. ప్రతి పౌరుడు సమానత్వ భావనతో ముందుకు సాగితేనే అంబేద్కర్ కలల సమాజం సాధ్యమవుతుందని ఆయన స్పష్టం చేశారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న గ్రామ సర్పంచ్ వీరగోని రాజకుమార్ మాట్లాడుతూ, అంబేద్కర్ ఆశయాలు కేవలం పుస్తకాలకే పరిమితం కాకుండా గ్రామస్థాయిలో పూర్తిగా అమలుకావాల్సిన అవసరం ఉందని తెలిపారు. గ్రామ పాలనాధికారిగా తాను అంబేద్కర్ చూపిన మార్గంలో పారదర్శకత, సమానత్వం, ప్రజా హక్కుల పరిరక్షణకు కట్టుబడి పనిచేస్తానని ఆయన హామీ ఇచ్చారు. యువత విద్య, చైతన్యం, హక్కుల సాధనలో ముందుండాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు రామకుమార స్వామి, ప్రధాన కార్యదర్శి వీరగోని శ్యామ్ గౌడ్, కోశాధికారి పసుల శివనారాయణ, వైస్ ప్రెసిడెంట్ వీరగోని దేవేందర్ గౌడ్, పాకనాటి మధు, సెక్రటరీ పసుల సంపత్, తాటి రాజు, చీఫ్ అడ్వైజర్స్ కోల కుమారస్వామి, పొగాకు కుమారస్వామి, చాడ సంజీవరెడ్డి, అడ్వైజర్స్ కోట ప్రమోద్, కోల ప్రదీప్ గౌడ్, కర్నకంటి సత్యనారాయణ, షటిల్ కన్వీనర్స్ ఇనుముల ప్రభాకర్, యాదగిరి గిరిధర్, యోగ కన్వీనర్ ముల్క సత్యనారాయణ, అడప సాంబ శివరావు, అభినవ్, ఈసీ మెంబర్స్ అయిత నరసయ్య, కర్నకంటి బ్రహ్మచారి, పోలీస్ బాబురావు, గోపి, కందికొండ సాంబయ్య తదితరులు పాల్గొన్నారు. వాకర్స్ అసోసియేషన్ సభ్యులు భారీ సంఖ్యలో హాజరు కావడంతో కార్యక్రమం ఒక శక్తివంతమైన సామాజిక ఐక్య వేదికగా నిలిచింది.

## గీసుగొండలో ఘనంగా అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు

గీసుగొండ, ఏప్రిల్ 14 ప్రభాతవార్త.



గీసుగొండ గ్రామ పంచాయతీ కార్యాలయంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ వీరగోని రాజ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కోట ప్రమోద్, పంచాయతీ కార్యదర్శి పోలు రాజేంద్రప్రసాద్, మాజీ సర్పంచులు కోలకుమారస్వామి, మేకల యాకబ్, దౌడు బాబు, మాజీ సొసైటీ డైరెక్టర్ దౌడు సునీల్, వార్డు మెంబర్లు పసుల యుగంధర్, పాకనాటి మధు, బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు పసుల రాజేందర్, మాజీ వార్డు మెంబర్ దౌడు రాజేష్, రామ కుమారస్వామి, పసుల శివ నారాయణ, టైగర్ రాజు, చలపర్తి వరుణ్, కంకణాల మల్లేశం, అంగన్వాడీ టీచర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. గ్రామస్థాయి ప్రజా ప్రతినిధులు, అధికారులు, స్థానిక నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై అంబేద్కర్ ఆశయాలకు కట్టుబడి పనిచేస్తామని సంకల్పం వ్యక్తం చేశారు.

# ప్రతీ ఒక్కరూ అంబేద్కర్ చూపినమార్గంలో నడవాలి

**- జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా**





ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : ప్రతీ ఒక్కరూ అంబేద్కర్ చూపిన మార్గంలో నడిచి సమానత్వ సమాజ నిర్మాణానికి కృషిచేయాలని జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా పిలుపునిచ్చారు. మంగళవారం భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డా.బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకల సందర్భంగా షెడ్యూల్ కులముల అభివృద్ధిశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా జిల్లాకేంద్రంలోని బస్టాండ్ చౌరస్తావద్ద గల ఆయన విగ్రహానికి మునిసిపల్ ఛైర్పర్సన్ కడకంచి బాలమణి, డీసీపీ రాజమహేంద్ర నాయక్, అదనపు కలెక్టర్ బెన్షాలోమ్ లతో కలిసి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా పూలమాలవేసి ఘనంగా నివాళులు సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లాకలెక్టర్ మాట్లాడుతూ డా.బి.ఆర్. అంబేద్కర్ సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి అహర్నిశలు కృషిచేశారని తెలిపారు. ప్రతీఒక్కరూ అంబేద్కర్ చూపినమార్గంలో నడిచి సమానత్వ సమాజ నిర్మాణానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. విద్య, సామాజిక చైతన్యం ద్వారామాత్రమే సమాజంలో మార్పుసాధ్యమని స్పష్టంచేశారు. అనంతరం ఏసిపి పండరి చేతన్ నితిన్, ఆర్డీఓ గోపీరాం, ఎస్సీ సంక్షేమశాఖ అధికారి విక్రమ్, ఇతర అధికారులు, షెడ్యూల్ కులముల సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులు, సభ్యులు, ఎస్సీ సంక్షేమశాఖ సిబ్బంది తదితరులు డా.బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి అంజలిఘటించి, నివాళులర్పించారు.

# కుర్చపల్లి గ్రామానికి గోదావరి జలాలు తీసుకవస్తా: కడియం



రఘునాథపల్లి, ఏప్రిల్ 14 ప్రభాతవార్త : ప్రజలు నమ్మి తనకు ఓటువేసి అవకాశమిచ్చారని, వారి నమ్మకాన్ని నిలబెట్టుకునే విధంగానే నా పనితీరు ఉంటుందని, నా ఆలోచన అంతాకూడా నియోజకవర్గం అభివృద్ధిపైనే ఉంటుందని నియోజకవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరి స్పష్టంచేశారు. మండలంలోని కుర్చపల్లి గ్రామంలో పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించడంతో పాటు 25లక్షలతో నిర్మించిన సిసి రోడ్డును ప్రారంభించారు. అలాగే డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకొని నూతనంగా ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కుర్చపల్లి గ్రామానికి మొదటిసారి ఎమ్మెల్యే అయ్యానని అన్నారు. పెద్ద గ్రామమైన కుర్చపల్లి అనుకున్న స్థాయిలో అభివృద్ధి కాలేదని తెలిపారు. ఎమ్మెల్యేగా ఎన్నికైన రెండు ఏళ్లలో ఒక్క కుర్చపల్లి గ్రామానికే ఈ రెండు సంవత్సరాల కాలంలో మొత్తం 4కోట్ల 10లక్షల అభివృద్ధి నిధులు మంజూరు చేశానని వివరించారు. కుర్చపల్లి గ్రామానికి నీటి పారుదల శాఖ అధికారులతో మాట్లాడి గోదావరి జలాలు తీసుకువచ్చే ప్రయత్నం చేస్తానని తెలిపారు. అలాగే అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయడం గొప్పకాదని ఆయన చూపిన మార్గంలో పయనిస్తూ ఆయన ఆశయ సాధనకు కృషి చేసినప్పుడే నిజమైన నివాళి అర్పించినట్లని సూచించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్, స్థానిక సర్పంచ్ బైరానిరాజు, వ్యవసాయ, గృహ నిర్మాణశాఖ అధికారులు, మండల ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు కమిటీ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# జనగామ వార్త



## కలెక్టర్ పనితీరుపై ఎమ్మెల్యే పల్లా తీవ్ర విమర్శలు



జనగామ, ఏప్రిల్ 14 ప్రభాతవార్త : అంబేద్కర్ జయంతి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి జిల్లాకలెక్టర్ హాజరుకాకపోవడంపై జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అసహనం వ్యక్తంచేశారు. ప్రజా కార్యక్రమాలకు అధికారులు ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. జిల్లాలో పరిపాలన ఒకే అధికారిపై కేంద్రీకృతమవుతోందని, కలెక్టర్ వారే అడిషనల్ కలెక్టర్, జిల్లావిద్యాశాఖ అధికారి, డీఆర్వో, డీపీఓ తోపాటు అన్నీ కలెక్టర్‌గారే అన్నట్లుగా పరిస్థితి ఉందని, కొన్నిరోజుల తర్వాత డీసీపీ పదవి కూడా వారిదే అవుతుందేమో" అంటూ వ్యాఖ్యానించారు. కలెక్టర్లు వస్తూ ఉంటారు.. పోతూ ఉంటారు.. కానీ ప్రజలకు సరైన పాలన అందించడం ముఖ్యమని" స్పష్టం చేశారు. కలెక్టరేట్ ఎదుట ఉన్న క్యాంటీన్ తొలగింపు అంశాన్ని ప్రస్తావిస్తూ ప్రజలకు ఉపయోగపడే సౌకర్యాలను తొలగించడం సరికాదన్నారు. కలెక్టరేట్ ఎదుట ఉన్న సమస్యలపై స్పందిస్తూ, బాధితులకు న్యాయంచేసే దిశగా అధికారులు చర్యలుతీసుకోవాలని కోరారు. ముఖ్యంగా పోలీసు అధికారులు చట్టపరంగా వ్యవహరించి ప్రజలకు న్యాయంచేయాలని తెలిపారు. ప్రతిఅధికారి రాజ్యాంగబద్ధంగా పనిచేయాలని, రాజ్యాంగానికి వ్యతిరేకంగా ఎవరూ వ్యవహరించకూడదని సూచించారు. అధికారులు రాజ్యాంగానికి కట్టుబడి ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి కోరారు.

## రోడ్డు గుంతల సమస్యకు పరిష్కారం



జనగామ టౌన్, ఏప్రిల్ 14 ప్రభాతవార్త : జనగామ-బచ్చన్నపేట ప్రధాన రోడ్డులో చంపక్‌హిల్స్ సమీపంలోని ఎంసీహెచ్ ఆసుపత్రి టర్నింగ్ వద్ద రోడ్డుపై ఏర్పడిన గుంతల కారణంగా ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను గుర్తించిన పోలీసులు తక్షణ చర్యలు చేపట్టారు. ప్రజాపాలన - ప్రగతి పాలన కార్యక్రమం అరైవ్ అలైవ్ కార్యక్రమం భాగంగా, కాంట్రాక్టర్ రాజి రెడ్డి సహకారంతో గుంతలను బిటుమెన్‌తో ప్యాచ్ చేసి రోడ్డును మరమ్మత్తు చేశారు. దీంతో ఆ మార్గంలో ప్రయాణించే వారికి ఉపశమనం కలిగింది. అధికారులు స్వయంగా పర్యవేక్షణ చేసి పనులు వేగంగా పూర్తి చేయించగా, రోడ్డు మరమ్మత్తులతో ప్రజలకు, వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యవంతమైన ప్రయాణం అందుబాటులోకి వచ్చినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనగామ డీసీపీ రాజ మహేందర్‌నాయక్, ఏసీపీ పాండరే చేతన్ నితిన్, సీఐ సత్యనారాయణ రెడ్డి, ఎస్ఐలు భరత్, రధీష్, చెన్నకేశవులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతీ ఒక్కరూ రోడ్డుభద్రత నియమాలు పాటించాలి



బచ్చన్నపేట, ఏప్రిల్ 14 ప్రభాతవార్త : వాహనాలు నడిపేటప్పుడు డ్రైవర్లు రోడ్డు భద్రత నియమాలను తూచ తప్పకుండా పాటించాలని సిఐ అబ్బయ్య అన్నారు. బచ్చన్నపేట మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తాలో సర్పంచ్ ఆల్వాల నర్సింగరావు ఆధ్వర్యంలో జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాలను మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూరోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించారు. సెల్‌ఫోన్ డ్రైవింగ్, డ్రంకెన్ డ్రైవ్ చేయవద్దని, నిర్దేశించిన వేగాన్ని మించకుండా వాహనాలు నడపాలని తెలిపారు. ట్రాఫిక్ సిగ్నల్స్ పాటిస్తూ వాహనాలు నడపాలని సూచించారు. ప్రయాణీకుల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు. ప్రమాదాల నివారణకు ప్రతి డ్రైవరు కృషి చేయాలని తెలిపారు. సరైనా జాగ్రత్తలు పాటిస్తూ ప్రయాణీకులను సురక్షితంగా వారి గమ్యస్థానాలకు చేర్చాలని పేర్కొన్నారు. అనంతరం నిబంధనలు పాటిస్తూ వాహనాలు నడుపుతామని వాహనదారులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బైరె రజిత, వార్డు సభ్యులు ,గ్రామస్థులు నాయకులు పాల్గొన్నారు.

## సబ్బండవర్గాల ప్రజల హక్కులు పంచిన స్వాప్నికుడు అంబేద్కర్

దేవరుప్పుల, ఏప్రిల్ 14 ప్రభాతవార్త :



సబ్బండవర్గాల ప్రజలకు హక్కులు పంచిన సమసమాజ స్వాప్నికుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని పిసిసి ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి కొనియాడారు. మంగళవారం అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని దేవరుప్పుల చౌరస్తావద్ద జరిగిన వేడుకలకు ఆమె ముఖ్యఅతిథిగా హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఝాన్సీరెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను ఆచరణలో పెట్టడం ద్వారానే సమాజంలో నిజమైన మార్పు సాధ్యమవుతుందన్నారు. ముఖ్యంగా యువత విద్య, చైతన్యంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరామ్, విజయ డైరీ జిల్లా అధ్యక్షులు కాసారపు ధర్మారెడ్డి, మండలనాయకులు తోటకూరి పాండుకృష్ణ, ఎస్సీ, ఎస్టి, బిసి, మైనారిటీసెల్ మండల అధ్యక్షులు భూక్యాసజ్జన్, ఇనుముల నాగరాజు, కాడబోయిన గణేష్, మైనార్టీ సెల్ నాయకులు మహ్మద్ గులాం రసూల్, మండల యూత్ అధ్యక్షుడు పులిగిల్ల వెంకన్న, ఎన్ఎస్‌యుఐ మండల అధ్యక్షుడు కొంగరి ఉమేష్, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## నర్మెటలో అంబేద్కర్ జయంతి వేడుకలు

నర్మెట, ఏప్రిల్ 14 ప్రభాతవార్త :



డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని మంగళవారం అంబేద్కర్ కమిటీ అధ్యక్షులు గద్దం శ్రీకాంత్ ఉపాధ్యక్షులు గద్దం మల్లేష్ కొలపాక రజనీకాంత్ కోశాధికారి మారపక రవి, ప్రధాన కార్యదర్శి ఏనుగుల పవన్, ప్రచార కార్యదర్శి చెప్యాల విజయ్, ఎనుగుల వేలంగిని, ఏనుగుల ఉదయ్, బండ విజయ్, గద్దం సురేష్, పులి రాజు, గద్దం మహేష్ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు అంబేద్కర్ చేసిన కృషి గొప్పదని కొనియాడారు. కార్యక్రమంలో నర్మెట్ట సర్పంచ్ గోపగోని శ్రీధర్ గౌడ్, ఉపసర్పంచ్ కొలేపక స్వామి, వార్డు మెంబర్లు పోలేపాక యాదగిరి, పులి రేణుక, కనకయ్య, ఆగపేట సర్పంచ్, పగిడి రాజు, అజయ్, బన్నీ, చింటూ, నివాస్ శ్రావణ్ పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**నర్సంపేట, ఏప్రిల్ 14, ప్రభాతవార్త**

పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో అంబేద్కర్ జయంతి వేడుకలును ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం లక్ష్మి రామానంద్, కమిషనర్ కాటం భాస్కర్‌లు పూలమాల వేసి నివాళ్లర్పించారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్స్, మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. దళిత సంఘాల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు పెండెం రామానంద్, మున్సిపల్ చైర్మన్ పెండెం శ్రీలక్ష్మి, ఏసిపి రవీందర్‌రెడ్డి, కమీషనర్ కాట భాస్కర్, సిఐ శ్రీనివాస్‌తో పాటు కౌన్సిలర్లు పాల్గొన్నారు. అదేవిధంగా సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహించిన



కార్యక్రమంలో ఈసంపెల్లి బాబు, కోరెబోయిన కుమారస్వామి, పట్టణ కార్యదర్శి పదవ వార్డు కౌన్సిలర్ హన్మకొండ శ్రీధర్‌లు పాల్గొన్నారు. తెలంగాణ జనసమితి పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు అంబటి శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు షేక్ జావిద్, గుడిపూడి అరుణారామ్‌చందర్, బొనగాని రవీందర్, రవికుమార్, సాంబరాతి మల్లేషంలు పాల్గొన్నారు. బీసీ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు డ్యాగల శ్రీనివాస్, ఓబీసీ చైర్మన్ ఓర్సు తిరుపతి, ఆబోతు రాజుయాదవ్, జిల్లా యూత్ అధ్యక్షుడు కడారి సురేష్‌యాదవ్, శివరాత్రి స్వామి, మండల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా బిజెపి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో గోగుల రాణా ప్రతాప్‌రెడ్డి, గూడూరు సందీప్, గడ్డం అంజనేయులు, జూలూరి మనీష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా స్థానిక డిపోలో నిర్వహించిన కార్యక్రమంలో సూపరిండెంట్ ఎన్‌వి రెడ్డి, ఓరుగంటి కొమ్మాలు, కుమారస్వామి, సంపత్‌లు పాల్గొన్నారు.

**నెక్కొండలో....**

బాబాసాహెబ్ అంబేద్కర్ 135 వ జయంతి సందర్బంగా నెక్కొండ మండల కేంద్రంలో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మాజీ పంచాయతీ రాజ్ ట్రిబ్యునల్ మెంబర్ గటిక అజయ్ కుమార్, మండల అధ్యక్షులు సంగని సూరయ్య, బి ఆర్ ఎస్ నాయకులు కొమ్ము రమేష్ యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి తాటిపల్లి శివకుమార్, మాజీ ఎంపీపీ జాటోత్ రమేష్ నాయక్, మాజీ జడ్పీటీసీ సరోజ హరికిషన్ నాయక్, మాజీ మార్కెట్ చైర్మన్ గుంటుక సోమయ్య, మాజీ వైస్ ఎంపీపీ ధోనికేనా సారంగపాణి, సర్పంచ్ కట్కూరి నరేందర్ రెడ్డి, వాగ్య నాయక్, మాజీ సర్పంచ్ స్వరూప రవి, మాజీ ఉప సర్పంచ్ దేవానబోయిన విరభద్రం, కారింగుల సురేష్, ఈదునూరి వెంకన్న, బక్కికుమారస్వామి, ఈదునూరి దిలీప్, రేగుల అశోక్, ఉళ్లేరావు మోహన్, చెరుకు వేంకటాద్రి, అక్కినపెల్లి నవీన్, బొల్లపల్లి శ్రవణ్, శ్రీనివాస్, మునిగే అశోక్, ఆకులపెల్లి నరేష్ తదితరులు పాల్గొన్నారు. వీరితో పాటు స్థానిక నెక్కొండ అంబేద్కర్ విగ్రహనికి మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బక్కి అశోక్, నెక్కొండ సర్పంచ్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, మండల అధ్యక్షులు లావుడ్యా తిరుమల్, చౌహాన్ జిల్లా కార్యదర్శి కుసుమ చెన్న కేశవులు రామాలయం కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి వర్కింగ్ ప్రెసిడెంట్ ఆవుల శ్రీనివాస్ పాల్గొన్నారు

**నల్లబెల్లిలో...**



ప్రపంచ మేదావి భారత రాజ్యాంగ నిర్మాత అంటరానితనం నిర్మూళన కోసం పోరాడిన మహామహనీయుడు బాబాసాహెబ్ అంబేద్కర్ అని ప్రజాప్రతినిధులు, అధికారులు, వివిధ సంఘాలు పార్టీల నాయకులు పేర్కొన్నారు. మంగళవారం బీఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని మండలంలోని అన్ని గ్రామాలలో ఆ మహనీయుడి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆయా కూడలిలలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. మండల కేంద్రంలోని బస్టాండు కూడలిలో గల



అంబేద్కర్ సెంటర్‌లో ఆ మహానుభావుడి విగ్రహానికి పాలాభిషేకం చేయడంతో పాటు గజమాలతో అలంకరించారు. కొన్ని గ్రామాలలో అన్నదాన కార్యక్రమాలు చేపట్టగా మరికొన్ని గ్రామాలలో స్వీట్ల పంపిణి కార్యక్రమం చేపట్టి భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అన్ని గ్రామాల సర్పంచ్‌లు, మాజీ ప్రజాప్రతినిధులు, ఉపసర్పంచ్‌లు, వార్డు సభ్యులు వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు, వివిధ సంఘాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**చెన్నారావుపేటలో...**

భారత రాజ్యాంగ నిర్మాత డా.బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు మండలంలో మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ జయంతి వేడుకను పురస్కరించుకొని మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అధ్యక్షుడు సిద్దెన రమేష్ అలాగే బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో అధ్యక్షుడు బాల్నె వెంకన్నల ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి వేడుకలు నిర్వహించారు. వీటితో పాటు అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామ పంచాయతీలతో పాటు పలు చోట్ల జయంతి వేడుకలు నిర్వహించారు. అలాగే వివిధ గ్రామాల్లో అంబేద్కర్ విగ్రహాలకు పూలమాల వేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**ఖానాపురంలో...**

మండల కేంద్రంలో అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో, ఆయా పార్టీ కార్యాలయాల్లో, దళిత, బీసీ సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారుతహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రమేష్, గ్రామపంచాయతీలో సర్పంచ్ దాసరి రమేష్, అన్ని గ్రామ పంచాయతీల్లో ఆయా గ్రామాల సర్పంచ్‌ల ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళ్లర్పించారు. అనంతరం అంబేద్కర్ దేశానికి చేసిన సేవలను గుర్తుచేసుకున్నారు.

**దుగ్గొండిలో....**

భారత రాజ్యాంగ నిర్మాత డా.బిఆర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని స్థానిక తహసీల్దార్ ముస్కు సమ్మక్క అన్నారు. మండల తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం డా.బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ముందుగా చిత్రపటానికి పూలమాల వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కులమత బేదాలు లేని ఆధునిక భారతదేశ నిర్మాణం కోసం డా.బాబా సాహెబ్ అంబేద్కర్ జీవితాంతం పోరాటం చేశాడన్నారు. యువత అంబేద్కర్ మహనీయులను స్పూర్తిగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి తహసీల్దార్ ఉమారాణి, ఆర్ఐ రాంబాబు, సునిత, రాజేందర్, శ్రీనివాస్, రాజ్‌కుమార్, రమేష్ తదితరులు పాల్గొన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో డా.బిఆర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా సూపరిండెంట్ రవికుమార్ చిత్రపటానికి పూలమాల వేశారు. ఈ కార్యక్రమంలో అనిల్ సుమన్ తదితరులు పాల్గొన్నారు. కాగా మండలంలోని నాచినపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో డా. బిఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా చిత్రపటానికి స్థానిక సర్పంచ్ పెండ్యాల రాజు పూలమాల వేశారు. బడుగు బలహీన వర్గాల కోసం నిరంతరం పోరాటం చేశాడన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ నగరబోయిన కట్టయ్య, వార్డు సభ్యులు ఓరుగంటి అశోక్, అంద్రు రాధిక, గోవిందు కల్పన, పటకం సతీష్, నాయకులు నర్ర రమణారెడ్డి, బండారి రమేష్ తదితరులు పాల్గొన్నారు. మండలంలోని చలపర్తి గ్రామంలో బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. చిత్రపటానికి స్థానిక సర్పంచ్ కోటగిరి భాస్కర్ పూలమాల వేశారు. ఈ కార్యక్రమంలో జన్ను రవీందర్, జన్ను సారయ్య, బాబు, తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు. వెంకటాపురం గ్రామంలో అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక సర్పంచ్ పొగాకు శోభారాణి వెంకటేశ్వర్లు చిత్రపటానికి పూలమాల వేశారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్‌రెడ్డి, హింగోలి రాజేశ్వర్‌రావు, మండల పార్టీ అధ్యక్షుడు చుక్క రమేష్, రామారావు, బూర్గు రవీందర్ తదితరులు పాల్గొన్నారు. కాగా ఎంఆర్‌పిఎస్ నాయకులు ఆధ్వర్యంలో చిత్రపటానికి పూలమాల వేశారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ నాయకులు కొలగాని రవి, గొర్కటి రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. మండలంలోని తిమ్మంపేట గ్రామంలో డా.బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మాజీ సర్పంచ్ అక్కపెల్లి సుధాకర్ నల్లగొండ మొగిళి, నల్లబెల్లి సుధాకర్ ఎల్లస్వామి తదితరులు పాల్గొన్నారు. మండలంలోని రేబల్లె గ్రామంలో ఎంసిపిఐయు పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి మహ్మద్ రాజాసాహెబ్, కుసుంబ బాబురావు, మండల కేంద్రం గ్రామ పంచాయతీ కార్యాలయంలో డా.బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక సర్పంచ్ కామిశెట్టి ప్రశాంత్ చిత్రపటానికి పూలమాల వేశారు. ఈ కార్యక్రమంలో కక్కెర్ల ప్రమోద్, అఖిల్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.




## ఆర్టీసి నర్సంపేట డిపో ఆధ్వర్యంలో అరైవ్ అలైవ్ ర్యాలీ



**నర్సంపేట, ఏప్రిల్ 14, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ నర్సంపేట డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మి ఆధ్వర్యంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికకార్యక్రమంలో భాగంగా నర్సంపేట పట్టణ కేంద్రం వరంగల్ రోడ్డులో అరైవ్ అ లైవ్ నినాదంతో ఆర్టీసీ ఉద్యోగులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో నర్సంపేట ఏసీపీ రవీందర్ రెడ్డి, పట్టణ సిఐ శ్రీనివాస్, ఎస్ ఐ అరుణ్, విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం డిపోలో నిర్వహించిన డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జన్మదిన వేడుకలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎస్సి ఎస్టీ నర్సంపేట డిపో ఉద్యోగుల సంక్షేమ సంఘము ఆధ్వర్యంలో డిపో లో పనిచేస్తున్న అవుట్ సోర్సింగ్ మహిళా స్వీపర్లకు చీరలు పంపిణి చేసి కేక్ కటింగ్ చేశారు. ఈ కార్యక్రమం విజయవంతం చేసిన ఉద్యోగులకు డిపో మేనేజర్ శుభాకాంక్షలు తెలియజేసారు. డిపో అధికారులు, సూపర్ వైజర్లు, మెకానిన్ ఆఫీస్ సెక్యూరిటీ హెడ్ కానిస్టేబుల్ వీర రెడ్డి, డిపో ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## దుర్గమ్మ పండగలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే



**నెక్కొండ, ఏప్రిల్ 14, ప్రభాతవార్త**

నెక్కొండ మండలం సూరిపల్లి గ్రామ రాంపూర్ తండాలో జరిగిన దుర్గమ్మ పండుగ కార్యక్రమంలో నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పాల్గొని తండా వాసులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో తెలంగాణ రాష్ట్ర మాజీ పంచాయతీ రాజ్ ట్రిబ్యునల్ మెంబర్ గటిక అజయ్ కుమార్, మండల అధ్యక్షులు సంగని సూరయ్య, మాజీ ఎంపీపీ జాటోత్ రమేష్ నాయక్, మాజీ జడ్పీటీసీ సరోజహరికిషన్ నాయక్, బి ఆర్ ఎస్ నాయకులు కొమ్ము రమేష్ యాదవ్, మాజీ సొసైటీ చైర్మన్ బండ సత్యనారాయణ రెడ్డి, సర్పంచ్లు గడ్డం రజిత సురేష్, కట్కూరి నరేందర్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ దేవానబోయిన విరభద్రయ్య, పార్టీ అధ్యక్షులు చార్ల సుధీర్ రెడ్డి, మాజీ సర్పంచ్ లు మారంపల్లి కొమ్మాలు, సింగారపు గీతాభాస్కర్, మాజీ ఎంపీటీసీ శివరాం, కారింగుల సురేష్, ఉప సర్పంచ్ గడుదుల రాజశేఖర్, నాయకులు పూజారి సాంబయ్య, సోల్లెటి యాదగిరి, వార్డు సభ్యులు మాతంగి రాజు, భూక్యా రమేష్, బొల్లపల్లి శ్రవణ్, అక్కినపెల్లి నవీన్, లాలు యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ జిల్లా కార్యదర్శిగా కృష్ణచైతన్య రెడ్డి

**చెన్నారావుపేట, ఏప్రిల్ 14, ప్రభాతవార్త**



వరంగల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శిగా చెన్నారావుపేట మండల కేంద్రానికి చెందిన కంది కృష్ణచైతన్య రెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సూచనతో జిల్లా అధిష్టానం కృష్ణ చైతన్య రెడ్డికి జిల్లా కార్యదర్శిగా అవకాశం కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. కాగా సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుగ్గా ఉండే కృష్ణచైతన్య ఇటీవలే జరిగిన పంచాయతీ ఎన్నికల్లో తన భార్య శ్వేత గెలుపులో కీలక పాత్ర పోషించాడు. అనంతరం మాధవరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరి పార్టీ అభివృద్ధి కోసం చేస్తున్న కృషిని గుర్తించి యువకుడు, కి. ఈ అవకాశం రావడంతో సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకంతో జిల్లా కాంగ్రేస్ కార్యదర్శిగా ఎంపిక చేసిన నియోజకవర్గ అభివృద్ధి ప్రధాత, నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కి సహకరించిన నియోజకవర్గ, మండల నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. దొంతి ఆదేశానుసారం కాంగ్రేస్ పార్టీ అభివృద్ధికి నిరంతరం పని చేస్తానని అన్నారు.

# జిల్లా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

భూపాలపల్లి టౌన్, ఏప్రిల్ 14, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహనీయులు భారతరత్న డాక్టర్ బి.అర్. అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాలను బార్ అసోసియేషన్ అధ్యక్షులు కూనూరు సురేష్ కుమార్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆకుల రాములు, బార్ అసోసియేషన్ సభ్యులు సైండ్ల నాగరాజు, ఇందారపు శివకుమార్, శ్రవణ్‌రావు, మహమ్మద్ రఫీ, కవిత, వసంత, రమేష్ నాయక్, కాళిదాస్, రవికుమార్, ప్రియాంక, అబ్దుల్ కలాం, చిరంజీవి మరియు మొహినుద్దీన్, అజయ్ న్యాయవాదులు పాల్గొన్నారు. సమావేశాన్ని ఉద్దేశించి భూపాల్‌పల్లి జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు కూనూరు సురేష్ కుమార్ మాట్లాడుతూ..అంబేద్కర్ జయంతిని బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుపుకోవడం



మనకు గొప్ప అవకాశంగా భావించాలని అన్నారు. సమాజంలో ఉన్న అసమానతలు, అంటరానితనం తొలగించడానికి, మన రాజ్యాంగ రూపకల్పన కోసం అంబేద్కర్ ఎంతో కృషి చేశారని, విద్య వలన సమాజం మరియు వ్యక్తిత్వం పెంపొందుతాయని గుర్తుచేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలు మరియు మైనారిటీ వర్గాల అభ్యున్నతి కోసం అంబేద్కర్ చేసిన త్యాగాలు ప్రపంచంలో వారికి ప్రత్యేక గుర్తింపు తెచ్చిపెట్టాయని అభిప్రాయపడ్డారు. అదేవిధంగా బార్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ ఆకుల రాములు మాట్లాడుతూ...విద్య వలన సమాజంలో అసమానతలు తొలగుతాయని, న్యాయాధిక విద్యను అభ్యసించి ప్రజల కనీస అవసరాల కోసం, వారి హక్కుల సాధన కోసం రాజ్యాంగ రూపకల్పన కోసం అంబేద్కర్ అశేష కృషి చేశారని పేర్కొన్నారు. ప్రపంచ దేశాలకు దిక్సూచిగా మరియు అణగారిన వర్గాలకు ఆశాజ్యోతిగా అంబేద్కర్ పనిచేశారని చెప్పారు. జపాన్, ఆస్ట్రేలియా, ఆఫ్రికా, స్విట్జర్లాండ్, లండన్ మొదలైన దేశాలలో అంబేద్కర్ విగ్రహాలు ఏర్పాటు చేసి వారి ఆశయాలను పాఠ్యపుస్తకాల్లో పొందుపరచడం మనందరికీ గర్వకారణంగా ఉందని తెలిపారు. అంబేద్కర్ ఆశయ సాధనలో వారి అడుగుజాడలు ప్రతి ఒక్కరూ అనుసరించి ముందుకు సాగాలని ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సభ్యులందరినీ కోరారు.

## డాక్టర్. బి. ఆర్ అంబేద్కర్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి

### జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ దొంతుల శ్రీనివాస్

టేకుమట్ల ఏప్రిల్ 14 ప్రభాతవార్త:



భారత రాజ్యాంగ నిర్మాత, ప్రముఖ సంఘ సంస్కర్త ఆర్థికవేత్త, దళిత వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని. జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎగ్జిక్యూటివ్ మెంబర్, అంబేద్కర్ యువజన సంఘం గౌరవాధ్యక్షులు దొంతుల శ్రీనివాస్ అన్నారు. మంగళవారం టేకుమట్ల మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు, భూపాలపల్లి జిల్లా కన్వీనర్ అరకొండ రాజయ్య ఆధ్వర్యంలో అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎగ్జిక్యూటివ్ మెంబర్, అంబేద్కర్ యువజన సంఘం గౌరవ అధ్యక్షులు దొంతుల శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా హాజరై. కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేసి, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలతో సత్కరించి ఘనమైన నివాళులర్పించారు. అనంతరం దొంతుల శ్రీనివాస్ మాట్లాడుతూ. అంటరానితనాన్ని స్వయంగా ఎదుర్కొన్న తాను సమానత్వం కొరకు ఎస్సి, ఎస్టి, బీసీ, మైనార్టీల రిజర్వేషన్ల కొరకు పోరాడిన మొట్టమొదటి వ్యక్తి అంబేద్కర్ అని కొనియాడారు. ఆ మహనీయుని జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని ఆయన ఆశయ సాధనలో భాగంగా, రాజకీయ చైతన్యంలో అణగారిన వర్గాల్లో సమూల మార్పులు తీసుకురావాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో టేకుమట్ల సర్పంచ్ మాట్ల శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు, రామకృష్ణాపూర్ (వి) సర్పంచ్ నాంపల్లి వీరేశం, వెలిశాల సర్పంచి బొడ్డు తిరుపతి, ఆరేపల్లి సర్పంచ్ కుర్ర మల్లయ్య, బోర్నపల్లి సర్పంచ్ నేరెళ్ల రామకృష్ణ గౌడ్, అంబేద్కర్ యువజన సంఘం జిల్లా నాయకులు మారేపల్లి కొమురయ్య, అంబేద్కర్ యువజన సంఘం మండల నాయకులు అంబాల రమేష్, వారనంది రాములు, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బండి రవి, కాంగ్రెస్ పార్టీ మండల కోశాధికారి శాస్త్రాల కిరణ్, అంజి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరా లో అంతరాయం

### ఏఈ ఆడపు చంద్రశేఖర్

చిట్యాల, ఏప్రిల్ 14 ప్రభాతవార్త:



మండలం లోనీ గిద్దే ముత్తారం సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న11కెవి అందుకు తండా లైన్ మరమ్మతుల దృష్ట్యా , అందుకు తండా , వెంచరామి కురుమ పల్లి గ్రామాలకు మధ్యాహ్నం 4.00గ నుండి సాయంత్రం 6.00గం వరకు విద్యుత్తు సరఫరలో అంతరాయం ఏర్పడుతుందని ఏ ఈ ఆడెపు చంద్రశేఖర్ తెలిపారు . కావు వ్యవసాయ గృహ,వాణిజ్య, ఇతర విద్యుత్ వినియోగదారులు గమనించగలరనీ ఆయన పేర్కొన్నారు. వినియోగదారులు విద్యుత్ శాఖ కు సహకరించగలరనీ అసిస్టెంట్ ఇంజనీర్ చంద్రశేఖర్ కోరారు.

## ప్రతి పౌరుడు రోడ్డు భద్రత నియమాలను పాటించాలి

### ఎస్సై పోచంపల్లి సతీష్

### అంబేద్కర్ విగ్రహం ఎదుట ప్రతిజ్ఞ

చిట్యాల, ఏప్రిల్ 14 ప్రభాతవార్త:



ప్రమాదాల నివారణ కోసం ప్రతి పౌరుడు రోడ్డు భద్రత నియమాలను తప్పకుండా పాటించాలని ఎస్సై పోచంపల్లి సతీష్ కోరారు. ఈ మేరకు మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో మంగళవారం ప్రజా ప్రతినిధులు, అంబేద్కర్ వాదులు, స్థానిక గ్రామస్తులతో కలిసి ప్రతిన పూనారు. అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని పలు కార్యక్రమాలు చేపట్టారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎస్సై పోచంపల్లి సతీష్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎస్సై సతీష్ మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలని అన్నారు. మైనర్లు వాహనాలను నడిపితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతి వాహనానికి సంబంధిత ధ్రువీకరణ పత్రాలతో పాటు, లైసెన్సులు, ఇన్సూరెన్సులు ఉండాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలను నడిపితే చర్యలు తప్పవని హెచ్చరించారు. సర్పంచ్ తౌటం లక్ష్మి అంతయ్య, ఉప సర్పంచ్ బుర్ర వెంకటేష్ గౌడ్, అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పుల్ల మల్లయ్య, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గూట్ల తిరుపతి, ఏ వై ఎస్ మండల అధ్యక్షుడు జన్మే యుగంధర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి దొడ్డి కిష్టయ్య, దళిత రత్న అవార్డు గ్రహీత దెబ్బేట రమేష్, వార్డు సభ్యుడు తౌటం నవీన్ , గ్రామపంచాయతీ పాలకవర్గం పాల్గొన్నారు.

## కేటీపీపీలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

గణపురం, ఏప్రిల్ 14, ప్రభాతవార్త



కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్టులో మంగళవారం బి. ఆర్. అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు జెన్కో చీఫ్ ఇంజనీర్ శ్రీప్రకాష్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. అనంతరం చీఫ్ ఇంజనీర్ అంబేద్కర్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళ్ళు అర్పించారు. తదనంతరం ఉద్యోగులు, కార్మికులు, కార్మికవర్గ నాయకులు పెద్ద ఎత్తున హాజరై ఆటపాటలతో నృత్యం చేశారు. శ్రీప్రకాష్ మాట్లాడుతూ... అనగారిన వర్గాల ప్రజల కోసం, కులనిర్మూలన కోసం, అంటరానితనం కోసం మరియు మహిళ హక్కుల కోసం ఎంతగానో కృషి చేసిన మహనీయులు అంబేద్కర్ అని, ఆయన ఆశయాలను మనమందరం ముందుకు తీసుకెళ్లాలని కోరారు. కార్యక్రమంలో ఇనగాల కుమార్, మల్లయ్య, రాజేందర్, శ్రీనివాస్, మోరే కుమార్, నర్సయ్య, బాపు రావు, ఏఈలు, ఏడీఈ లు, డీఈలు, ఎస్ ఈలు కార్మికులు, ఉద్యోగులు పాల్గొన్నారు.





## మతిస్థిమితం కోల్పోయిన మహిళ బావిలో దూకి ఆత్మహత్య

చిట్యాల, ఏప్రిల్ 14 ప్రభాతవార్త:



మండలంలోని చల్లగరిగ గ్రామంలో మతిస్థిమితం సరిగా లేని ఓ మహిళ బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మంగళవారం జరిగింది.ఎస్ ఐ సతీష్ తెలిపిన ప్రకారం చల్లగరిగ గ్రామానికి చెందిన మ్యాదరి మల్లేష్ భార్య మ్యాదరి పద్మ (46) గత కొంతకాలంగా మతిస్థిమితం సరిగా లేక ఇబ్బంది పడుతోంది. సోమవారం ఉదయం సమయంలో కుటుంబ సభ్యులు బయటకు వెళ్లిన క్రమంలో, ఆమె ఇంటి నుండి ఎవరికీ చెప్పకుండా వెళ్లిపోయింది. సాయంత్రం వరకు ఆమె తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు , గ్రామస్తులు చుట్టుపక్కల వెతికారు. ఈ క్రమంలో మంగళవారం గ్రామ శివారులోని ముచినిపర్తి వెళ్లే దారిలో ఉన్న బావిలో పద్మ మృతదేహం తేలి ఉండటం గమనించారు. మృతురాలి భర్త మల్లేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సతీష్ తెలిపారు. మృతురాలికి ఒక కూతురు, కుమారుడు ఉన్నారు.

## ఘనంగా డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ 135వ జయంతి వేడుకలు

గణపురం, ఏప్రిల్ 14, ప్రభాతవార్త



గణపురం మండలంలో రాజ్యాంగ నిర్మాత, భారతరత్న భాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి.ముఖ్య అతిథులుగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు (జి.ఎస్.ఆర్.), ట్రేడ్ ప్రమోషన్ చైర్మన్ అయితే ప్రకాశ్ రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ కోట రాజబాబు, రాష్ట్ర నాయకుడు రామ్ నరసింహ రెడ్డి పాల్గొన్నారు. మండల వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో అంబేడ్కర్ యువజన సంఘాల ఆధ్వర్యంలో ఈ ఉత్సవాలు జరిగాయి.అంబేడ్కర్ చిత్రపటానికి, విగ్రహాలకు పూలమాలలు వేసి ప్రజలు ఘనంగా నివాళులర్పించారు. చెల్పూర్ గ్రామంలో స్థానిక సర్పంచ్ కావటి రజిత రవీందర్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. మండలంలోని అన్ని గ్రామాల్లో సర్పంచ్‌లు, యువకులు చిత్రపటాలకు మాలలు వేసి స్వీట్లు పంపిణీ చేశారు.సాయంత్రం మహారాజుల కాలనీ నుంచి ప్రధాన చౌరస్తా వరకు ద్విచక్ర వాహనాలపై యువజన సంఘాల నాయకులు జై భీం నినాదాలు, డీజే పాటలతో భారీ ర్యాలీలు నిర్వహించారు. మండల కేంద్రంలో అంబేడ్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు శనిగరపు రాజేందర్ ఆధ్వర్యంలో ర్యాలీ, మహానటి కార్యక్రమం జరిగాయి. అనంతరం అన్నదానం పంపిణీ కూడా జరిగింది.మండల వ్యాప్తంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సీఐ చెన్నమనేని కర్ణాకర్ రావు ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.సర్పంచ్‌లు కటుకూరి రాధిక శ్రీనివాస్, విడిదినేని శ్రీలత అశోక్, ఎలుక పెల్లి రమేష్, ఉడుత సాంబయ్య యాదవ్, పూజారి రాజేందర్, చింతకుంట్ల సునీత శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శులు ముక్కెర హేమంత్ ఉమ్మల్ పాల్గొన్నారు.

## ఆలయం వద్దనే చోరికేసు నమోదు

గార్ల,ఏప్రిల్14,ప్రభాతవార్త:



గార్ల మండల పరిధి పుల్లూరు సమీపంలోని శివాలయంలో చోరి జరిగినట్లు ఆలయ పూజారి మద్దోజు విశ్వనాథం ఆచార్య సోమవారం ఫోన్ ద్వారా పోలీస్ స్టేషన్‌కు అందించిన సమాచారం మేరకు ఎస్సై బి.సాయికుమార్ పోలీస్ సిబ్బందితో కలసి ఘటనా స్థలాన్ని సందర్శించి పరిశీలించారు. ఈ నెల 11న గుర్తుతెలియని దొంగలు శివాలయంలోకి చొరబడి సుమారు 8వేల రూపాయల విలువైన వస్తువులను దొంగిలించినట్లు ఆలయ పూజారి తెలిపిన వివరాల ప్రకారం ఆలయం వద్దనే కేసు నమోదు చేసి దర్యాప్తు చేసి ఎఫ్ఐఆర్ కాపిని పూజారికి అందించినట్లు ఎస్సై తెలిపారు.

# మహనీయుల ఆలోచనా విధానం సమాజానికి అవసరం

మహబూబాబాద్ టౌన్,ఏప్రిల్14,ప్రభాతవార్త:

ప్రస్తుత సమాజంలో మహనీయుల ఆలోచనా విధానాలు ఎంతగానో అవసరమని టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు బలాష్టి రమేష్ అన్నారు. మంగళవారం అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని పట్టణంలోని ఎన్.టి.ఆర్ స్టేడియం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు మార్నిన్‌వాక్ చేసి మొదట జార్జిరెడ్డికి నివాళులు అర్పిస్తూ జగ్జివన్ రావ్, మహాత్మ జ్యోతిబాపూలే, బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అదేవిధంగా ఈ



సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక న్యాయం, సమానత్వం, ప్రజాస్వామ్య హక్కులు, శ్రమ గౌరవం, కులవర్గ దోపిడికి వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. తార్కిక ఆలోచన, ప్రజాస్వామ్య విలువలే మార్గమని మహనీయులు ప్రతిపాదించిన మార్గంలో నడువాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పులిచింత విష్ణువర్ధన్‌రెడ్డి, మైస శ్రీనివాస్, రాష్ట్ర కౌన్సిలర్ చుంచు శ్రీశైలం, జిల్లా కమిటీ సభ్యులు బొల్లం శ్రీనివాస్, చీకటి ఉపేందర్, రాచకొండ ఉపేందర్, టిజివో అధ్యక్షులు మహ్మద్ రఫిక్, శ్రీనివాస్, కిషన్‌నాయక్, బిక్కి వెంకటేశ్వర్లు, బిక్షపతిరెడ్డి, లింగారెడ్డి, బాబురావు, విద్యాసాగర్, యాకయ్య, విజయ్‌కుమార్, వెంకటేశ్వర్లు, రమేష్, యాదగిరి, బావ్‌సింగ్, రాజు, అంజయ్య, విష్ణువర్ధన్ తదితరులు పాల్గొన్నారు.




మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, తొర్రూరు


# అంబేద్కర్ జయంతి సందర్భంగా ఘన నివాళులు

బయ్యారం,ఏప్రిల్14,ప్రభాతవార్త:



భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా కేవిఎస్ ఫౌండేషన్ అధ్యక్షులు అజ్మీరా కోటేశ్వరరావు, చెరుకుపల్లి నర్సయ్య అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కోటేశ్వర్‌రావు మాట్లాడుతూ అట్టడుగు వర్గంలో జన్మించి ఎన్ని అవాంతరాలు ఎదురొచ్చినా ఉన్నత చదువులు చదివిన గొప్ప వ్యక్తి అంబేద్కర్ అన్నాడు. బరిగేల ఉపేందర్, మబ్బు ప్రశాంత్ తదితరులు ఉన్నారు.

# మరిపెడ మున్సిపాలిటీలో అంబేద్కర్ జయంతి వేడుకలు వైభవంగా

మరిపెడ, ఏప్రిల్ 14; ప్రభాత వార్త:



భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను మరిపెడ పట్టణ కేంద్రంలో అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించిన అనంతరం మున్సిపల్ కార్యాలయంలో కార్యక్రమాన్ని కొనసాగించారు. ఈ వేడుకలకు మున్సిపల్ చైర్‌పర్సన్ వీసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మహనీయుడికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంబేద్కర్ గారు రూపొందించిన భారత రాజ్యాంగం వల్లే నేటి ప్రజాస్వామ్యంలో ప్రతి పౌరుడికి సమాన హక్కులు, స్వేచ్ఛలు లభిస్తున్నాయని పేర్కొన్నారు. సమాజంలో సమానత్వం, న్యాయం, స్వాభిమానం కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు.కార్యక్రమంలో వైస్ చైర్మన్ కాలం సునీత రవీందర్ రెడ్డి, కౌన్సిలర్లు తిరుపతి, మెరుగు రాము, జాటోతు సురేష్, గంట్ల గౌతమ్ రెడ్డి, గంట్ల సుజాత మహిపాల్ రెడ్డి, గుగులోత్ నీలా లచ్చిరామ్, కాంతమ్మ కరణ్ సింగ్, జియో రమేష్, పానుగోతు రాములు, బేబీ రవి, సత్యవతి యుగంధర్ పాల్గొన్నారు.అలాగే కాంగ్రెస్ పార్టీ నాయకులు పానుగోతు రాంలాల్, గంధసిరి అంబరీష్, అలువాల ఉపేందర్ ప్రజాపతి, షేక్ తాజుద్దీన్, షేక్ అజీజ్, మహమ్మద్ అప్సర్, బాషిపంగు రవికాంత్, దేవరశెట్టి లక్ష్మీనారాయణ, ఇద్దయ్య, మాజీ కౌన్సిలర్ పరశురామ్ తదితరులు హాజరయ్యారు.ఇంకా అంబేద్కర్ యూత్ అధ్యక్షుడు రంజిత్, గంట్ల రంగారెడ్డి, గుండగాని బాబురావు, మున్సిపల్ కమిషనర్ విజయానంద్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# అంబేద్కర్ జయంతి సందర్భంగా రోడ్డు భద్రత ప్రతిజ్ఞ కార్యక్రమం

మరిపెడ, ఏప్రిల్ 14:



డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలను పురస్కరించుకుని ఆనేపురం, ఎల్లంపేట, చిల్లంచర్ల, రాంపురం గ్రామాల్లో రోడ్డు భద్రత ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎస్సై వీరభద్రరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.మొదటగా ఆయన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు అర్పించి నివాళులర్పించారు. అనంతరం గ్రామ ప్రజలతో కలిసి రోడ్డు భద్రతపై ప్రతిజ్ఞ చేయించారు. ట్రాఫిక్ నియమాలు పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, వాహనం నడుపుతున్నప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. అలాగే మద్యం సేవించి వాహనం నడపకూడదని హెచ్చరించారు. అంబేద్కర్ ఆశయాలను అనుసరిస్తూ సమాజంలో శాంతి భద్రతలను కాపాడాలని ఎస్సై వీరభద్రరావు పిలుపునిచ్చారు. ఆయా గ్రామాల సర్పంచులు, లంబాడీల ఐక్యవేదిక రాష్ట్ర సమన్వయకర్త రమేష్ నాయక్, ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లింగన్న నాయక్, గ్రామ అంబేద్కర్ యూత్ సభ్యులు, యువకులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బి.ఆర్ అంబేద్కర్ సేవలు చిరస్మరణీయం

బయ్యారం,ఏప్రిల్14,ప్రభాతవార్త:



బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చేసిన సేవలు చిరస్మరణీయమని సింగారం సర్పంచ్ సపవత్ సరస్వతి రాందాస్‌నాయక్ అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా మంగళవారం పార్టీ శ్రేణులతో కలసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సరస్వతిరాందాస్ నాయక్ మాట్లాడుతూ దేశంలోని అన్ని వర్గాల ప్రజలకు సమాన హక్కులు కల్పించిన ఘనత అంబేద్కర్‌కే దక్కుతుందని పెర్కొన్నారు. స్వేచ్ఛ, సమానత్వం కోసం ఆయన చేసిన పోరాటం అపారమని కొనియాడారు. దేశ స్వపరిపాలనకు ఆదర్శంగా నిలిచేలా రాజ్యాంగాన్ని రూపొందించిన దూరదృష్టి గల నాయకుడని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చుంచు మమతా సాయికుమార్, వార్డు సభ్యులు చుంచు అనిల్‌కుమార్, చెరుకుపల్లి మనీషా అశోక్, అనూష వెంకటేష్, అనిత రాందాస్, ఉపేంద్ర రవి, సీతారాములు, పద్మ, సుగుణ, వెంకన్న, రవి, అమర్సింగ్, మహేష్, రమేష్, విజయ్ చందర్, రాములు, వీరన్న, సంతోష్, రమణయ్య, ఉప్పలయ్య, కృష్ణ, సురేష్, వంశీ, బాబురావు, సాయికిరణ్, శ్రీను, రాజు, పాస్టర్ రవి తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే

బయ్యారం,ప్రభాత వార్త,ఏప్రిల్ 14.



బయ్యారం మండలంలోని సంతులాల్ పోడు గ్రామపంచాయతీలో ఎస్సీ కాలనీలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా అయన విగ్రహాన్ని మంగళవారం ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆవిష్కరించారు. అనంతరం విగ్రహానికి ప్రజాప్రతినిధులు పూలదండలు వేసి నివాళులుర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రపంచంలో యుద్ధాలతో సాధించలేనిది, కేవలం జ్ఞానంతో రాజ్యాంగాన్ని సాధించిన మొదటి వ్యక్తి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని అన్నారు. ఏ వర్గమైనా అంబేద్కర్ జీవిత పాఠాన్ని ఆదర్శంగా తీసుకోవాలని ఈ దేశంలో ప్రతి వారికి కావాల్సిన వ్యక్తి అంబేద్కర్ అని, ఒక వర్గం, కులానికి కాదని, అందరి కోసం రాజ్యాంగాన్ని రచించిన మహా మేధావని కొనియాడారు. సర్పంచ్ గుగులోతు మని, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి మూల మధుకర్ రెడ్డి, కొత్తపేట సర్పంచ్ భూక్య ప్రవీణ్ నాయక్, భాస్కర్, చెరుకుపల్లి నర్సయ్య దంపతులు, గ్రామ పంచాయతీ పాలకవర్గం పాల్గొన్నారు.

# కొత్తపేటలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

బయ్యారం,ఏప్రిల్14,ప్రభాతవార్త:




రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని గంధంపల్లి సెంటర్‌లో జిల్లపల్లి పుల్లయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన వేడుకల్లో సర్పంచ్ భూక్య ప్రవీణ్‌నాయక్, సీఐ రవీందర్ ముఖ్య అతిధులుగా పాల్గొని మండల ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జాతికిఅంబేద్కర్ చేసిన కృషిని, ఆయన అందించిన విశేష సేవలను ఈ సందర్భంగా సర్పంచ్ ప్రవీణ్ నాయక్ స్మరించుకున్నారు. అన్ని రంగాల్లో వివక్ష రహిత సామాజిక సమానత్వం కోసం వర్ణ, కుల, మత, లింగ బేదాలు లేకుండా భారతదేశ ఔన్నత్యాన్ని నిలిపే దిశగా కృషి చేసిన మహాదార్శనికుడు అంబేద్కర్ అని ప్రవీణ్‌నాయక్ కొనియాడారు. భారతదేశ సామాజిక, రాజకీయ, ఆర్థిక, సాంస్కృతిక సంబంధాల్లో మానవీయత పరిడవిల్లి, భారత పౌరుడు విశ్వనరుడిగా ఎదిగేందుకు దోహదపడేలా రాజ్యాంగాన్ని నిర్మించిన అంబేద్కర్ ప్రపంచ మేధావి అని గార్ల,బయ్యారం సీఐ రవీందర్ కొనియాడారు. దళిత, బహుజన వర్గాల అభ్యున్నతి కోసం అంబేద్కర్ ఆశయాల సాధన కోసం కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో విప్లవాత్మక కార్యాచరణను అమలు చేస్తుందని సర్పంచ్ ప్రవీణ్‌నాయక్ గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై తిరుపతి, నాగేశ్వరరావు, కోటేశ్వర రావు, సర్వయ్య, బాలరాజు, రావి వీరభద్రరావు, రాంబాబు, సురేష్, శ్రీను, పుల్లయ్య, ప్రశాంత్, రఘుపతి, రంజిత్, గంధంపల్లి, కొత్తపేట యువజన సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మున్నేరు టు పాలేరు లింక్ కెనాల్ రద్దు ఆన్‌లైన్ సర్వే

గార్ల,ఏప్రిల్14,ప్రభాతవార్త:

మున్నేరు టు పాలేరు లింక్ కెనాల రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ విద్యావంతుల వేదిక ఆధ్వర్యంలో మంగళవారం గార్ల మండలకేంద్రంలో చేపట్టిన స్ట్రా పోల్ ఇంటర్నేషనల్ ఆన్‌లైన్ సర్వేను తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రముఖ న్యాయవాది విశ్వ జంపాల ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సర్వే ఈ నెల 30వరకు కొనసాగుతుందన్నారు. మన నీరు, మన భూమి, మన హక్కు, మన మున్నేరు అని మున్నేరును కాపాడుకోవాలని సోషల్ మీడియా వేదికల ద్వారా ప్రజలందరు సర్వేలో పాల్గొని మున్నేరు బిడ్డలకు అండగా నిలువాలని విజ్ఞప్తి చేశారు. దశాబ్ధాలుగా మన సాగునీటి కలలను సాకారం చేయాల్సిన పాలకులు, నేడు మన నోటికాడిది లాగేస్తూ మున్నేరు పాలేరు లింక్ కెనాల జీవో నంబర్ 98 పేరుతో మున్నేరు నీటిని పాలేరుకు తరలించడానికి జలదోపిడికి తెరలేపారని ఆరోపించారు. ఆన్‌లైన్ సర్వేలో అందరు పాల్గొని మున్నేరు పాలేరు లింక్ కెనాల్‌ను రద్దు చేయడానికి అవును అని అభిప్రాయాన్ని తెలుపాలని సూచించారు. కట్టెబోయిన శ్రీనివాస్, కందునూరి శ్రీనివాస్, గంగావత్ లక్ష్మణ్‌నాయక్, జంపాల వెంకన్న, ఈశ్వర్‌లింగం తదితరులు పాల్గొన్నారు.

# నీలిమయమైన ఇనుగుర్తి.. ఘనంగా అంబేడ్కర్ 135వ జయంతి ఉత్సవాలు

**జాతరను తలపించిన జనసందోహం..**

**ఆకట్టుకున్న మహిళల భారీ ర్యాలీ విద్యార్థులకు**

**బహుమతులు ప్రదానం చేసిన ఎస్సై కరుణాకర్**

*ఇనుగుర్తి, ఏప్రిల్ 14, ప్రభాతవార్త:*

భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఇనుగుర్తి మండల కేంద్రంలో అంబరాన్నంటాయి. అంబేడ్కర్ యువజన సంఘం అధ్యక్షుడు పప్పుల వెంకన్న(108) ఆధ్వర్యంలో ఆదివారం అత్యంత వైభవంగా జరిగిన ఈ ఉత్సవాలు ఒక మహా జాతరను తలపించాయి. పరిసర గ్రామాల నుండి వివిధ పార్టీల నాయకులు, దళిత సంఘాల ప్రతినిధులు, ప్రజలు భారీ సంఖ్యలో తరలిరావడంతో ఇనుగుర్తి వీధులన్నీ నీలిమయంగా మారాయి. ఉత్సవాల్లో భాగంగా మండల ప్రధాన కూడలి నుంచి అంబేడ్కర్ సెంటర్ వరకు మహిళలు నిర్వహించిన భారీ ర్యాలీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. బాబాసాహెబ్ ఆశయాలను నినదిస్తూ ముందుకు సాగిన ఈ ప్రదర్శన గ్రామస్తుల్లో గొప్ప చైతన్యాన్ని నింపింది. అనంతరం సెంటర్లోని అంబేడ్కర్ విగ్రహానికి పలువురు నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మండల ఎస్సై గంగారపు కరుణాకర్ మాట్లాడుతూ.. అంబేడ్కర్ స్ఫూర్తితో యువత, విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, ఆయన చూపిన సమానత్వపు బాటలో ప్రతి ఒక్కరూ నడవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థుల్లో స్ఫూర్తి నింపేందుకు అంబేడ్కర్ జీవిత చరిత్రపై నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విజేతలకు ఎస్సై తన చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ ఉత్సవాల్లో ఎంపీడీవో పార్థసారథి, స్థానిక సర్పంచ్ తమ్మడపల్లి కుమార్, పంచాయతీ కార్యదర్శి విజయలక్ష్మి ౹, వెటర్నరీ డాక్టర్ రవీందర్, మండల అడ్‌హాక్ కమిటీ అధ్యక్షుడు జాటోత్ హరిచంద్, దిశా కమిటీ సభ్యుడు గుజ్జునూరి బాబురావు తదితర అధికారులు పాల్గొన్నారు. వీరితో పాటు యువజన సంఘం నాయకులు గోపందాస్ కృష్ణ, మంకాళి సలీం రామ్, వివిధ గ్రామాల సర్పంచులు చెడుపాక సుజాత యాకయ్య, మీటు నాయక్, బానోత్ లక్ష్మీ ౹ వెంకన్న, ఉపసర్పంచ్ సత్తూరి యాదగిరి, మాజీ సర్పంచ్ దార్ల రామ్మూర్తి, బేతమల్ల చంద్రయ్య, కుమార్, తుమ్మనపల్లి సతీష్, బొబ్బిలి మహేందర్ రెడ్డి, పింగిలి శ్రీనివాస్, చిన్నాల కట్టయ్య, పప్పుల వెంకన్న (టీచర్), గుజ్జునూరి వెంకన్న, లక్ష ౹య్య, రావుల మల్లేశం, చెడుపాక యాకుబ్, మారెపాక లక్ష్మీ ౹నారాయణ, బైరు శ్రీనివాస్, భూక్య బాలాజీ, గండు నాగన్న, వినయ్, తమ్మడపల్లి యాదగిరి, గంజి శ్రీనివాస్ రెడ్డి, బూర ఇస్తారి, భానోత్ ఈర్య, శీలం రాజీ రెడ్డి, బూర రజిని కాంత్, మల్లెపాక రమేష్, జంపయ్య తదితరులు పెద్ద ఎత్తున పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.



# పంకెనలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు...

**సర్పంచ్ పాగె వైకుంఠం ఆధ్వర్యంలో నిర్వహణ...**

**హాజరైన ఎస్సై రమేష్, ప్రజా సంఘాల నాయకులు...**

**గ్రామంలో అంబేద్కర్ విగ్రహ నిర్మాణానికి స్థలం కేటాయింపు...**

*పలిమెల, ఏప్రిల్ 14, ప్రభాత వార్త*

జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమెల మండలం పంకెన గ్రామంలో గ్రామ సర్పంచ్ పాగె వైకుంఠం ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలను వివిధ ప్రజా సంఘాల నాయకులు, అంబేద్కర్ విగ్రహ కమిటీ నాయకులు గ్రామస్తులు సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కటింగ్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ భారత దేశ ప్రజలకు అంబేద్కర్ చేసిన సేవలు మర్చిపోలేనివని అన్నారు.ఈ సందర్భంగా మహానీయుల జీవిత చరిత్ర తెలిపే పుస్తకాలను విద్యార్థులకు అందజేశారు.ఆయన రాసిన రాజ్యాంగం వాళ్ళ అందరికి హక్కులు వచ్చాయని, నేడు మనం వేసే ఓటు అంబేద్కర్ కృషి వల్లనే వచ్చిందని, అంతటి మహా వ్యక్తిని అందరు గౌరవించి అతను రాసిన రాజ్యాంగా బద్ధంగా నడుచుకోవాలని అన్నారు. అదేవిధంగా గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో, అంబేద్కర్ విగ్రహ కమిటీ, గ్రామ పెద్దలు, గ్రామస్తుల సమక్షంలో పంకెన గ్రామంలోని స్కూల్ దగ్గర అంబేద్కర్ విగ్రహ నిర్మాణానికి స్థలం కేటాయించడం జరిగింది.ఈ స్థలం కేటాయింపుకు సహకరించిన గ్రామ పాలక వర్గానికి, గూడెం పెద్దలకు, గ్రామస్తులకు, మాజీ ప్రజా ప్రతినిధులకు, వివిధ రాజకీయ పార్టీ నాయకులకు అంబేద్కర్ విగ్రహ కమిటీ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంకు అన్ని రాజకీయ పార్టీల నాయకులు రాజకీయాలకి అతీతంగా హాజరైనందుకు విగ్రహ కమిటీ నాయకులు సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పాగె వైకుంఠం తో పాటు పలిమెల ఎస్సై రమేష్, పంకెన గ్రామ అంబేద్కర్ విగ్రహ కమిటీ నాయకులు, కాంగ్రెస్ పార్టీ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి పిన్నింటి మధుసుదన్, మాజీ సర్పంచ్ బొచ్చు శ్రీనివాస్, బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు మోతె కిష్టయ్య, బీజేపీ మండల నాయకులు పానెం బాలరాజు, మున్నూరు కాపు నాయకులు కమ్మల రంజిత్,కేవీపీస్ జిల్లా నాయకులు పాగె పొట్టయ్య, పాగె సంతోష్, ఎమ్మార్పీస్ నాయకులు అంబాల పురుషోత్తం, నాయకులు పాగె రాజయ్య,మైనారిటీ నాయకులు సమీన్, అంగన్వాడీ టీచర్ పాగె నిర్మల, దివ్యాంగుల మండల నాయకులు పాగె విక్రమ్, మండల బిఆర్ఎస్ ఎస్సై సెల్ అధ్యక్షులు పాగె సడవలి,గ్రామ వైద్యులు మొగిలి, ఫీల్డ్ అసిస్టెంట్ కోడి శ్రీరాములు,హమాలి సంఘము నాయకులు పాగె రామయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బొచ్చు సమ్మయ్య,దుర్గం అశోక్,అదేవిదంగా మోతె సమ్మయ్య, మేకల దుర్గయ్య, పాగె రమేష్, ముకీద్,పాగె రాజేష్, గ్రామ పారిశుధ్య సిబ్బంది, యూత్ నాయకులు, గ్రామస్తులు తదితరులు హాజరయ్యారు.



# ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు..

*.మొగుళ్లపల్లి, ప్రభాత వార్త, ఏప్రిల్ 14:*

డా. బాబసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను మంగళవారం మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాలు, ఎంఆర్పిఎస్. అంబేద్కర్ యువజన సంఘం, దళితశక్తి, సమాచార హక్కు చట్టం ప్రచార సమితి, బీజేపీ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలను నిర్వహించి ఆయన చిత్రపటానికి పూలమాల వేశారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయితీలలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు బలహిన వర్గాల ఆశాజ్యోతి పేద దళిత కుటుంబంలో పుట్టి దేశానికి గర్వకారణంగా ఎదిగారని చదువు అనే ఆయుదంతో పోరాడుతూ విజ్ఞానంతో బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి పాడుపడిన గోప్ప నాయకుడని కొనియాడారు. భారత రాజ్యంగ నిర్మాణంలో కీలకపాత్ర పోషించి రాజ్యాంగ నిర్మాతంగా పేరు పొందిన వ్యక్తి డా.బిఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం నాయకులు మంగళపెల్లి శ్రీనివాస్,భద్రయ్య,కుమార్, సహ చట్టం నాయకులు నిమ్మల భద్రయ్య, కల్లెపల్లిసాంబయ్య, చర్లపల్లి వెంకటేశ్వర్లు, సారంగపాణి, ఈ పంచాయతీ కంప్యూటర్ అపరేటర్లు తిరుపతి, రమేష్, ఈజీఎస్ సిబ్బంది, నాగమణి, శృతి తదితరులు పాల్గోన్నారు.






# లిమెలలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు...

**మండలం అంతా పండుగ వాతావరణం..**

**ప్రజల్లో ఉత్సాహం వెల్లివిరిసిన వైనం**

*పలిమెల, ఏప్రిల్ 14, ప్రభాత వార్త*

జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమెల మండలంలో భారత రాజ్యాంగ శిల్పి మహానేత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు అత్యంత ఘనంగా, ఉత్సాహభరితంగా నిర్వహించబడ్డాయి. మండల కేంద్రం నుంచి గ్రామ స్థాయి వరకు ప్రతి చోట నిర్వహించిన కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచి, మండలం మొత్తం పండుగ వాతావరణాన్ని తలపించాయి.



మండల పరిషత్ కార్యాలయంలో ప్రత్యేక కార్యక్రమం....పలిమెల మండల పరిషత్ కార్యాలయంలో ఇంచార్జి ఎంపీడీఓ రవీంద్రనాథ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పరిషత్ సిబ్బంది, అధికారులు కలిసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఆయన ఆశయాలు, సమానత్వం కోసం చేసిన కృషిని స్మరించుకున్నారు.గ్రామపంచాయతీలలో వైభవంగా వేడుకలు.....మండలంలోని అన్ని గ్రామపంచాయతీలలో సర్పంచ్‌ల ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు వైభవంగా నిర్వహించబడ్డాయి. ప్రతి గ్రామంలో విగ్రహాలు, చిత్రపటాలను అలంకరించి పూలమాలలు సమర్పించారు. ఈ కార్యక్రమాలలో ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులు, మహిళలు, యువకులు మరియు గ్రామస్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అవగాహన సభలు నిర్వహిస్తూ అంబేద్కర్ గారి ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లారు. యువత పెద్ద సంఖ్యలో పాల్గొని"విద్య, సంఘటన, పోరాటం" అనే నినాదాలను ప్రతిధ్వనింపజేశారు.అంబేద్కర్ ఆశయాలే మన మార్గం....ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అంబేద్కర్ గారి ఆశయాలను ఆచరణలో పెట్టడం ద్వారానే ఆయనకు నిజమైన నివాళి అర్పించినట్టవుతుందని తెలిపారు. సమాజంలో సమానత్వం, న్యాయం స్థాపించేందుకు అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ యజమానికి అప్పగింత....

*పలిమెల, ఏప్రిల్14, ప్రభాతవార్త*

మండలకేంద్రంలో పోగొట్టుకున్న మొబైల్ ఫోన్‌ను పోలీసులు యజమానికి అప్పగించారు. పలిమెల గ్రామానికి చెందిన మందుల రమేష్ నెల రోజుల క్రితం తన మొబైల్ ఫోన్ పోగొట్టుకోవడంతో పలిమెల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.ఫిర్యాదు స్వీకరించిన పలిమెల ఎస్సై జె. రమేష్ సి.ఈ.ఐ.ఆర్ పోర్టల్ ద్వారా మొబైల్‌ను బ్లాక్ చేసి, అనంతరం ట్రేస్ చేసి గుర్తించారు. మంగళవారం ఆ మొబైల్ ఫోన్‌ను యజమాని మందుల రమేష్‌కు ఎస్సై చేతుల మీదుగా అందజేశారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ...మండలంలో ఎవరైనా మొబైల్ ఫోన్ పోగొట్టుకున్నట్లయితే వెంటనే పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు. అలా చేస్తే సి.ఈ.ఐ.ఆర్ పోర్టల్ సహాయంతో మొబైల్‌ను త్వరగా గుర్తించే అవకాశం ఉంటుందని తెలిపారు.



# గూడూరులో అంబేద్కర్ జయంతి పాల్గొన్న జిల్లా ఎస్పీ శబరీష్

*గూడూరు, ఏప్రిల్ 14, ప్రభాతవార్త*

భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలను గూడూరు మండలంలో మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. పలు ప్రాంతాల్లో ఆయన విగ్రహాలకు, ప్లెక్సీలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండలంలోని అన్ని గ్రామపంచాయతి కార్యాలయాల్లో ప్రభుత్వ మార్గదర్శనాల మేరకు గ్రామసభలు నిర్వహించి అంబేద్కర్ జయంతి కార్యక్రమాలు నిర్వహించారు. గూడూరులో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో బస్టాండ్ సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ శబరీష్ పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయనతో పాటు ఈ కార్యక్రమానికి హాజరైన స్థానిక సర్పంచ్ సునితకొమ్మాలునాయక్, డిఎస్పీలు తిరుపతిరావు, మోహన్, సిఐ వినయ్‌కుమార్, ఎస్ఐ గిరిధర్‌రెడ్డి, వివిధ రాజకీయ పార్టీల రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, ప్రజా సంఘాల, కుల, విద్యార్థి సంఘాల నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జిల్లా ఎస్పీ అక్కడే ఉన్న కొమురభీం విగ్రహానికి కూడా పూలమాలలు వేసి నివాళులర్పించారు. కాగా అంబేద్కర్ జయంతి వేడుకను విజవంతం చేసిన వారికి ఎవైసి మండల అధ్యక్షుడు సింగుడాల వీరస్వామి కృతజ్ఞతలు తెలిపారు. ఇదిలా ఉండగా స్థానిక గ్రామపంచాయతీలో కూడా మంగళవారం గ్రామసభ ఏర్పాటు చేసి అంబ్కేర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సర్పంచ్ సునిత, ఉపసర్పంచ్ చంటి స్వామి, పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు. మండలంలోని గుండెంగ, బొద్దుగొండ, పొనుగోడు గ్రామాలలోని అంబేద్కర్ విగ్రహాల వద్ద జయంతి వేడుకలు నిర్వహించారు. గూడూరు అబ్దుల్ కలాం వాకర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు ఎండి కాసిం, అధ్యక్షుడు ముయ్యబోయిన వెంకన్నల ఆధ్వర్యంలో కూడా అంబే డ్కర్ జయంతి కార్యక్రమం నిర్వహించగా వాకర్స్ అందరు పాల్గొన్నారు.



# దళిత, బహుజన వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడిన మహానుభావుడు అంబేద్కర్

**డిసిసి అధ్యక్షులు బట్టు కర్ణాకర్**

**డిసిసి కార్యాలయంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు...**

*ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో*

భారతరత్న ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా భూపాలపల్లి డిసిసి కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. పట్టణ అధ్యక్షులు ఇస్లావత్ దేవాన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బట్టు కరుణాకర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేశారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ మొదటి న్యాయశాఖ మంత్రి, రాజ్యాంగ శిల్పి, గొప్ప రాజకీయ నేత, అధ్యాపకుడు, ఆర్థికవేత్త, న్యాయకోవిద. అట్టడుగు వర్గాల, దళిత బహుజన బంధువుల కోసం కుల నిర్మూలన కోసం జీవితం అర్పించారన్నారు. 27 ఏళ్ల వయసులో కొలంబియా యూనివర్సిటీలో ఎం.ఎ., పిహెచ్‌డి. పూర్తి చేసి, బార్‌అట్‌లా పట్టం సాధించారన్నారు. రాజ్యాంగ సమర్థుడుభవివృత్ లో అట్టడుగు వర్గాల సమస్యలు రాకుండా రాజ్యాంగ పరిషత్‌లో ఓటు హక్కు, కనీస వేతనాల కోసం కట్టుబాటు చేశారన్నారు. 1990లో భారతదేశ అత్యున్నత పురస్కారం భారతరత్నంతో సత్కరించబడ్డారని అన్నారు. దళిత బహుజన వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడిన మహానుభావుడని అన్నారు. కార్యక్రమంలో పిసిసి సభ్యులు చల్లూరి మధు, భూపాలపల్లి మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్, డిసిసి ఉపాధ్యక్షులు ముత్యాల రాజయ్య, ఒరం సమ్మయ్య, వెంపటి భువన సుందర్, ప్రధాన కార్యదర్శి ఎర్రగడ్డల వెంకీ యాదవ్, పోతర్ల ప్రేమ్ కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు అప్పాల శ్రీనివాస్, దొంతుల శ్రీనివాస్, గోగ్గిల లక్ష్మి, మహిళా అధ్యక్షురాలు కడారి మాలతి, ఐఎన్‌టియుసి సెక్రటరీ పసునూటి రాజేందర్, జిల్లా కార్యదర్శులు శ్రీహరి, వార్డు కౌన్సిలర్లు, జిల్లా పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలి...

**చిత్ర పటానికి పూలమాల వేసిన ఉపసర్పంచ్ చెమ్మాల సుధీర్ కుమార్..**

*మహాదేవపూర్, ఏప్రిల్ 14, ప్రభాతవార్త*

కాళేశ్వరం గ్రామపంచాయతీలో భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను ఉపసర్పంచ్ చెమ్మాల సుధీర్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నినాదలు చేశారు. ఈ సందర్భంగా ఉపసర్పంచ్ చెమ్మాల సుధీర్ కుమార్ మాట్లాడుతూ..అంబేద్కర్ స్ఫూర్తి కేవలం సిద్ధాంతాల్లో మాత్రమే కాకుండా ఆచరణలో కూడా ప్రతిఫలించాలని ప్రజల భాగస్వామ్యంతో సరైన ప్రణాళికలతో గ్రామ అభివృద్ధి కార్యక్రమాలను పారదర్శకంగా అమలు చేయడం, మహిళలకు, బలహీన వర్గాల వారికి విధానపరమైన నిర్ణయ ప్రక్రియలో భాగస్వామ్యం కల్పించడం, ప్రజల సమస్యలను సమీపంగా అర్థం చేసుకుని తక్షణంగా పరిష్కరించడం ప్రధాన లక్ష్యమని అన్నారు. అణగారిన వర్గాలకు సమాన హక్కులు కల్పించడం, గ్రామీణ ఆర్థిక వ్యవస్థను ఆధునీకరించడం అత్యవసరమని, సమానత్వం, న్యాయం, అభివృద్ధి అనే మూడు సూత్రాలను పాటిస్తే ప్రతి గ్రామం ఆదర్శ గ్రామంగా మారుతుందని అభిప్రాయపడ్డారు. విద్య, ఆరోగ్యం, ఉపాధి రంగాల్లో సమాన అవకాశాలు కల్పించడం ద్వారా గ్రామ సమాజాన్ని బలోపేతం చేయవచ్చని ఆయన తెలిపారు. అంబేద్కర్ విద్యను విముక్తికి మార్గంగా భావించినందున ప్రతి గ్రామంలో ప్రతి పిల్లవాడికి నాణ్యమైన విద్య అందించాలని పిలుపునిచ్చారు. యువతకు నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించి ఉపాధి అవకాశాలను పెంపొం దించాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు. దేశంలో సమానత్వం, సామాజిక న్యాయం విద్య కోసం అంబేద్కర్ చేసిన విశేష కృషిని కొనియాడారు. ఆయన చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని పిలుపునిచ్చారు. ఈ వేడుకల్లో వార్డు సభ్యులు రేవెల్లి రాకేష్, నిట్టూరి మహేష్, వి. విజయలక్ష్మి, రేవెల్లి మమత, ఎస్.డి. ఇమ్రాన్, పానెం సంతోష్, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# ఆదర్శప్రాయం అంబేద్కర్..

**మద్దులపల్లిలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు..**

*మహాదేవపూర్, ఏప్రిల్ 14, ప్రభాతవార్త*

మహాదేవపూర్ మండలం మద్దులపల్లిలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను గ్రామస్తులతో కలిసి సర్పంచ్ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఎల్పుల సరిత ముఖ్య అతిథిగా హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. డాక్టర్ అంబేద్కర్ సమాజానికి చేసిన సేవలను కొనియాడుతూ, ఆయన ఆలోచనలు ప్రతి ఒక్కరూ అనుసరించాలని సూచించారు. సమానత్వం, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన పోరాటం అందరికీ ఆదర్శమని పేర్కొన్నారు. అనంతరం మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ లచ్చిరెడ్డి, వార్డు సభ్యులు శ్రీజ, మనక్క, వెంకటేష్, తేజస్విని, శ్రావణి, అంబేద్కర్ కమిటీ చైర్మన్ సురేందర్, మాజీ సర్పంచ్ సునీత, వివిధ సంఘాల నాయకులు రాకేష్, బానయ్య, దుర్గయ్య, శ్యాంసుందర్, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.






# పురుగుల మందు తాగిన వివాహిత మృతి

*గూడూరు, ఏప్రిల్ 14, ప్రభాతవార్త*

భర్తతో జరిగిన గొడవ నేపథ్యంలో మనస్థాపానికి గురై పురుగుల మందు తాగిన ఓ వివాహిత ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన మండలంలోని మట్టెవాడ శివారు నేలవంచ గ్రామంలో జరిగింది. ఎస్సై గిరిధర్ రెడ్డి తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. నేలవంచ గ్రామానికి చెందిన గుగులోతు అనిత (26) తన భర్త శ్రీకాంత్ తో వ్యవసాయ సాగు విషయంలో తలెత్తిన గొడవ నేపథ్యంలో క్షణికావేశానికి లోనై మూడు రోజుల క్రితం పురుగుల మందు సేవించింది. వెంటనే ఆమెను చికిత్స కై ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ సోమవారం రాత్రి మృతి చెందినట్లు ఎస్సై గిరిధర్ రెడ్డి తెలిపారు. మృతురాలి తండ్రి బావుసింగ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు మంగళవారం కేసు నమోదు చేసి విచారణ జరుగుతున్నట్లు తెలిపారు.

# ఘనంగా అంబేద్కర్ జయంతి

*గంగారం, ఏప్రిల్ 14, ప్రభాతవార్త*

గంగారంలో తుడుం దెబ్బ ఆధ్వర్యంలో సోమవారం గంగారంలో బాబా సాహెబ్ అంబేద్కర్ 135 వ జయంతి కార్యక్రమన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ నాయకులు, పేసా కమిటీ



సభ్యులు, సర్పంచ్ లు ఆదివాసీ ప్రజలు, యువకులు, ఉద్యోగులు పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళిలు అర్పించారు. కోమట్లగూడెంలో శివాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి నేతకాని కుల సంఘం రాష్ట్ర నాయకులు దుర్గం సమ్మయ్య, గంగారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జాడి వెంకటేశ్వర్లు పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ వాసం ఆనంద్, సర్పంచ్ జెజ్జరి రాము, బచ్చల లక్ష్మణ్ రావు, భూర్క వెంకటయ్య, తుడుం దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షుడు భూర్కా యాదగిరి, నాయకులు పెనక వెంకన్న, ఈసం శ్యాం రావు, పూనెం సందీప్, పేసా కమిటీ సభ్యులు ఈక సురేందర్, పెనక లక్ష్మ నారాయణ, సువర్ణపాక సతీష్, అలెం నరేష్, సువర్ణ పాక బాబీ, అలెం అశోక్, ఇర్ప రాంచందర్, గుంట వసంత్ రావు, ఆదివాసీ ఉద్యోగులు ముడిగా రాంచంధర్, చుంచ శ్రీను, చుంచ మహేందర్ పాల్గొన్నారు.

# డిసిసి ప్రధాన కార్యదర్శికి సన్మానం

*గూడూరు, ఏప్రిల్ 14, ప్రభాతవార్త*

ఇటీవల నూతనంగా డిసిసి ప్రధాన కార్యదర్శిగా నియామకమైన గూడూరు శివారు వద్దెరగూడెంకు చెందిన శివరాత్రి సంపత్‌ను పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈమేరకు స్థానిక గ్రామపంచాయతి కార్యాలయ ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో సంపత్‌ను శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో సర్పంచ్ సునితకొమ్మాలునాయక్, ఉపసర్పంచ్ చంటి స్వామి, పార్టీ మండల వర్కింగ్ ప్రసిడెంట్ శ్రీపాల్‌రెడ్డి, ఎండి రసూల్, ఒర్సు భిక్షమయ్య, రాసమల్ల యాకయ్య, వార్డు సభ్యులు పాల్గొన్నారు.



## అంబేద్కర్ రాజ్యాంగ స్ఫూర్తితో

# భూపాలపల్లిని అభివృద్ధిలో ఆదర్శంగా తీర్చిదిద్దుతాం

**భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**అంబేద్కర్ చట్ట సుధారకుడు**

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**రాజ్యాంగ విలువలు, రోడ్డు భద్రత, ప్రజా హక్కుల పరిరక్షణ**

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్**

ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకుని ఎస్సీ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి సిరిశెట్టి సంకీర్త్, ట్రేడ్ ప్రమోషన్ చైర్మన్ ఐత ప్రకాశ్ రెడ్డి, ఎస్సి, ఎస్టీ, బిసి సంఘాల ప్రతినిధులు



తదితరులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ..7 కోట్లతో అంబేద్కర్ భవనం, 2 కోట్లతో రహదారి పనులు, భూపాలపల్లి-గూడెప్పాడు 664 కోట్లతో నాలుగు వరుసల రహదారి, 500 కోట్ల బైపాస్ నిర్మాణానికి నిధులు మంజూరు అయ్యినట్లు తెలిపారు. జిల్లాలో 63 కోట్లతో భూపాలపల్లి మున్సిపాలిటీని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దే పనులు, మైలారంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్, జిల్లా ఆస్పత్రిలో సిటీ!!స్కాన్, వెంటిలేటర్లు, మెరుగుపడుతున్న ఎమ్మారై వంటి వైద్య సదుపాయాలపై దృష్టి పెట్టినట్లు తెలిపారు.ఎమ్మెల్యే, కలెక్టర్, ఎస్పిలు అంబేద్కర్ రాజ్యాంగ విలువలైన న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సామాజిక న్యాయాన్ని ప్రతి పౌరుడు పాటించాలని పిలుపునిచ్చారు. విద్య ద్వారానే బడుగు బలహీన వర్గాలు ఉన్నత స్థాయికి చేరుకోగలరని, జీవించే హక్కు, రిజర్వేషన్, పోలీసు శాఖ ద్వారా ప్రజా హక్కుల రక్షణ ప్రాధాన్యత అయినట్టు వివరించారు. రోడ్డు భద్రత, వాహనాల నిరక్ష ్యం, హెల్మెట్ ప్రయోజనాలను ప్రతి పౌరుడు పాటించాలని హెచ్చరిస్తూ, రాజ్యాంగ విలువలతో ప్రయాణిక సురక్షి తాన్ని కలిపి ఉంచాలని సూచించారు. విద్యార్థులకు అంబేద్కర్, జగ్జీవన్ రామ్లపై నిర్వహించిన ఉపన్యాస పోటీల్లో విజేతలకు ప్రశంసాపత్రాలు, మెమొంటోలు అందజేశారు. దివ్యాంగులు, బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి అవసరమైన పరికరాల పంపిణీ, గ్రంథాలయాల అభివృద్ధి, భూపాలపల్లితో పాటు మారుమూల గ్రామాల అభివృద్ధిలో ప్రజా !! సహకారం అవసరమని ఎమ్మెల్యే పునరుద్ఘాటించారు.



## అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలి

**-కలెక్టరేట్‌లో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు**

**-కలెక్టర్ స్నేహాశబరీష్**

మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:



భారతరత్న డాక్టర్. బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరు కొనసాగించాలని జిల్లా కలెక్టర్ స్నేహాశబరీష్ అన్నారు. అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకొని మంగళవారం ప్రభుత్వ విప్ జాటోతు రామచంద్రునాయక్, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు, కలెక్టర్ స్నేహాశబరీష్‌లు కోర్టు సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కలెక్టరేట్‌లో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ప్రణాళికలు సిద్ధం చేసుకొని ముందుకు సాగాలని వారు చూపిన అంటరానితనం, కుల వివక్ష తదితర అంశాలపై ఇప్పటికే చేస్తున్న కృషి ఆయన చలువే అన్నారు. అదేవిధంగా ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక 99రోజుల కార్యక్రమంలో భాగంగా వారు మాట్లాడుతూ రవాణా శాఖ ఆధ్వర్యంలో రహదారి ప్రతిజ్ఞ చేయించారు. రోడ్డు భద్రత నియమాలు పాటించడం, ఇతరులకు తెలియజేయడం, తోటి రోడ్డు వినియోగదారులను గౌరవించడం వంటి అంశాలపై ప్రతిజ్ఞ చేయించామన్నారు. ప్రపంచంలో అన్ని దేశాలకు భారత రాజ్యాంగం ఆదర్శమన్నారు. మహిళలు, అన్ని వర్గాల ప్రజలకు ఓటుహక్కు కచ్చితంగా ఉండాలనే అంబేద్కర్ ఆలోచన రాజ్యాంగం ద్వారా అమలు జరిగిందని గుర్తుచేశారు. అధనపు కలెక్టర్ అనిల్‌కుమార్, మున్సిపల్ చైర్‌పర్సన్ గుగులోతు జ్యోతి, ఎస్సీ కార్పోరేషన్ శ్రీనివాసరావు, జిల్లా అధికారులు, కౌన్సిలర్లు, కుల, ప్రజా సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## దేశ చరిత్రలో చిరస్థాయిలో నిలిచే మహనీయుడు అంబేద్కర్

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్**

**జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు**

ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



జయశంకర్ భూపాలపల్లి జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో భారత రాజ్యాంగ నిర్మాత, మహనీయుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా ఘనంగా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఎస్పీ గమాట్లాడుతూ...డాక్టర్ భీంరావ్ రాంజీ అంబేద్కర్ భారతదేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచే మహనీయుడని పేర్కొన్నారు. ఆయన ప్రతిభావంతమైన న్యాయవాది, ఆర్థిక శాస్త్రవేత్త, రాజకీయ నాయకుడు మాత్రమే కాకుండా గొప్ప సంఘ సంస్కర్తగా సేవలందించారని తెలిపారు. ముఖ్యంగా సమాజంలో ఉన్న అంటరానితనం, కుల వివక్ష నిర్మూలన కోసం జీవితాంతం పోరాడిన మహోన్నత వ్యక్తిగా కొనియాడారు.అలాగే, స్వాతంత్ర్య భారతదేశపు తొలి కేంద్ర న్యాయశాఖ మంత్రిగా పనిచేసి, ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశానికి రాజ్యాంగాన్ని రూపొందించిన రాజ్యాంగ శిల్పిగా అంబేద్కర్ సేవలు అమూల్యమని పేర్కొన్నారు. బడుగు, బలహీన వర్గాల హక్కుల కోసం ఆయన చేసిన కృషి అపారమని, సమానత్వం, న్యాయం, స్వేచ్ఛ వంటి విలువలను సమాజంలో స్థాపించడంలో ఆయన పాత్ర అత్యంత గొప్పదని తెలిపారు.నేటి యువత అంబేద్కర్ ఆశయాలను లోతుగా అర్థం చేసుకుని వాటిని ఆచరణలో పెట్టాలని ఎస్పీ పిలుపునిచ్చారు. సమానత్వం, సామాజిక న్యాయం, విద్య ప్రాముఖ్యత వంటి విలువలను జీవితంలో అనుసరించి మంచి పౌరులుగా ఎదగాలని సూచించారు. దేశాభివృద్ధిలో యువత కీలక పాత్ర పోషించాలంటే అంబేద్కర్ ఆలోచనలను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలని తెలిపారు. అడిషనల్ ఎస్పీ నరేష్ కుమార్, డీఎస్పీ సంపత్ రావు, ఆర్ఐ రత్నం, ఆర్ఎస్ఐ ఫిరోజ్ తదితర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# సురక్షిత ప్రయాణానికి రోడ్డు భద్రత పాటించాలి

**జిల్లా ఎస్పీ శబరీష్**

గూడూరు, ఏప్రిల్ 14, ప్రభాతవార్త





వాహనాలను ఉపయోగించి ప్రయాణాలు చేసే వారు రోడ్డు భద్రతా చర్యలు పాటించి సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ కోరారు. అలైవ్-అరైవ్ కార్యక్రమంలో చేపట్టిన రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా స్థానిక బస్టాండ్ సెంటర్‌లో గూడూరు పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ద్విచక్రవాహనాలు నడిపే వారు తలకు హెల్మెట్, కారులో ప్రయాణించే వారు సీట్ బెల్టు తప్పక ధరించాలని కోరారు. కేవలం రోడ్డు భద్రతపై అవగాహన ద్వారానే ప్రమాదల నివారణ సాధ్యమన్నారు. మహబూబాబాద్ జిల్లాలో పోలీస్‌శాఖ చేపట్టిన అవగాహన కార్యక్రమాల నేపథ్యంలో జిల్లాలోని 38 గ్రామాల్లో నేడు ప్రతి ద్విచక్రవాహనదారుడు హెల్మెట్ ధరిస్తూ ప్రయాణం చేస్తున్నారన్నారు. గూడూరు కూడా రానున్న రోజుల్లో రోడ్డు భద్రత విషయంలో ఆదర్శ గ్రామంగా నిలవాలన్నారు. ద్విచక్రవాహనం నడిపేవారు మాత్రమే కాకుండా వెనుక కూర్చున్న వారు, పిల్లలు తప్పక హెల్మెట్ ధరించాలని సూచించారు. హెల్మెట్‌ను శరీరంలో ఒక భాగంగా భావించాలన్నారు. విద్యార్థులు కూడా తమ తల్లిదండ్రులను హెల్మెట్ ధరించే దిశగా అవగాహన కలిగించాలన్నారు. ఇక యువత గంజాయి మత్తు బారిన పడకుండా కాపాడుకోవాలన్నారు. గంజాయి రహిత సమాజ నిర్మాణం కొరకు ప్రతి పౌరుడు పోలీసులకు సహకరించాలన్నారు. గంజాయి విక్రయిస్తున్నట్లు, సేవిస్తున్నట్లు తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. ప్రజలిచ్చే సమాచారమే పోలీసులకు పెద్ద ఆయుధంగా ఉపయోగపడుతుందన్నారు. అవగాహన ద్వారా సమాజ మార్పుకు కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా రోడ్డు భద్రతపై అందరితో ప్రతిజ్ఞ చేయించారు. సభావేదిక వద్ద విద్యార్థులు చేపట్టిన రోడ్డు భద్రత పోస్టరు, హెల్మెట్ల ప్రదర్శన అక్కడికొచ్చిన వారిని ఆకట్టుకుంది. ఈ అవగాహన సమావేశంలో డిఎస్పీలు తిరుపతిరావు, మోహన్, స్థానిక సర్పంచ్ సునితాకొమ్మాలునాయక్, సిఐ వినయ్‌కుమార్, ఎస్ఐలు గిరిధర్‌రెడ్డి, రాజ్‌కుమార్, రవికుమార్ పాల్గొన్నారు.

# ప్రగతిశీల విద్యార్థి ఉద్యమాల దిక్సూచి కామ్రేడ్ జార్జిరెడ్డి

ఎడ్యుకేషన్ కేయూ, ఏప్రిల్ 14 ప్రభాతవార్త :

భారతదేశంలో జరిగే లౌకిక, ప్రజాస్వామిక, ప్రగతిశీల విద్యార్థి ఉద్యమాలకు దిక్సూచిగా కామ్రేడ్ జార్జి రెడ్డి నిలిచాడని జార్జి స్ఫూర్తితో శాస్త్రీయ విద్య, సమానత్వ సమాజ స్థాపన కోసం నేటి విద్యార్థి, యువత సంఘటితంగా పోరాడాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టి.పి.టి.ఎఫ్) రాష్ట్ర కార్యదర్శి కడారి భోగేశ్వర్ పిలుపునిచ్చారు. మంగళవారం కాకతీయ యూనివర్సిటీలో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యు) ప్రస్తుత, పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో ఇండియన్ ఐన్ స్టీన్, హైదరాబాద్ చేగువేరా,




ఉస్మానియా అరుణతార, పి.డి.ఎస్.యు. వ్యవస్థాపకులు కామ్రేడ్ జార్జిరెడ్డి 54వ వర్ధంతిని స్మరిస్తూ కె.యు. రెండవగేటు నుండి మార్నింగ్ వాక్ కార్యక్రమం కొనసాగింది. ఈ ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు జార్జిరెడ్డి అమరత్వాన్ని స్మరిస్తూ కదం తొక్కారు. అనంతరం కె.యు. మొదటి ముందు జార్జిరెడ్డి చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించి, సంస్మరణ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు. పూర్వ విద్యార్థులు ప్రశాంత్, రంజిత్, విష్ణు లతో పాటు ఉమ్మడి వరంగల్ జిల్లా విప్లవ విద్యార్థి సంఘాల (పి.డి.ఎస్.యు) నేతలు బి. నరసింహారావు, రాచకొండ రంజిత్ కుమార్, గుర్రం అజయ్, మర్రి మహేష్, బోయినపల్లి అజయ్,బి.వంశీ, అర్జున్, వి.కావ్య, పి.అనూష, దండు వినయ్, సంగీత, శివ, ఆదర్శ్ ,బీక్షిత్, అనిల్ రాంబాబు, పవన్, సాయి, గణేష్, హర్షిత, చందన, నందు, సిద్ధార్థ్, సద్దాం,చందు, అక్షర, తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన ఇద్దరు ఆలయ ఛైర్మన్‌ల పదవీకాలం

### కొత్త వ్యక్తులకు నామినేటెడ్ పదవులు దక్కేనా..!

(పరకాల ప్రభాత వార్త )

పరకాల పట్టణంలోని రెండు ఆలయాల ఛైర్మన్‌ల పదవీకాలం ముగిసింది. దీంతో అధికార పార్టీ కొత్త నాయకత్వానికి లేదా ఆశావాహులకు ఆ ఛైర్మన్ పదవులు దక్కుతాయా లేదా అనే చర్చ జరుగుతుంది. అధికార కాంగ్రెస్ పార్టీలో పదవుల కోసం పోటీపడి నాయకత్వం సహజంగానే ఎక్కువగానే ఉంది. గడచిన దశాబ్ద కాలంగా పార్టీ కోసం అహర్నిశలు కృషి చేసి సమయం వచ్చినప్పుడు తప్పక నామినేటెడ్ పదవులు దక్కుతాయని భావించేవారు కొందరు ఉంటారు. 2023లో అప్పటి పిసిసి అధ్యక్షుడు ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి పరకాల పట్టణంలోని భవాని కుంకుమే శ్వర ఆలయ ఛైర్మన్ కు.. వెలమ సామాజిక వర్గానికి చెందిన కోలుగూరి రాజేశ్వర్ రావుకు కుంకుమేశ్వర ఆలయ ఛైర్మన్ పదవి దక్కించుకోగా అలాగే మండలంలోని మల్లక్కపేట శివారులో వెలసిన శ్రీ భక్తాంజనేయ దేవాలయ ఛైర్మన్ నుఅదే గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మహేందర్ దక్కించుకున్నారు. పై ఇద్దరి పదవి కాలం ముగిసింది. ఇద్దరు తాజా మాజీ ఛైర్మన్ లు తిరిగి ఆ పదవిని తమకే దక్కాలని ప్రయత్నాలు కొనసాగిస్తూనే ఉన్నారు.

### కొత్త వ్యక్తులకు నామినేటెడ్ పదవులు దక్కేనా

..! రెండు ఆలయాల ఛైర్మన్ ల పదవీకాలం ముగియడంతో పార్టీలో ఉన్న కొత్త నాయకత్వానికి నామినేట్ పదవులు దక్కుతాయా లేదా అనేది ఇప్పటికి సందిగ్ధంగానే ఉన్నది. ఈ క్రమంలో భవాని కుంకుమేశ్వర స్వామి ఆలయ ఛైర్మన్ పదవి దాదాపుగా కొత్త వ్యక్తులకే దక్కే అవకాశమున్నట్లు చర్చ జరుగుతుంది. పార్టీ అధినాయకత్వం తిరిగి పాత వ్యక్తులకే ఛైర్మన్ పదవులు కట్టబెడుతుందా లేక కొత్తవారికి అవకాశం ఇస్తుందా లేదా అనేది స్పష్టత రావాల్సి ఉన్నది. రెండు ఆలయాల్లో ఒక ఆలయానికి సంబంధించిన ఛైర్మన్ పదవిని కొత్త వ్యక్తులకు ఇచ్చే అవకాశం ఉన్నట్లు పార్టీ నాయకత్వం లోలోపల చర్చించుకుంటుంది. ఆ విషయం పై ఎమ్మెల్యే సైతం సానుకూలంగానే ఉన్నట్లు తెలుస్తుంది.

### భక్తాంజనేయ స్వామి ఆలయ ఛైర్మన్ తిరిగి మళ్లీ ఆయనకే..

మండలంలోని మల్లక్క పేట శివారు శ్రీ భక్తాంజనేయ స్వామి ఆలయ ఛైర్మన్ అంబిర్ మహేందర్ పదవీకాలం గత నెల 25న పూర్తి అయ్యింది. అయితే ఆలయ ఛైర్మన్ పదవి తిరిగి ఆయనకే పట్టం కట్టేందుకు అధినాయకత్వం సానుకూలంగా ఉన్నట్లు తెలుస్తుంది. త్వరలోనే అంబీర్ మహేందర్ ను తిరిగి పదవీకాలం పొడిగించే అధికారిక ప్రకటన విడుదల అవకాశాలు మెండుగా ఉన్నాయి.

## స్వేచ్ఛ స్వాతంత్రం అందించిన మహనీయుడు డాక్టర్ బీఆర్అంబేద్కర్

పరకాల ఏప్రిల్ 14 (ప్రభాత వార్త

)భారత రాజ్యాంగం ద్వారా అందరికీ సమాన హక్కులు కల్పిస్తూ, స్వేచ్ఛ స్వాతంత్రం అందించిన గొప్ప వ్యక్తి అంబేద్కర్ అని,ప్రతి ఒక్కరు ఆయన సూచించిన మార్గంలో నడవాలి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అవార్డు గ్రహీత డాక్టర్ మడికొండ శ్రీను అన్నారు. మంగళవారం రాజ్యాంగ నిర్మాత, భారతరత్న బాబాసాహెబ్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని సి ఎస్ ఐ కాలనీలోని బాబాసాహెబ్ విగ్రహానికి కుల సంఘాల నాయకులు, వివిధ పార్టీల ప్రతినిధులు పూలమాలలు వేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా మడికొండ శ్రీను మాట్లాడుతూ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అంటరానివారుగా పరిగణించబడే పేద కుటుంబంలో పుట్టినా ఎదురుచూపులు కాచుకుంటూ ఎదిగి వచ్చారన్నారు :ో మున్సిపల్ ఛైర్మన్ పావుశెట్టి సునీల్, మాజీ ఛైర్మన్ సోదా అనితా రామకృష్ణ, పిఏసిఎస్ మాజీ ఛైర్మన్ కట్కూరి దేవేందర్ రెడ్డి, సర్కిల్ ఇన్స్పెక్టర్ క్రాంతి కుమార్, టీపీసీసీ



ఎస్సి సెల్ రాష్ట్ర కన్వీనర్లు దబ్బేట రమేష్, అర్షం అశోక్, డాక్టర్లు సిరంగి సంతోష్, రజినీకాంత్, గౌతమ్, బాలకృష్ణ, వైస్ ఛైర్మన్ ఎకు దివ్య, కౌన్సిలర్లు నాయకులు చిన్నాల గోనాథ్, చందుపట్ల రాఘవ రెడ్డి, న్యాయవాదులు మెరుగు శ్రీనివాస్, ఒంటెరు రాజమౌళి, బందెల స్వామి పాస్టర్లు. రెవ. ప్రదీష్ బాబు, రెవ. సుధాకర్, రెవ. గుర్రం సత్యనందం, మాజీ సర్పంచ్లు అల్లం రఘునారాయణ, అమూదాలపల్లి మల్లేష్, బీజేపీ నాయకులు గాజుల నిరంజన్, కుక్కల శ్రీధర్, ఆకుల శ్రీధర్, సురేష్, మీడిదొడ్డి నరేష్, దుబాసి కృష్ణ తదితరులు పాల్గొన్నారు

## కమలాపూర్‌లో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

.కమలాపూర్: ప్రభాత వార్త.

కమలాపూర్‌లో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంతో పాటు మండల వ్యాప్తంగా అంబేద్కర్ జయంతి ఉత్సవాలు ఉత్సాహ భరితంగా సాగాయి. నాయకులు,కాజీపేట ఏసిపి ప్రశాంత్ రెడ్డి,అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు.అనంతరం కేక్ కట్ చేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏసిపి ప్రశాంత్ రెడ్డి ప్రజలతో అంబేద్కర్ సాక్షి గా రోడ్డు భద్రతపై ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా కాజీపేట ఏసీపీ ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని ఆయన సూచించారు. మన కుటుంబం సంతోషంగా ఉండాలంటే మనం బతికి ఉండాలి. మనం బతికుంటేనే మన ద్వారా ఇతరులు కూడా సురక్షి తంగా ఉంటారు. ఇట్టి కార్యక్రమంలో సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు, వార్డు సభ్యులు,నాయకులు ప్రజలు, యువత, తదితరులు పాల్గొన్నారు

## శాంభవి అగ్రి సీడ్స్ డీహెచ్ 633 విత్తనాలతో మొక్కజొన్నలో అధిక దిగుబడి

ఆత్మకూర్, ప్రభాతవార్త, ఏప్రిల్ 14:

మండలంలోని పెద్దాపూర్ గ్రామంలో శాంభవి అగ్రి సీడ్స్ కంపెనీ ఆధ్వర్యంలో మొక్కజొన్న పంటపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. డీహెచ్ 633 రకం విత్తనాన్ని ఎంచుకున్న రైతు గోపిరెడ్డి గోపి అధిక దిగుబడి సాధించినట్లు తెలిపారు. ఈ విత్తనాల మొలక శాతం 99 శాతంగా ఉండటంతో పాటు మొక్క కాండం బలంగా ఉండటం, బెండు సన్నగా ఉండటం, గింజలు సమృద్ధిగా రావడం, కంకి పరిమాణం పెద్దగా ఉండటం వంటి లక్షణాలు ఉన్నాయని వివరించారు. నాణ్యమైన విత్తనాలు వాడితే రైతులకు మంచి దిగుబడి లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక డీలర్ హిమగిరి ఫర్టిలైజర్ యజమాని బైరి సూర్యప్రకాష్, కంపెనీ ప్రతినిధులు అఖిల్ సాయి గౌడ్, నటరాజ్ గౌడ్, హరికృష్ణ, వంశీ తదితరులు మరియు రైతులు పాల్గొన్నారు.

## దేశ ఖ్యాతిని విశ్వంలో నిలిపిన మహనీయుడు అంబేద్కర్

ొఆత్మకూరు, ప్రభాతవార్త ఏప్రిల్ 14

:డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ దేశ ఖ్యాతిని ప్రపంచవ్యాప్తంగా నిలిపిన మహనీయుడని పరకాల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మాదాసి శ్రీధర్ పేర్కొన్నారు. మంగళవారంఆత్మకూరు మండల కేంద్రంలో అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించగా, సీఐ ఆర్. సంతోష్ కుమార్, కాంగ్రెస్ నాయకులతో కలిసి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ అంబేద్కర్ అనగారిన వర్గాలకు హక్కులు సాధించిన గొప్ప నాయకుడని కొనియాడారు. రాజ్యాంగాన్ని కాపాడటం ప్రతి పౌరుడి బాధ్యత అని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బయ్య కుమార్ స్వామి, బరుపట్ల కిరీటి, పరికరాల వాసు, తనుగుల సందీప్, మహేందర్, జేపాల్, చిమ్మని దేవరాజు, ఎరుగొండ రవీందర్ గౌడ్, రమేష్, కాడబోయిన రవి, రాజకుమార్, రేవూరి జలంధర్ రెడ్డి, అలువాల రవి తదితరులు పాల్గొన్నారు.

## ,అంబేద్కర్ చేసిన కృషి మరువలేనిది

ొఏప్రిల్14(ప్రభాతవార్త)కాజిపేట్ మండల్

కాజీపేట పట్టణం,సోమిడి 62డివిజన్,భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా సోమిడి 62వ డివిజన్‌లో బొడ్రాయి సెంటర్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా,నివాళులర్పించారు.ముఖ్య అతిథిగా.జక్కుల రవీందర్ యాదవ్,62వ డివిజన్ కార్పొరేటర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జక్కుల రవీందర్ యాదవ్ మాట్లాడుతూకులమత భేదాలు లేని ఆధునిక భారతదేశ నిర్మాణం కోసం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జీవితాంతం పోరాటం చేశారని తెలిపారు. దళితులపై ఉన్న వివక్షను నిర్మూలించడానికి ఆయన చేసిన కృషి అపారమని పేర్కొన్నారు. చిన్ననాటి నుంచే ఎదుర్కొన్న అంటరానితనాన్ని ఇతరులు ఎదుర్కోకూడదనే సంకల్పంతో అణగారిన వర్గాలకు అండగా నిలిచారని అన్నారు.భారత రాజ్యాంగాన్ని రచించి పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపిన మహానేత అని కొనియాడారు.ఈ సందర్భంగా సోమిడి సెంటర్ లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని విరాళంగా అందిస్తానని హామీ ఇచ్చారు

## ప్రజల ఆరోగ్యమే మోడీ ప్రభుత్వ లక్షం

పరకాల ఏప్రిల్ 14 (ప్రభాత వార్త )

దేశ ప్రజల ఆరోగ్యం కాపాడడమే నరేంద్ర మోడీ ప్రభుత్వ లక్ష ్యం అని బీజేపీ పట్టణ అధ్యక్షుడు గాజుల నిరంజన్ ఒక ప్రకటనలో తెలిపారు. వేసవికాలంలో ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని మూడు నెలల రేషన్ బియ్యాన్ని ఒకేసారి ముందస్తుగా పంపిణీ చేయాలని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పట్ల నిరంజన్ హర్షం వ్యక్తం చేశారు. దేశ ప్రజల సంక్షేమమే లక్ష ్యంగా నిరంతరం కృషి చేస్తూ,సమయానుకూలంగా ధైర్యవంతమైన నిర్ణయాలు తీసుకుంటున్న నరేంద్ర మోడీ నాయకత్వం దేశానికి అవసరం అని అన్నారు. పేద, మధ్య తరగతి కుటుంబాల కష్టాలను అర్థం చేసుకుని తీసుకున్న ఈ నిర్ణయం నిజమైన ప్రజా పాలనకు నిదర్శనమని, సాధారణ ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావడమే కేంద్ర ప్రభుత్వ లక్ష ్యమని ఆయన పేర్కొన్నారు. ప్రత్యేకంగా వేసవికాలంలో ధరల భారంతో ఇబ్బందులు పడే ప్రజలకు మూడు నెలల బియ్యం ఒకేసారి అందించడం గొప్ప ఉపశమనం కలిగిస్తుందని తెలిపారు. ప్రజల అవసరాలను ముందుగానే గుర్తించి చర్యలు తీసుకోవడం నరేంద్ర మోడీ దూరదృష్టికి నిదర్శనమని గాజుల నిరంజన్ కితాబిచ్చాడు. ప్రజల కోసం అంకితభావంతో పనిచేస్తున్న కేంద్ర ప్రభుత్వం ఇలాంటి మరిన్ని సంక్షేమ కార్యక్రమాలను కొనసాగిస్తూ దేశాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజలందరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకొని తమ కుటుంబాల ఆహార భద్రతను బలోపేతం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు

## దేశం గర్వించదగ్గ మేధావి అంబేడ్కర్ మాజీ కౌన్సిలర్ పాలకుర్తి గోపి

పరకాల ఏప్రిల్ 14( ప్రభాత వార్త



)భారత రాజ్యాంగ రూపకర్త, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పరకాల పురపాలక సంఘం 17వ వార్డు మాజీ కౌన్సిలర్ పాలకుర్తి గోపి పిలుపునిచ్చారు. మంగళవారం అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని పరకాల పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాలకుర్తి గోపి మాట్లాడుతూఅంబేద్కర్ ప్రపంచం గర్వించదగ్గ గొప్ప మేధావి అని కొనియాడారు. బడుగు, బలహీన వర్గాలు వివక్షకు గురవుతున్న కాలంలో, సమసమాజ స్థాపనే లక్ష ్యంగా ఆయన అహర్నిశలు శ్రమించారని గుర్తుచేశారు. చిన్నతనం నుంచే ఎన్నో కష్టాలను ఎదుర్కొని, ఉన్నత విద్యను అభ్యసించి, దేశానికి పటిష్టమైన రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడని ప్రశంసించారు. ఆయన అడుగుజాడల్లో నడుస్తూ, సమాజంలోని అన్ని వర్గాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా మెలగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు, టిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాజ్యాంగ నిర్మాతకు ఘనంగా నివాళులర్పించిన కడియం



ఏప్రిల్ 14, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్

:భారత రత్న డా. బీఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా మంగళవారం హనుమకొండ పబ్లిక్ గార్డెన్‌లోని ఆయన విగ్రహానికి మాజీ ఉపముఖ్యమంత్రి స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. వారితోపాటు రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ ఛైర్మన్ సిరిసిల్ల రాజయ్య, జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి, కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామిరెడ్డి, బంజారా సంక్షేమ సంఘం అధ్యక్షులు గుగులోతు సజ్జన్ నాయక్ తదితరులు బాబా సాహెబ్ అంబేద్కర్ కు లమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

## కాంగ్రెస్ నాయకులవి ప్రగల్భాలే

**వెయ్యిస్తంభాల గుడి అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం భారీ నిధులు**

**14.44 కోట్లతో ఆలయ అభివృద్ధి పనులు, 6.86 కోట్లతో కామేశ్వరాలయ పునర్నిర్మాణం**

**.వెయ్యి స్థంబాల ఆలయంలో చేపట్టనున్న అభివృధి పనులు పరిశీలించిన బిజెపి బృందం.**

ఏప్రిల్ 14, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్:

చారిత్రక వరంగల్ మహానగర అస్తిత్వానికి ప్రతీక అయిన వెయ్యిస్తంభాల గుడి (రుద్రేశ్వరాలయం) పునరుద్ధరణ పనుల కోసం కేంద్ర ప్రభుత్వం మరో విడత భారీ నిధులను మంజూరు చేయడంపై బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీమతి రావు పద్మారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఓరుగల్లు అభివృద్ధికి కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈ నిధుల మంజూరుతో మరోసారి స్పష్టమైందని ఆమె పేర్కొన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా బిజెపి శ్రేణులతో కలిసి రావు పద్మ రెడ్డి ఇటీవల మంజూరైన 14.40 కోట్ల రూపాయలతో చేపట్టనున్న అభివృధి పనులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గత 20 సంవత్సరాల నుండి అసంపూర్తిగా ఉన్న వెయ్యిస్తంభాల గుడి కళ్యాణ మండప పునర్నిర్మాణ పనులను పూర్తి చేయడానికి కేంద్ర మంత్రి శ్రీ జి. కిషన్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ చూపారని గుర్తు చేశారు. గతంలో వారు పురావస్తు శాఖ మంత్రిగా ఉన్న సమయంలో దాదాపు 17 కోట్లు కేటాయించి, పనులను పూర్తి చేయించి జాతికి అంకితం ఇచ్చారని తెలిపారు.గత ఏడాది హైదరాబాద్‌లో కిషన్ రెడ్డి ని కలిసి ఆలయంలోని మరికొన్ని అసంపూర్తి పనులను వారి దృష్టికి తీసుకువెళ్లాడం జరిగిందని, ఇటీవల వారు హనుమకొండ పర్యటనకు వచ్చినప్పుడు ఆలయ ప్రాంగణంలో సమీక్ష నిర్వహించి, పర్యాటక శాఖ మంత్రి శ్రీ గజేంద్ర సింగ్ షెకావత్ గారికి ప్రతిపాదనలు పంపారు. దీనికి స్పందించిన కేంద్రం, ఆలయ అభివృద్ధి పనుల కోసం 14.44 కోట్లు, కామేశ్వరాలయ పునర్నిర్మాణానికి 6.86 కోట్లు



మంజూరు చేసింది. 20 ఏళ్ల నిరీక్షణకు తెరదించుతూ ఓరుగల్లు వారసత్వాన్ని కాపాడుతున్న ప్రధాని నరేంద్ర మోదీ కి, కిషన్ రెడ్డి కి, గజేంద్ర సింగ్ షెకావత్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని రావు పద్మారెడ్డి తెలిపారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ నాయకుల తీరుపై ఆమె తీవ్రంగా మండిపడ్డారు. "పెళ్లైన, చావైన నేనే డాన్స్ వేస్తా అన్నట్లుగా ప్రతి చిన్న విషయానికి క్రెడిట్ కొట్టేయాలని కాంగ్రెస్ నేతలు చూస్తున్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనైనా, ప్రస్తుత కాంగ్రెస్ హయాంలోనైనా అభివృద్ధి జరుగుతుందంటే అది కేవలం కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న నిధులతోనే అన్నది వాస్తవం. రాష్ట్ర ప్రభుత్వం ఆర్భాటపు ప్రచారాలు మానుకుని, కేంద్రం ఇస్తున్న నిధులను సద్వినియోగం చేయాలి," అని ఆమె హితవు పలికారు. కాకతీయుల అద్భుత శిల్పకళను ప్రపంచానికి చాటిచెప్పేందుకు, తెలంగాణ అభివృద్ధికి బీజేపీ ప్రభుత్వం నిరంతరం శ్రమిస్తుందని శ్రీమతి రావు పద్మారెడ్డి ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు.ఈ యొక్క కార్యక్రమాలలో బిజెపి రాష్ట్ర నాయకులు దొంతి దేవేందర్ రెడ్డి, పులి సర్రోత్తం రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి సంద్ర మధు, జిల్లా పదాధికారులు, బైరి శ్రావణ్ కుమార్, తోపుచేర్ల అర్చన మధుసూదన్ రావు, నర్మెట్ట శ్రీనివాస్ రావు గౌడ్, బొమ్మసాని అనిల్, జరీనా, కేతిపల్లి సంపత్ రెడ్డి, లక్ష్మీ ్మ రత్నా, డివిజన్ అధ్యక్షులు ఉడుతల మురళీ, కొల్లూరి కల్యాణ్, కస్తూరి నవీన్, ఉషా రెడ్డి, హనుమండ్ల తిరుపతి రెడ్డి, బాల్నే రేవంత్, గొర్రె ఓంప్రకాష్, నాసం కరుణ, కవిత, తదితరులు పాల్గొన్నారు

## కుల నిర్మూలన ఆర్థిక దోపిడీ అంతం చేయడమే అంబేద్కర్ కు ఇచ్చే ఘనమైన నివాళులు

ఏప్రిల్ 14, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్



:దేశంలో ఉన్న కుల నిర్మూలన ఆర్థిక దోపిడీ అంతం కోసం పోరాటం చేయడమే డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కు ఇచ్చే ఘనమైన నివాళ్ళని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొట్ల చక్రపాణి నార్త్ ఏరియా కార్యదర్శి గాద రమేష్ లు అన్నారు. మంగళవారం జ్యోతి బస్ నగర్, ఫేస్ టు లో 135వ జయంతిని ఘనంగా నిర్వహించారు. అలాగే దేశంలో ఆర్థిక అసమానతలు విపరీతంగా పెరిగి పేదలు మరింత పేదలుగా ధనికులు మరింత ధనికులుగా మారారని దీనికి కారణం ఆర్థిక దోపిడి అని వీటికి వ్యతిరేకంగా పోరాటం చేయాలని వారన్నారు. కుల నిర్మూలన జరగాలంటే కులంంతర వివాహాలు ఆస్తులు జాతీయ పరం చేయాలని మనుధర్మ శాస్త్రాన్ని ఈసడించాలని అంబేద్కర్ కోరుకున్నారని ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు పెండ్యాల మల్లికార్జున్, వెల్దండ శ్రీదేవి, స్వప్న, రజిత, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## బట్టుపల్లిలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి

ఏప్రిల్14(ప్రభాతవార్త)కాజీపేట్ మండల్



వర్ధన్నపేట నియోజకవర్గం కాజీపేట మండలం నగరం బట్టుపల్లిలో మాల సంఘం అధ్యక్షులు సంగం పెద్దల ఆధ్వర్యంలో నిర్వహించిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన 44వ డివిజన్ అధ్యక్షులు కాంటెస్ట్ కార్పొరేటర్,రాజారపు.స్వామి, గ్రామ డెవలప్మెంట్ అధ్యక్షులు పూజారి విజయ్ కుమార్ యాదవ సంఘం అధ్యక్షులు జక్కుల రమేష్ తదితరులు పాల్గొన్నారు

## రాజ్యాంగం ద్వారా దేశ ప్రజలకు హక్కులు కల్పించిన మహనీయుడు



ఏప్రిల్ 14, ప్రభాతవార్త, హన్మకొండ

:భారతరత్న, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందరి వాడని, ఆయన కల్పించిన హక్కులే దేశ ప్రజాస్వామ్యానికి పునాది అని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. హనుమకొండలోని అంబేద్కర్ భవన్‌లో జిల్లా షెడ్యూల్డ్ కులాల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకల్లో వరంగల్ పార్లమెంటు సభ్యులు డాక్టర్ కడియం కావ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి, జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు.అనంతరం జరిగిన సభలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఒక వర్గానికి, కులానికి, మతానికి పరిమితమైన నాయకుడు కాదని, దేశంలోని ప్రతి ఒక్కరికీ హక్కులు కల్పించిన మహనీయుడని తెలిపారు. అంబేద్కర్ మనకు అండగా ఉన్నందువల్లే ఈరోజు మనం వెలుగులో జీవిస్తున్నాం అని పేర్కొన్నారు. మహిళల సాధికారతకు అంబేద్కర్ చేసిన కృషిని స్మరించుకుంటూ, మహిళలు ఓటు హక్కు వినియోగించుకోవడం, విద్య పొందడం వంటి హక్కులను రాజ్యాంగం ద్వారా కల్పించిన ఘనత ఆయనదేనని అన్నారు.

## విద్య ఫౌండేషన్ 12వ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న కడియం కావ్య

ఏప్రిల్ 14, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్

:అంబేద్కర్ ఆశయాల సాధనతోనే సమాజంలో నిజమైన సమానత్వం సాధ్యమని, మహిళల ఆర్థిక సాధికారత దేశ అభివృద్ధికి మూలస్తంభమని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య పేర్కొన్నారు. లష్కర్ బజార్ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో విద్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 12వ వార్షికోత్సవ వేడుకలకు వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. 10వ తరగతి ప్రతిభావంతులైన విద్యార్థులకు, సామాజిక వేత్తలకు పురస్కారాలు అందజేశారు. ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ బాలికలు విద్యతో పాటు ఆర్థికంగా స్వావలంబన సాధించాల్సిన అవసరం ఉందని, మహిళ బలపడితేనే కుటుంబం, సమాజం, దేశం బలపడుతుందని స్పష్టం చేశారు.

## నీరుకుళ్ళలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

ఆత్మకూరు, ప్రభాత వార్త ఏప్రిల్ 14

:ఆత్మకూరు మండలం నీరుకుళ్ళ గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ సేవలను స్మరించుకున్నారు.కార్యక్రమంలో సర్పంచ్ తడక నిరజ శ్రీనివాస్ గౌడ్, ఉపసర్పంచ్ ప్రేమ్‌చంద్ పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ అంబేద్కర్ సమాజంలోని అణగారిన వర్గాలకు మాత్రమే కాకుండా మహిళలకు కూడా సమాన హక్కులు కల్పించేందుకు కృషి చేసిన గొప్ప మహనీయుడని కొనియాడారు. మహిళల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, యువకులు, వివిధ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## పెంబర్తిలో అంబేద్కర్ జయంతి సందర్భంగా సహపక్తి భోజనము

హసన్ పర్తి, ఏప్రిల్ 14, ప్రభాతవార్త.

డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకొని హసన్ పర్తి మండలంలోని పెంబర్తి గ్రామంలో సహభక్తి భోజన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హనుమకొండ డిసిసి అధ్యక్షుడు, కూడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డి, స్థానిక ఎమ్మెల్యే కె. ఆర్ నాగరాజు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య లు హాజరై అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ అంబేద్కర్, భారతదేశ నేటి అభివృద్ధికి ఆనాడే బాటలు వేసిన గొప్ప నాయకుడని కొని ఆడారు. భారతదేశ పౌరులు స్వేచ్ఛగా, స్వతంత్రంగా జీవించడానికి బాటలు వేసిన దర్శనీకుడని కొన్ని యాడారు. నేటి యువత అంబేద్కర్ చూపిన మార్గంలో నడుస్తూ ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలవాలని, అప్పుడే అంబేద్కర్ ఆశయాలను సాధించిన వారిమవుతామని సూచించారు. నేటి బిజెపి ప్రభుత్వం రాజ్యాంగాన్ని, అంబేద్కర్ ఆశయాలను పూర్తిగా రూపుమాపాలని ఆశయంతో పని చేస్తుందని, దీన్ని ప్రజలు గ్రహించి తిప్పి కొట్టాలని సూచించారు. రాజ్యాంగ రక్షణలో రాహుల్ గాంధీ చేస్తున్న పోరాటానికి దేశ ప్రజలు అండగా నిలవాలని వారు కోరారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన సహపక్తి భోజనంలో అంబేద్కర్ వాదులతో కలసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు పింగళి వెంకట్రామ్ నరసింహారెడ్డి, బిల్లా ఉదయ రెడ్డి, మహేందర్ రెడ్డి , తిరుపతి , రాజభద్రయ్య ,చరణ్ తేజ్, నేదునూరి సునీల్, మదన్ గౌడ్, శ్రీరామ్, వీసం సురేందర్ రెడ్డి, పెంబర్తి గ్రామ మాజీ సర్పంచ్ పూల= కుమారస్వామి, స్వాతి, దేవరాజ్

## రోడ్డు ప్రమాదాల నివారణే ప్రాథమిక లక్ష్యం

ఏప్రిల్14(ప్రభాతవార్త)కాజీపేట్ మండల్

మడికొండ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 135 వ శత జయంతి ఉత్సవాలలో భాగంగా మడికొండ పోలీస్ ఇన్స్పెక్టర్,పుల్యాల.కిషన్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది హాజరు అయి అక్కడ అంబేద్కర్ జయంతి ఉత్సవాలలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మాకంగా ప్రజా పాలన ప్రగతి నివేదన 99 రోజుల ప్రణాళికలో భాగంగా ఈ వారం రోడ్డు ప్రమాదాలను అరికట్టాలనే ఉద్దేశ్యం తో ప్రారంభించిన ప్రాణాలతో ఇంటికి చేరుకోండి. ప్రోగ్రామ్ లో భాగంగా అంబేద్కర్ విగ్రహం వద్ద ఆ మహనీయుని ఆశయాలను స్మరించుకుంటూ అతని జీవిత విశేషాలు తెలుసుకుని రోడ్డు భద్రత ప్రతిజ్ఞను చేయించారు.అనంతరం మడికొండ ప్రాంతంలో ఉన్న రోడ్డు ఆక్సిడెంట్ లు అధికంగా అవుతున్న సునిశితమైన మడికొండ సెంటర్, కడిపికొండ సెంటర్ వద్ద అవగాహనా కార్యక్రమాలు చేశారు. అన్ని గ్రామాల్లో హెల్మెట్ లేకుండా ప్రయాణం నిషేధం అనే ఫ్లెక్సీ లను అన్ని గ్రామాల ప్రవేశ నిష్క్రమణ ద్వారల వద్ద పెట్టి గ్రామస్థులచేత ప్రమాణం చేయించారు.

## భీమారం లో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

హసన్ పర్తి, ఏప్రిల్ 14, ప్రభాతవార్త.

భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలను 55వ డివిజన్ భీమారం లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజన్ పరిధిలోని ప్రధాన కూడలి వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా 55వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రవీందర్ గౌడ్ మాట్లాడుతూ.. అణగారిన వర్గాల ఆశాజ్యోతిగా, సమాజంలో సమానత్వం కోసం అంబేద్కర్ చేసిన కృషి మరువలేనిదని కొనియాడారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, రాజ్యాంగం కల్పించిన హక్కులను కాపాడుకుంటూ అభివృద్ధి పథంలో పయనించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు బంధు సమితి హనుమకొండ జిల్లా మాజీ కన్వీనర్ సంగాల విక్టరీబాబు,చింతల లక్ష్మణ్ యాదవ్, బూర శ్రీధర్ గౌడ్,పో రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు రాజారపు బిక్షపతి , గుంజ సాయికుమార్, యాకయ్య యాదవ్,రాయకంటి సురేష్ కుమార్,బూర రామకృష్ణ గౌడ్,పప్పుల రమేష్,బండారి కుమార్ యాదవ్,శాంతి కుమార్ మంగళి సూరయ్య,బాలాజీ,విష్ణు, మనోజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు